17వ వసంతంలోకి
# సూర్య
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
సోమవారం 27 నవంబర్ 2023
పేజీలు : 15

## అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా అధికారులు చర్యలు చేపట్టాలి

-పోలింగ్ కేంద్రాల వద్ద అన్ని ఏర్పాట్లు చేయాలి -28న సాయంత్రం 5 నుంచి 30న రాత్రి వరకు మద్యం దుకాణాలు బంద్

-జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ సి. నారాయణ రెడ్డి -ఎన్నికల నిర్వహణపై అధికారులతో వీసీ నిర్వహించిన కలెక్టర్






వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(నవంబర్26):అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు. మిగతా 3లో

## కాంగ్రెస్‌తో రిస్క్ వద్దు... బిఆర్ఎస్‌కు ఓటు వేద్దాం

-కాంగ్రెస్ అంటేనే స్కాంగ్రెస్ అని అందరికి తెలుసు -సంపదం పెంచినం.. పెదలకు పంచినం.. మంత్రి హరీష్‌రావు




మణికొండ, మేజర్ న్యూస్ (నవంబర్ 26): సంపదను పెంచి పెదలకు పంచిన ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం అని మంత్రి హరీష్ రావు అన్నారు. తెలంగాణ ఎన్నికల ప్రచారంలో భాగంగా రాజేంద్రన గర్ నియోజకవర్గంలోని మణికొండ మున్సిపల్‌లో బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రకాశ్‌గౌడ్ ఆద్వర్యంలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా మంత్రి హరీష్‌రావు పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్‌తో రిస్క్ వద్దు బిఆర్ఎస్‌కి ఓటు గుద్ది తెలంగాణని మరింత ముందుకు తీసుకెళ్ధాం అని అన్నారు. కాంగ్రెస్ అంటేనే స్కాంగ్రెస్ అని అన్నారు. కాంగ్రెస్ 60 ఏళ్ల పాలన తో ఎంతో విసుగు చెందామని, ఆ విసుగుని ఈ 9 సంవత్సరాలలో మర్చిపోయోలా కెసి ఆర్ తెలంగాణని ముందుకు తీసుకెళ్లడని అన్నారు. మిగతా 2లో

## కేసీఆర్ మాటలు నమ్మితే ఆగమైపోతాం

- ఎన్ని కుటుంబాలకు గృహలక్ష్మీ, దళితబంధు ఇచ్చారు
- గిరిజన, ముస్లీం రిజర్వేషన్లు ఏమయ్యాయి
- లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టును నిర్మించకపోవడం వెనక అంతర్యమేమిటి
- కాంగ్రెస్‌పార్టీ షాద్‌నగర్ అసెంబ్లీ అభ్యర్థి వీర్లపల్లి శంకర్



షాద్‌నగర్, మేజర్ న్యూస్ (నవంబర్ 26): పదేళ్లుగా కేసీఆర్ మాయమాటలు వింటూనే ఉన్నామని, మరోసారి అతన్ని నమ్మితే ఆగమైపోతామని కాంగ్రెస్‌పార్టీ షాద్‌నగర్ అసెంబ్లీ అభ్యర్థి వీర్లపల్లి శంకర్ అన్నారు. కేసీఆర్ షాద్‌నగర్ పర్యటన సందర్బంగా పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. మిగతా 2లో

## బిఆర్ఎస్ కాంగ్రెస్ ఎజెండా ఒక్కటే

-బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్
-పథకాల పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారు



మహేశ్వరం,మేజర్‌న్యూస్(నవంబరు26): 2లో

## దళితులను మోసం చేయడం కోసమే మరోసారి దళిత బంధు ప్రకటన

-సీఎం కేసీఆర్ ప్రతి సభలో మీకే పూర్తి దళిత బంధు అనడం విడ్డూరం
-కాంగ్రెస్ నాయకులు కొండల్‌రెడ్డి,సుభాష్‌యాదవ్,రామేశ్వర్,సురేశ



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు.

మర్పల్లి, మేజర్‌న్యూస్ (నవంబర్26): 3లో

## ప్రచారంలో పైలట్ దూకుడు

- బీఆర్ఎస్ అభ్యర్థి రోహిత్‌రెడ్డికి అన్ని వర్గాల సంపూర్ణ మద్దతు
- జోరుగా బీఆర్ఎస్‌లో చేరికలు
- నేను లోకల్,మీ బిడ్డాను అంటూ మరోసారి దీవించాలని ప్రజల వద్దకు వెళుతున్న పైలెట్
- తాండూరు అభివృద్ది చూసి తనను దీవించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేస్తున్న పైలెట్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(నవంబర్26):అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే,బీఆర్ఎస్ అభ్యర్థి పైలెట్ రోహిత్ రెడ్డి దూకుడు ప్రదర్శిస్తున్నారు.రోహిత్ రెడ్డి నియోజకవర్గంలో చేపడుతున్న ప్రచారానికి అన్ని వర్గాల ప్రజల నుంచి సంపూర్ణ మద్దతు లభిస్తుంది.నియోజకవర్గంలోని ఏ గ్రామానికి పైలెట్ రోహిత్ రెడ్డి ప్రచారానికి వెళ్లిన ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు.రోహిత్ రెడ్డికి ప్రజల్లో వస్తున్న స్పంధన చూస్తుంటే ఆయన గెలుపు ఖాయమేనని తెలుస్తుంది.పైలెట్ రోహిత్ రెడ్డి ప్రధానంగా లోకల్,మీ బిడ్డను అంటూ ప్రజలకు దగ్గరవుతున్నారు.అదే విధంగా తను తాండూరులో చేసిన అభివృద్ధిని చూసి ఈ ఎన్నికల్లో మరోసారి గెలిపించాలని కోరుతున్నారు.గత పాలకుల వల్ల తాండూర్ ప్రాంతం అనేక సమస్యలతో సతమతమవుతున్న వేళ చీకటిలో ఉన్న దీపం లాంటి మీ బిడ్డ రోహిత్ రెడ్డి తాండూర్ కు కొత్త వెలుగులు తీసుకొచ్చే ప్రయత్నంలో ముందుకు సాగుతున్నారు.ఒక కొత్త విజన్ తో మరొక అడుగు ముందుకు వేసేందుకు తాండూరు ప్రజలకు దొరకడం ఒక అద్భుతం ఒక అదృష్టంగా భావించాలి.తాండూరు నియోజకవర్గంలోని సబ్బండ వర్ణాల ప్రజలు బీఆర్ఎస్ వైపే ఉంటూ రోహిత్‌రెడ్డిని రెండోసారి ఎమ్మెల్యేగా గెలిపించేందుకు కృషి చేస్తున్నారు. మిగతా 3లో



# కాంగ్రెస్‌తో రిస్క్ వద్దు... బిఆర్ఎస్‌కి ఓటు వేద్దాం..



**మొదటిపేజీ తరువాయి...** ఒకప్పుడు హైదరాబాద్‌లో నీటికి, కరెంటుకు ఎన్నో అవస్థలు పడ్డామని ఆ రోజులు మీకె తె లుసన్నారు. కాంగ్రెస్ వస్తే మళ్లీ గొడవలు తప్ప ఏముండదని తెలిపారు. బస్తీ దావాఖాలతో పేదలకు ఎంతో మేలు జరిగిందని అన్నారు. ప్రకాశ్‌గౌడ్‌ని గెలిపిస్తే మణికొండలో 3 నెలల్లో 100 పడకల ఆసుపత్రిని మంజూరు చేయిస్తానని అన్నారు. అంతేకాకుండా హైదరాబాద్ నాలుగు దిక్కుల్లా ప్రభుత్వ మల్టి స్పెషాల్టి అసుపత్రిని కట్టిస్తున్నది కేవలం బిఆర్ఎస్ ప్రభుత్వం అన్నారు. ఎవ్వరు ఎన్ని చెప్పినా కాంగ్రెస్‌ని నమ్మె పరిస్థితుల్లో ప్రజలు లేరని అన్నారు. పక్కన రాష్ట్రాల సిని యాక్టర్లు కూడా హైదరాబాద్‌ని న్యూయార్క్‌తో పోలుస్తున్నారని అన్నారు. ఇంకా మూడు రోజులు బిజెపి, కాంగ్రెస్ నాయకులను బరిస్తే ఎవ్వని దారి వాడు పోతాడని ప్రజలు మోసపోవద్దని కొరారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటులు పక్కన పెట్టండి, ఉన్న తెలంగాణను అమ్ముకునే రోజు వస్తదని అన్నారు. ప్రతి ఒక్కరు రాజేంద్రనగర్‌లో ప్రకాశ్‌గౌడ్ అత్యంత భారీ మెజార్టితో గెలపించి 30వ తారీకున బిఆర్ఎస్‌ని బలోపేతం చేయాలని కొరారు.





ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపల్ బిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ రామక్రిష్ణారెడ్డి, అధ్యక్షులు బుద్దొలు శ్రీరాములు, మహిళా అధ్యక్షురాలు రూపారెడ్డి, మైనార్టి ప్రసిడెంట్ బషీర్‌తో పాటు కౌన్సిలర్స్, నాయకులు, కార్యకర్తలు, స్థానికులు తదితరులు వేల సంఖ్యలో పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ కాంగ్రెస్ ఎజెండా ఒక్కటే






మహేశ్వరం,మేజర్‌న్యూస్(నవంబరు26): బిఆర్ఎస్ కాంగ్రెస్ ఎజెండా ఒక్కటేనని మహేశ్వరం బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్‌అన్నారు. ఆదివారం మండలంలోని ప్రజయ్ ,సిరిగిరిపురం ,గంగారం,గంగారం తండా, కెబి తండా, ఉప్పుగడ్డ తండా , కొత్త తండా ,కేసితండా, డిసి తండా , ఎన్‌డి తండాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా అందెల మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల పేరుతో పేద ప్రజలను మోసం చేస్తున్నారని తెలిపారు.మహేశ్వరంలో 100 పడకల ఆస్పత్రి కట్టిస్తానని మాట తప్పి 30 పడకల ఆస్పత్రికే పరిమితం చేశారని ,డాక్టర్లు సిబ్బంది లేరని ఎలక్షన్లలో గెలవాలని కుల సంఘాల నాయకులకు ప్రతీ ఏరియాలో భూములిస్తూ ఎరవేస్తుండటం సిగ్గు చేటుని అన్నారు.తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేసిన ఈ నియోజకవర్గ బిడ్డ సిరిపురం యాదయ్య కుటుంబాన్ని ఇంతవరకు ఆదుకోలేదని ,బడంగ్ పేటలో 60-70 ఏళ్లుగా సాగు చేసుకుంటున్న దళితుల భూములను లాక్కుని కట్టిన గ్రంథాలయానికి మంత్రి భర్త పేరు పెట్టుకోవడం సిగ్గు చేటని , అభివృద్ధి పేరుతో దళితుల, పేదల భూములను లాక్కోవడం దుర్మార్గమని తెలిపారు.వందల వేల ఎకరాలు కబ్జా చేసుకున్న బీఆర్ఎస్ లీడర్ల, భూ బకాసూరుల భూములు స్వాధీనం చేసుకునే దమ్ము లేదా ఇక్కడ కాంగ్రెస్ అభ్యర్థి ఓ దమ్మి్మ యని,మేడ్చల్ నుండి వలస వచ్చి పోటీ చేస్తున్నడని,బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలిద్దరూ కాంగ్రెస్ నుండి వచ్చిన వలసపక్షులేనాని అన్నారు.మీకు అండగా ఉంటూ బీఆర్ఎస్ అరాచకాలపై, ప్రజా సమస్యలపై బీజేపీ పోరాడుతున్నదని అన్నారు.వలస పక్షులను ఓటు అనే ఆయుధంతో తరిమికొట్టాలని తెలంగాణ సమాజానికి చేతులెత్తి వేడుకుంటున్నామని తెలిపారు.వీటిపై ప్రశ్నిస్తున్న బీజేపీ కార్యకర్తలపై దాడులు చేయిస్తున్నరు. గణేష్ మండపాలు పెడితే పోలీసులతో కేసులు పెడుతున్నరు. ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి చేస్తే కేసులు పెట్టి బెదిరిస్తున్నరని అన్నారు.నందనవనం కాలనీలో మైనర్ బాలికపై గ్యాంగ్ రేప్ చేస్తే పట్టించుకోరని తెలిపారు.తెలంగాణ ప్రజలు ఇంకా మౌనంగా ఉంటే రేపు బొట్టు పెట్టుకని, కంకణం కట్టుకుని కూడా తిరగలేరని ,మీ ఇండ్లమీదకొచ్చి దాడులు చేస్తరని అన్నారు.మీ ఆస్తులను లాక్కొంటరని గల్లీకో ఖాసీం రజ్వీ పుట్టకొస్తడని అన్నారు.. అందుకే బీఆర్ఎస్ ను బొందపెట్టాలి. బీజేపీని గెలిపించి రామరాజ్యం తెచ్చుకుందామాని తెలిపారుబీజేపీ అధికారంలోకి వస్తే పేదలందరికీ ఇండ్లిస్తా,ఉచిత విద్య, వైద్యం అందిస్తాం. ఆరోగ్య బీమా, ఫసల్ బీమా సదుపాయం కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మాధవచారీ, సర్పంచ్ కాసుల సురేష్ , నాయకులు కర్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలతో పేదల జీవితాల్లో వెలుగులు

**★ఎంపిపి ప్రియాంకగౌడ్‌తో కలిసి ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్ అభ్యర్థి వీర్లపల్లి సతీమణి అనురాధ**



నందిగామ, మేజర్‌న్యూస్ (నవంబర్ 26): కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అమలుచేసే 6 గ్యారెంటీ పథకాలతో పాటు ఎన్నికల మెనిఫెస్టోలో పొందుపర్చిన సంక్షేమ పథకాలతో పేదల జీవితాల్లో వెలుగులు నిండనున్నట్లు షాద్‌నగర్ కాంగ్రెస్ అభ్యర్థి వీర్లపల్లి శంకర్ సతీమణి అనురాధ అన్నారు. ఈ మేరకు నందిగామ ఎంపిపి ప్రియాంకశివశంకర్‌గౌడ్‌తో కలిసి ఆదివారం మండలంలోని వివిధ గ్రామాలలో అనురాధ వీర్లపల్లి శంకర్‌కు మద్ధతుగా ప్రజలను కలిసి ఓట్లు అభ్యర్ధించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని వీర్లపల్లి గ్రామంలో ఎంపిపి ఎం.ప్రియాంకశివశంకర్‌గౌడ్, సర్పంచ్ చిందం రాములమ్మలతో కలిసి ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ పథకాలను ఇంటింటికి తిరిగి ఓటర్లకు వివరించారు. ఈ సందర్భంగా వీర్లపల్లి సతీమణి అనురాధ, ఎంపిపి ప్రియాంకగౌడ్‌లు మాట్లాడుతూ ప్రజలంతా చేతి గుర్తుకు ఓటేసి కాంగ్రెస్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈనెల 30న జరిగే పోలింగ్‌లో ప్రజలంతా కాంగ్రెస్ అభ్యర్థి వీర్లపల్లిని ఆధరించడంతో షాద్‌నగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలుపు ఖాయమ్మన్నారు. రెండు దఫాలుగా అధికారం కట్టబెట్టినప్పటికి కేవలం వాగ్దానాలకే పరిమితమైన బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు నమ్మే స్థితిలో లేరని, రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన దొరల పాలననుండి తెలంగాణను రక్షించుకునేందుకు ప్రతి ఒక్కరు చేతిగుర్తుకు ఓటువేసి కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

# కేసీఆర్ మాటలు నమ్మితే ఆగమైపోతాం

**మొదటిపేజీ తరువాయి...** షాద్‌నగర్ ప్రాంతానికి ఏమి చేశాడని ఈ ప్రాంతంలో ఓట్లు అడిగేందుకు కేసీఆర్ వస్తున్నాడని ప్రశ్నించారు. షాద్‌నగర్ నియోజకవర్గంలో ఎన్ని కుటుంబాలకు దళితబంధు, గృహలక్ష్మి పథకాలు వర్తింపజేశారన్నారు. దళితుడిని సీఎం చేస్తానని చెప్పిన కేసీఆర్ దళితులను అడుగడుగునా మోసం చేస్తున్నాడన్నారు. గిరిజనులు, ముస్లింలకు ఇచ్చిన12శాతం రిజర్వేషన్ల హామీ ఏమైదన్నారు. లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టును కుర్చీ వేసుకొని నిరిమస్తాననిచెప్పిన కేసీఆర్ పదేళ్లుగా ఎందుకు నిర్మించలేదన్నారు. కేసీఆర్‌కు ఉత్తర తెలంగాణపై ఉన్న ప్రేమ దక్షిణ ప్రాంతమైన మన దక్షిణ తెలంగాణపై లేదన్నారు. ఉద్యమ సమయంలో అసలు ఊసేలేని కాళేశ్వరం ప్రాజెక్టును ఆగమేఘాల మీద నిర్మించి అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారన్నారు. కేసీఆర్ రాజకీయ జీవితాన్ని ప్రసాధించిన పాలమూరు జిల్లాను ఎండబెడుతున్నారన్నారు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణ పరిస్థితి ఎలా ఉందో? నేడు స్వరాష్ట్రంలో దక్షిణ తెలంగాణ ప్రాంత పరిస్థితి అలాగే ఉందన్నారు. అప్పటి అల్ప సంతోషంకోసం కేసీఆర్ వచ్చిపోతాడని, కేసీఆర్ మాయమాటలను ప్రజలు నమ్మి ఏమాత్రం మోసపోవద్దని, తాగిన మైకంలో గంపగుత్తగా హామీలు గుప్పించి వెళతాడని, కంగారు పడకుండా చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు.

బార్ అసోసియేషన్ ఆలోచనలు హస్యాస్పదం

కాంగ్రెస్‌పార్టీ హయాంలో షాద్‌నగర్‌లో కోర్టు భవనం నిర్మించామని, కానీ కొందరు గ న్యాయవాదుల ఒక పార్టీకి మద్దతు ఇచ్చేలా మాట్లాడడం హస్యాస్పదమని మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి అన్నారు. తన హయాంలో పట్టణంలో కోర్టు భవనాన్ని నిర్మించామని, కానీ కొందరు న్యాయవాదులు బీఆర్ఎస్ పార్టీ నేతల వద్దకు వెళ్లి న్యాయవాదులకు బీఆర్ఎస్ అంతా చేసిందంటూ మాట్లాడడం ఆశ్చర్యానికి గురి చేసిందన్నారు. అను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో రెండు ఎకరాల భూమిని సమకూర్చి సుమారు రూ.5కోట్లతో మోడల్ కోర్టు భవనాలను నిర్మించడం జరిగిందన్నారు. కాంగ్రెస్ చే సిన పనిని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, మాజీ అధ్యక్షులు బీఆర్ఎస్ చేసిందని మాట్లాడడం సరికాదని ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి, జెడ్పీటీసీ వెంకట్‌రాంరెడ్డి, నాయకులు మామిడి శ్యాంసుందర్‌రెడ్డి, రఘు, శ్రావణ్‌రెడ్డి, ఖాదర్‌గోరి, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌ను గెలిపించి కల్వకుర్తిని అభివృద్ధి చేసుకుందాం

**★కర్కల్‌పహాడ్ ఎన్నికల ప్రచార సభలో కల్వకుర్తి బిఆర్ఎస్ అభ్యర్థి జైపాల్‌యాదవ్**



కడ్తాల్, మేజర్‌న్యూస్ (నవంబర్ 26): ముఖ్యమంత్రి కేసీఆర్ సారధ్యంలోని తొమ్మిదిన్నరేండ్ల తెలంగాణ ప్రభుత్వ పాలనలో వందలాది వినూత్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు అమలుచేసి అన్నివర్గాల అభ్యున్నతికి కృషిచేయడం జరిగిందని కల్వకుర్తి బిఆర్ఎస్ అభ్యర్థి, స్థానిక ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్ అన్నారు. ప్రజలంతా ఈ ఎన్నికల్లో మరోమారు కారు గుర్తుకు ఓటేసి బిఆర్ఎస్‌ను గెలిపించి కల్వకుర్తిని అన్నివిధాలుగా అభివృద్ధి చేసుకుందామని ఆయన కోరారు. కడ్తాల్ మండలం కర్కల్‌పహాడ్‌తో పాటు వివిధ గ్రామాలు, తాండాలలో ఆదివారం ఇంటింటికి బిఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కర్కల్‌పహాడ్‌లో ఎంపిటిసి సభ్యులు, ఎంపిటిసిల ఫోరమ్ జిల్లా కార్యదర్శి పాత్లావత్ లచ్చిరాంనాయక్, సర్పంచ్ నగమణివెంకోబాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో జడ్‌పిటిసి జర్పుల దశరథ్‌నాయక్, సింగిల్‌విండో ఛైర్మన్ గంప వెంకటేష్‌గుప్త, వివిధ గ్రామాల బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ పాల్గొని మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అమలుచేసే సంక్షేమ పథకాలను వివరించారు. ఈ ఎన్నికల్లో ప్రజలంతా కారు గుర్తుకు ఓటువేసి బిఆర్ఎస్‌ను గెలిపించాలని ఆయన అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు , ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# ప్రచారంలో పైలెట్ దూకుడు



**మొదటిపేజీ తరువాయి...** గడిచిన తొమ్మిదేండ్ల బీఆర్ఎస్ పాలనలో తాండూరు నియోజకవర్గంలో రూ.1672.49 కోట్లతో అభివృద్ధి పనులు, రూ.1648.12 కోట్ల సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడంతో నియోజకవర్గ ప్రజలు బీఆర్ఎస్ వైపే మొగ్గు చూపుతున్నారు. కాంగ్రెస్, బీజేపీ నుంచి బీఆర్ఎస్‌లోకి స్వచ్ఛందంగా చేరుతున్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి పి.రోహిత్‌రెడ్డి గెలుపునకు అన్ని వర్గాల ప్రజలు సంపూర్ణ మద్దతు పలుకుతున్నారు. అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌కు 4 రోజులే గడువు ఉండడంతో పైలెట్‌తో పాటు ఆయన కుటుంబ సభ్యులు,బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రత్యేక ప్రణాళికతో ప్రచారంలో జోరుపెంచారు.

★అద్భుతంగా బీఆర్ఎస్ మ్యానిఫెస్టో....

బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో సీఎం కేసీఆర్ ప్రకటించిన ఎకరానికి రూ.16వేల రైతు బంధు, సౌభాగ్యలక్ష్మి పేరుతో పేద మహిళలకు రూ.3000 భృతి, రూ.400లకే వంటగ్యాస్, ప్రతి కుటుంబానికి రూ.5లక్షల బీమా సౌకర్యం, కేసీఆర్ ఆరోగ్యరక్ష ద్వారా వైద్య చికిత్సలకు రూ.15 లక్షలు, రేషన్‌పై సన్నబియ్యం, అర్హులైన వారికి రూ.5016 ఆసరా పెన్షన్లు, అగ్రవర్ణ పేదలకు గురుకులాలు, స్వశక్తి మహిళా గ్రూపులకు భవనాలతో పాటు పలు పథకాలను ప్రకటించడంతో కుల సంఘాల ప్రతినిధులు రోహిత్‌రెడ్డికి సంపూర్ణ మద్దతు తెలుపుతున్నారు.

★తాండూరు అభివృద్ధికి కృషి చేస్తున్న "పైలెట్"....

తాండూరు నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే,బీఆర్ఎస్ అభ్యర్థి పైలెట్ రోహిత్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారు. తాండూరు ప్రాంతానికి అత్యధికంగా నిధులు కేటాయించాలని సీఎం కేసీఆర్‌కు ఎప్పటికప్పుడు విన్నవిస్తున్నారు. తాండూరు స్టోన్ పాలిషింగ్ యూనిట్ల పై విద్యుత్ రాయితీ ఇవ్వాలని సీఎం కేసీఆర్‌ను కోరారు. దేశమంతా మంచి డిమాండ్ ఉన్న నాపరాతి గనులకు పాలిషింగ్ యూనిట్లకు కొత్త మిషన్లకు, పాలిష్ మిషనులకు వినియోగించే విద్యుత్ రాయితీ పై ముందు చూపుతో విద్యుత్ చార్జీల భారం వ్యాపారస్తులపై పడకుండా సీఎం కేసీఆర్‌ను కోరారు.అదే విధంగా నాపరాయి గనులపై లీజుల విషయంలో అనుమతులకై తాండూరు ప్రాంతంలో నిక్షేపాలుగా ఉన్న నాపరాతి గనుల కార్మికుల జీవితాలు మార్చడానికి సొంత గని ఉన్న కార్మికులకు లీజ్ విషయంలో సీఎం కేసీఆర్‌ను కోరారు. వ్యవసాయం దండుగన్నవేళ తెలంగాణలో పండుగ చేసుకుంటున్న సందర్భంలో మన తాండూరు ప్రాంత ఉల్లి రైతుల గోస మన ముఖ్యమంత్రి కెసిఆర్‌కు వివరించి తాండూర్ ప్రాంత రైతులు ఉల్లి సాగు, పాలు, కురగాయల, ఉత్పత్తి చేసే రైతుల కోసం కోల్డ్ స్టోరేజ్లు ఏర్పాటు కొరకై సీఎం కేసీఆర్‌ను కోరారు.కోల్డ్ స్టోరేజ్‌లు ఏర్పాటు అయితే జరిగే ప్రయోజనాలు అంతా ఇంతా కాదు. తాండూరు నియోజకవర్గంలో ఉన్నటువంటి ఉల్లి రైతులకు ఊరట అనే చెప్పవచ్చు. తెలంగాణలో ఎక్కడ లేని సంపద మన



తాండూర్ ప్రాంతంలో ఉండడం మన అందరి అదృష్టంగా భావించాలి.అందులో ఒకటి ఉల్లి కూడా రైతులు పడే కష్టాలు అంతా ఇంతా కాదు. తాండూరు ప్రాంతంలో దాదాపుగా వందల ఎకరాల లో ఉల్లి సాగు చేస్తుంటారు. పెద్ద ఎత్తున పండించే పంట ఉల్లి సాగుకు ఈ కోల్డ్ స్టోరేజ్ లు ఏర్పాటు అయితే తాండూర్ వ్యాప్తంగా ఉన్న ఉల్లి రైతులకు ఒక శుభ పరిణామం అని చెప్పవచ్చు.ఒక విజన్ ఉన్న నాయకుడు సేవకుడు మన ఎమ్మెల్యే కోరికను కాదనలేని బంగారు తెలంగాణ నిర్మాత సీఎం కేసీఆర్ కోల్ట్ స్టోరేజ్ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు .తాండూరు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న విద్య , వైద్యం తో పాటు వ్యవసాయం,వ్యాపారం, నైపుణ్య, ఉపాధి రంగాలలో అభివృద్ధి కోసం పాటుపడుతున్న ఏకైక నాయకుడు మన తాండూరు ముద్దుబిడ్డ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి అని చెప్పవచ్చు. యువ తకు ఉపాధి కల్పన విషయంలో కూడా ఒక విజన్ ఒక సంకల్పంతో ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ ఇండస్ట్రి యల్ పార్క్ తీసుకురావడం జరిగింది. రాబో యే సంవత్సరాలలో అభివృద్ధి చేసుకొని వందల మందికి యువతకు ఉపాధి కల్పించే బాధ్యత తమ వంతు అని భావిస్తున్నారు.కావున తాండూరు అభివృ ద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే,బీఆర్ఎస్ అభ్యర్థి పైలెట్ రోహిత్‌రె డ్డిని నియోజకవర్గ ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని బీఆర్ఎస్ నేతలు కోరుతున్నారు.

# దళితులను మోసం చేయడం కోసమే మరోసారి దళిత బంధు ప్రకటన

- సీఎం కేసీఆర్ ప్రతి సభలో మీకే పూర్తి దళిత బంధు అనడం విడ్డూరం
- కాంగ్రెస్ నాయకులు కొండల్‌రెడ్డి, సుభాష్‌యాదవ్, రామేశ్వర్,సురేశ్



మర్పల్లి, మేజర్‌న్యూస్ (నవంబర్26)ః ఓట్ల కోసం దళితును మోసం చేయడం కోసమే సీఎం కేసీఆర్ ప్రతి ఆశీర్వదసభలో మీకే పూర్తి దళిత బందు ఇస్తానని మోసపూరితంగా మాట్లాడుతున్నారని,ఎంత కాలం ఇలా దళితులను మోసం చేస్తారని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మెన్,కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సనగారి కొడంల్ రెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి.సుభాష్ యాదవ్, ఎం.రామేశ్వర్,సురేష్‌లు పేర్కొన్నారు.మండలంలోని వారి ఫాంహౌజ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ....

వికారాబాద్‌తో పాటు మరో మూడు చోట్ల మీకే మొట్ట మొదటగా పూర్తి దళితబందు ఇస్తానని మోసపూరిత మాట్లాడడం విడ్డూరంగా ఉందని,సీఎం మాటాలను ప్రజలు ఎవ్వరు నమ్మరని తెలిపారు.దళితును ఓట్ల రాజకీయానకి వాడుకుంటున్నారని వారు దుయ్యబట్టా రు. ఓటమి బయంతో తండ్రీ,కొడుకులు ఇష్టమున్న అబద్దాలను ఆడుతున్నారని ఆరోపించారు.దళిత సీఎం ఏక్కడ, దళితులకు 3ఎకరాల భూమి ఎక్కడ,డబల్ బెడ్ రూంలు ఎక్కడ,రుణామాఫి ఎక్కడ అని వారు ప్రశ్నించారు.అనంతరం కొండల్ రెడ్డి మట్లాడుతూ....బీఆర్ఎస్ అభ్యర్థి,ఎమ్మెల్యే డా.మెతుకు ఆనంద్ మా గ్రామానికి వచ్చి నెల నెల మీ గ్రామానికి వస్తానని చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు.మరి 5 ఏళ్లు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు నీకు మా గ్రామం కనిపించలేదా అని ప్రశ్నించారు. మాది నేర రాజకీయం కాదని నువ్వు జడ్పీ చైర్‌పర్సన్ పట్నంసునితారెడ్డి పై రాళ్ల దాడి చేసింది నిజం కాదా అని ఆయన ప్రశ్నించారు.ఒక ఆడపడుచు అని కూడా చూడకుండా నీ అనుచరులను ప్రోత్సహించి గుండాలా వ్యవహరించింది నువ్వు కాదా అని ఆయన ప్రశ్నించారు. మా గ్రామంలో పచ్చగా ఉన్న వారి మద్య చిచ్చు లేపే విధంగా మాట్లాడడం తప్పని అన్నారు.రేపు ఇంట్లో కూర్చోని నీ వృత్తి చేసుకుంటే మా గ్రామస్తులు తగవులు పడి కొట్ల చుట్టు తిరగాలా అని ఆయన అన్నారు. దమ్ముం టే,నా గ్రామంలో నీకు మెజార్టీ వస్తే నేను రాజకీయ సన్యాసం తీసుకుంటా, నీ గ్రామంలో మాకు మెజార్టీ వస్తే నీవు రాజకీయ సన్యాసం తీసుకుంటావా అని ఆయన ప్రశ్నించారు.ఇప్పటికే అందరు మాజీ ఎమ్మెల్యే అంటున్నారని ఎద్దేవ చేశారు.ఇక చాలు చేసుకో నీ ఉచిత ప్రగల్బాల్ని ప్రజలు నమ్మరని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్లూర్ సురేశ్,మాజీ పార్టీ అద్యక్షుడు సురేశ్,దివాకర్, తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా అధికారులు చర్యలు చేపట్టాలి

**మొదటిపేజీ తరువాయి...** ఆదివారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నుండి రిటర్నింగ్ అధికారులు, మోడల్ అధికారులు, ఎస్ హెచ్ ఓ లు, ఇతర ఎన్నికల సిబ్బందితో ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎన్నికల విధి నిర్వహణలో చేపట్టాల్సిన విషయాలపై జిల్లా ఎస్పీ కోటిరెడ్డితో కలిసి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....ఎన్నికల నిబంధనలను పాటిస్తూ, ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలన్నారు. ఎన్నికలలో రిటర్నింగ్ అధికారులు, సెక్టోరియల్ అధికారుల పాత్ర చాలా కీలకమైనదని, పోలింగ్ అనంతరం ఈవీఎంలను స్ట్రాంగ్ రూమ్ కు తరలించే వరకు చేరేంత వరకు పూర్తి బాధ్యతతో పని చేయాలన్నారు.పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కు వినియోగించుకునే విధంగా ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ప్రతి ఉద్యోగికి పోస్టల్ బ్యాలెట్ అందజేయాలన్నారు. సెక్టోరల్ అధికారులు రెండు రోజులపాటు బిఎల్వో లతో కలిసి ఓటర్ ఎపిక్ కార్డులు, ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్పులు వంద శాతం పంపిణీ చేయాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్ద పారిశుద్ధ్యం, త్రాగునీరు, ఎన్నికల సిబ్బందికి అన్ని సదుపాయాలు కల్పించాలన్నారు. దివ్యాంగులు, వయోవృద్ధుల సదుపాయం కొరకు ప్రతి నాలుగు పోలింగ్ కేంద్రాలకు ఒక వాహనం ఏర్పాటు చేయాలని, అలాగే ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద వీల్ చైర్లు కేటాయించాలని సూచించారు. డిస్ట్రిబ్యూషన్ మరియు రిసెప్షన్ కేంద్రం వద్ద ఏర్పాట్లను ప్రణాళిక బద్ధంగా చేసుకోవాలన్నారు. ఈనెల 29న ఉదయం 9:30 గంటల నుండి డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుండి ఎన్నికల సామాగ్రి పంపిణీ కార్యక్రమం చేపట్టాలన్నారు. ఎన్నికల సిబ్బందిని మధ్యాహ్నం 1:30 గంటలకు వాహనాలలో ఎక్కించి పోలీస్ ఎస్కార్టుతో రిటర్నింగ్ అధికారి చూపిన మార్గం ద్వారా మధ్యలో వాహనాలను ఆపకుండా పోలింగ్ కేంద్రాలకు చేరుకోనేల చూడాలన్నారు. సెక్టోరల్ అధికారులు డిస్ట్రిబ్యూషన్ సెంటర్ వద్ద ఎన్నికల సిబ్బందికి పోలింగ్ మెటీరియల్ తీసుకు వెళ్లేటప్పుడు సహకరించాలని అన్నారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల వద్ద తప్పకుండా మైక్ సిస్టం ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈనెల 28 సాయంత్రం 5 గంటల నుండి 30 వ తేదీ రాత్రి వరకు జిల్లాలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని అన్నారు. ఈనెల 28 సాయంత్రం ఐదు గంటల నుండి ప్రచార కార్యక్రమాలను పూర్తిగా నిలిపివేయాలని అధికారులకు సూచించారు. ఈనెల 28వ తేదీ సాయంత్రం ఐదు గంటల నుండి 30 తేదీ రాత్రి ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు మద్యం దుకాణాలను పూర్తిగా మూసి వేయించాలని ఆదేశించారు. ఇతర ప్రాంతాల నుండి వచ్చి ప్రచార కార్యక్రమంలో పాల్గొంటున్న వారిని స్థానిక హోటళ్లు, లాడ్జింగ్ లు గెస్ట్ హౌస్ లు, ఫంక్షన్ హాల్ లలో తనిఖీలు నిర్వహించి వారిని వెంటనే తరలించాలని అన్నారు. అన్ని ఎన్నికల నిబంధనలను పక్కాగా అమలు చేసి సిబ్బంది అందరూ ఎలాంటి తప్పులు దొరలకుండా తమ విధులను నిర్వహించాలని కోరారు.జిల్లా ఎస్పీ కోటిరెడ్డి మాట్లాడుతూ....ఎన్నికల ప్రక్రియ చివరి దశకు చేరుకున్నందున, ఎలాంటి డబ్బులు, మద్యం పంపిణీ జరగకుండా ఆర్ఓ లు, తహసీల్దారులు, పోలీసు అధికారులు పూర్తి జాగ్రత్త వహించాలని, మూడు రోజుల పాటు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. జిల్లాలో ఇప్పటికే ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి టీములు పనిచేస్తున్నాయని, అవసరం మేరకు అదనంగా సిబ్బందిని కేటాయించడం జరుగుతుందని తెలిపారు. 48 గంటలు పూర్తి జాగ్రత్తతో విధులు నిర్వహిస్తూ ఇతర ప్రాంతాల నుండి వచ్చిన వారిని గుర్తించి తరలించాలన్నారు. ఇప్పటి వరకు జిల్లాలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల విధులు నిర్వహించడం జరుగుతుందని, మిగిలిన రోజులలో పోలింగ్ మరియు కౌంటింగ్ విధులను సమర్థవంతంగా నిర్వహించేం దుకు పోలీసు శాఖ పూర్తి సహకారం అందించడం జరుగుతుందని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సీఈఓ జానకి రెడ్డి, డి ఆర్ డి ఓ కృష్ణన్, డిపిఓ తరుణ్ కుమార్, డి సి ఓ శంకరాచారి, సిపిఓ నిరంజన్ రావు, ఆడిట్ ఆఫీసర్ వీరభద్ర రావు, డి ఈ ఓ రేణుక దేవి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ నవీన్ చంద్ర ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి మల్లారెడ్డివి నీతి మాలిన ఆరోపణలు

కీసర, మేజర్ న్యూస్ (నవంబర్ 26)ః మంత్రి చామకూర మల్లారెడ్డి ఓటమి భయంతో నీతి మాలిన ఆరోపణలు చేస్తున్నారని గోధుమకుంట ఎంపీటీసీ మంచాల కిరణ్ జ్యోతి ప్రవీణ్, రాంపల్లిదాయర ఉప సర్పంచ్ గాడి రాము, వార్డు సభ్యులు విమర్శించారు. ఆదివారం రాంపల్లిదాయరలో వారు మాట్లాడుతూ... ఎన్నికల ప్రచారం కోసం రాంపల్లిదాయరకు వచ్చిన మల్లారెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు, మల్కాజిగిరి ఎంపీ రేవంత్ రెడ్డి గ్రామానికి నిధులు ఇవ్వలేదంటు చేసిన వాఖ్యలను ఖండించారు. రేవంత్ రెడ్డి రాంపల్లి దాయరకు రూ.57 లక్షలు ఎంపీ నిధులు ఇచ్చారని చెప్పారు. వాటితో గ్రామంలో వివిధ అభివృద్ధి పనులు చేపట్టామని వివరించారు. మంత్రి ఎన్నికల తప్పుడు అఫిడవిట్ పై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసి, సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటీషన్ దాఖలు చేసినందుకు కందాడి అంజిరెడ్డిపై దుర్భాషలాడి అసత్య ఆరోపణలు చేస్తున్నారని, అంజిరెడ్డిపై నిరాధారమైన నిందలు మోపడానికి సిగ్గుండాలని దుయ్యబట్టారు. అంజిరెడ్డి భూములు కబ్జాలు చేశాడంటున్న మంత్రి వాటిని చూపించాలని సవాల్ విసిరారు. మేడ్చల్ నియోజకవర్గంలో ప్రభుత్వ, పట్టా భూములు కబ్జాచేసిన వ్యక్తి ఎవరని అడిగితే అందరూ మల్లారెడ్డి పేరే చెబుతారని అన్నారు. తప్పుడు కారుకూతలు కూస్తే ప్రజలు మల్లారెడ్డికి ఓటుతో బుద్ధి చెప్పడం కాయమని అన్నారు. ఈ సందర్భంగా పలువురు రాంపల్లిదాయర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు విశ్వపై దాడి చేసిన బీఆర్ఎస్ నాయకుడు సత్తి రెడ్డి

మేడ్చల్, మేజర్ న్యూస్ (నవంబర్ 26) :మేడ్చల్‌లో అధికార పార్టీకి చెందిన నాయకులకు హద్దు అదుపు లేకుండా పోతుందని కాంగ్రెస్, బీజేపీ పార్టీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. శనివారం శామీర్ పేట్ మండలంలో కురుమ సంఘం ఆత్మీయ సమ్మేళనంలో ఓ విలేకరిపై దాడి జరిగిన ఘటన మరువకముందే మేడ్చల్ మండలలోని గౌడవెల్లి గ్రామంలో స్వతంత్ర ఛానల్ విలేకరి విశ్వపై బీఆర్ఎస్ నాయకుడు, గౌడవెల్లి గ్రామస్తుడు, సీఎంఆర్ విద్యా సంస్థల మాజీ ఉద్యోగి సత్తిరెడ్డి దాడి చేశారు. ఆదివారం గౌడవెల్లి గ్రామంలో మంత్రి మల్లారెడ్డి ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు డబ్బులు పంపిణీ చేసేందుకు టోకెన్లు ఇస్తుండగా ఆ విషయాన్ని చిత్రీకరిస్తున్న స్వతంత్ర ఛానల్ విలేకరి విశ్వపై దాడి చేశారు. ఈ దాడిని పలు జర్నలిస్ట్ సంఘాలు ఖండించగా నిజాయితీగా ప్రజా సేవ చేస్తాం అంటూ ఓటు అభ్యర్థించాల్సిన అధికార పార్టీ నాయకులు డబ్బులతో ఓట్లను కొనుగోలు చేస్తూ జర్నలిస్టుల పై దాడి చేయడం ఏంటని ప్రజలు అధికార పార్టీ నాయకుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై పలు సంఘాలు సైతం బీఆర్ఎస్ నాయకుల దాడులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.



# బీఆర్ఎస్‌తోనే రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి సాధ్యం

**-కాంగ్రెస్‌కు ఓటు వేస్తే మళ్లీ కష్టాలు తప్పవు -మతతత్వ బీజేపీని ఆధరిస్తే ఆగం ఆవుతాం -బంగారు తెలంగాణ కావాలంటే కేసీఆర్‌కే పట్టం కట్టాలి -అనాజ్‌పూర్, పెద్దఅంబర్‌పేట, కోహెడ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి**







యాచారం, మేజర్ న్యూస్ ( నవంబర్ 26) : బీఆర్ఎస్‌తోనే రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి సాధ్యం అవుతుందని, కాంగ్రెస్‌కు ఓటు వేస్తే మళ్లీ కష్టాలు తప్పవని, బీజేపీని ఆధరిస్తే ఆగం అవుతామని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం అబ్దుల్లాపూర్‌మెట్ మండలంలోని అనాజ్‌పూర్, ఉమర్‌ఖాన్‌గూడ, కొహెడ, పెద్దఅంబర్‌పేట గ్రామాల్లో ఎన్నికల ప్రచారం కొనసాగింది. ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే ప్రచార రథానికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. అడుగడుగన మహిళలు హారతులతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంచిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలో 55 ఏండ్లలో జరగని అభివృద్ధి సీఎం కేసీఆర్ పాలనలో జరిగిందన్నారు. దేశంలో ఎక్కడ అమలు కాని ప్రజా సంక్షేమ పథకాలు తెలంగాణలో అమలు అవుతున్నాయాన్నరు. రైతులకు రైతుబంధు, రైతుభీమా ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. గ్యాస్ ధరలతో సతమతం అవుతున్న మహిళలకు రూ.400 సీఎం కేసీఆర్ ఇవ్వనున్నారన్నారు. తెల్లరేషన్ కార్డు ఉన్న ప్రతి కుంటుంబానికి సన్నబియ్యం, అలాగే గృహాలక్ష్మీ పథకం కింద రూ.2500, పెంచన్లు దఫదపాలుగా రూ.5 వేలు పెంచుతామని సీఎం తెలిపారన్నారు. తెల్లరేషన్‌కార్డుదారులకు రూ.5 లక్షల ఆరోగ్యభీమా అందిస్తామన్నారు. సీలింగ్‌దారులకు తమ భూముల పై సర్వ హక్కులు కల్పించనున్నారన్నారు. అన్ని సామాజికవర్గాల వారిగా నియోజకవర్గంలో అభివృద్ధి చేశానన్నారు. పార్టీలకు అతీతంగా మండలాలు, మున్సిపాలిటీలను అభివృద్ధి చేశామన్నారు. మహిళల అభ్యున్నతికి సీఎం కేసీఆర్ కట్టుబడి ఉన్నారన్నారు. సబ్బండ వర్గాల అభ్యున్నతి సీఎం కేసీఆర్‌తోనే సాధ్యం అవుతుందన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గాన్ని అంచలంచెలుగా అభివృద్ధి పరిచామన్నారు. ఖానాపూర్‌లో ఫ్యాక్స్‌ఖాన్ కంపెనీతో నియోజకవర్గంలోని యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. ప్రజలు మరోసారి ఆశీర్వదిస్తే ఇబ్రహీంపట్నాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ నియోజవర్గంగా తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు దండెం రాంరెడ్డి, అబ్దుల్లాపూర్‌మెట్ మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు కొత్త కిషన్ గౌడ్, మాజీ అధ్యక్షుడు పూజారి చక్రవర్తి గౌడ్, అనాజ్‌పూర్ సర్పంచ్ కావలి రంగయ్య, ఎంపీటీసీ రాచపాక లావణ్యయాదగిరి, ఉప సర్పంచ్ ఏళ్ల విజయ్ భాస్కర్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కందాడి ముత్యంరెడ్డి, మాజీ సర్పంచ్ లక్ష్మారెడ్డి, వంగేటి లక్ష్మారెడ్డి, తుర్కయాంజాల్ మున్సిపాలిటీ అధ్యక్షుడు వేముల అమరేందర్ రెడ్డి, కౌన్సిలర్లు సిద్దాళ్ల జ్యోతి, కంచర్ల సత్యనారాయణ రెడ్డి తదితరులు సానెం కృష్ణా గౌడ్, నాగిరె డ్డి, బుడ్డ విజయ్‌బాబు, బ్రహ్మచారి, సమర, కందాళ బిందు రంగారెడ్డి, బలదేవ రెడ్డి, శీలం నర్సింహా, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్‌తోనే ముదిరాజ్‌లకు సమూచిత స్ధానం

**-రాజ్యసభ, ఎంపీ, ఎమ్మెల్సీ, స్థానిక సంస్థల్లో ముదిరాజ్‌లకు పెద్దపీట - మాజీ ఎమ్మెల్సీ కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ -ముదిరాజులను గౌరవిస్తాం -బీఆర్ఎస్‌కు అండగా ఉండి గెలిపించండి -ఎమ్మెల్యే కాలె యాదయ్య**



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 26) ః బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ముదిరాజ్‌లకు సీఎం కేసీఆర్ సమూచిత స్ధానం కల్పిస్తారని హామీ ఇచ్చారని మాజీ ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ అన్నారు. చేవెళ్ల మండల కేంద్రంలో ముదిరాజ్ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్యతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మాట్లాడుతూ.... అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్న సీఎం కేసీఆర్ పదవుల విషయంలో కూడా అన్ని వర్గాలకు అవకాశాలు కల్పిస్తూ సమూచితంగా గౌరవిస్తున్నారని తెలిపారు. రాజ్యసభ, ఎంపీ, ఎమ్మెల్సీ, స్ధానిక సంస్థల రాజకీయ పదవుల్లో ముదిరాజులకు పెద్దపీట వేయడానికి సీఎం కేసీఆర్ సానుకూలంగా ఉన్నారని చెప్పారు. ముదిరాజులకు సీఎం కేసీఆర్ సారథ్యంలో బీఆర్ఎస్ పార్టీ అండగా నిలుస్తుందన్నారు. కాలె యాదయ్య గెలుపుకు ముదిరాజులంతా కృషి చేయాలని తెలిపారు. జలవనరుల్లో చేపల పెంపకం కోసం ఉచితంగా చేపపిల్లలను ప్రభుత్వం అందిస్తుందని గుర్తు చేశారు. ముదిరాజులు ఐక్యమత్యంగా ఉండి బీఆర్ఎస్‌కు మద్దతు తెలుపాలని సూచించారు.



ముదిరాజులను గౌరవిస్తాం ః ఎమ్మెల్యే కాలె యాదయ్య....

బీఆర్ఎస్ పార్టీ ముదిరాజులను గౌరవిస్తుందని, ముదిరాజులు బీఆర్ఎస్ ప్రభుత్వానికి సంపూర్ణ మద్దతుగా ఉండాలని సూచించారు. అన్ని వర్గాల సంక్షేమాన్ని అకాంక్షిస్తున్న సీఎం కేసీఆర్ ముదిరాజ్ వర్గాలను గుండెల్లో పెట్టుకుంటున్నారని తెలిపారు. ఈ ఎన్నికల్లో కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ మళ్లి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. చేవెళ్ల నియోజకవర్గం అభివృద్ధిలో దూసుకుపోతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో ముదిరాజ్ రాష్ట్ర మహాసభ నాయకులు చినంగి వెంకటేష్‌ముదిరాజ్, కాసాని వీరేష్‌ముదిరాజ్, ప్రకాష్‌ముదిరాజ్, బిక్షపతిముదిరాజ్, బండారి వెంకటేష్‌ముదిరాజ్, శ్రీకాంత్‌ముదిరాజ్, మాజీ సర్పంచ్ ఊరడి నర్సింలు, నియోజకవర్గం నాయకులు తదితరులు ఉన్నారు.

## రంగన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

### టిపిసిసి సభ్యులుకాకుమాన్ సునీల్



తుర్కయంజల్, మేజర్ న్యూస్(నవంబర్ 26):ఇబ్రహింపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి రంగన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని టిపిసిసి సభ్యులు, కౌన్సిలర్ కాకుమాన్ సునీల్ పేర్కొన్నారు. అదివారం సునీల్ మాట్లాడుతూ రంగన్న రాకతో గ్రామాలలోని ప్రజలు మంగళహారతులతో నీరజనాలు పడుతున్నారన్నారు, నియోజకవర్గంలోని ప్రజలందరూ కాంగ్రెస్ ను గుండెకు అత్తుకుంటున్నారని, ప్రచారంలో మహోన్నతమైన ప్రజా ధారణ లభించిందని తెలియజేశారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యా రెంటీలను ప్రజల్లోకి సవివరంగా తెలియజేస్తూ ప్రచారాన్ని సాగిస్తున్నామని తెలిపారు. బీ ఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అవినీతిని ప్రజలకు తెలియజేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే చేపట్టబోయే సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేస్తున్నామని తెలిపారు. మున్సిపాలిటీలోని కమ్మగూడలో బీఅర్ఎస్ కు డిపాజిట్ రాదని అయాన తెలిపారు. ఈ నెల 30వ తేదీన నిర్వహించే ఎన్నికల్లో హస్తం గుర్తుపై ఓటు వేసి రంగనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## బీఆర్ఎస్‌పార్టీ గెలుపుకు కృషి చేయాలి

### కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (నవంబర్ 26) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో ప్రజల సమస్యల పరిష్కారానికి చొరవతో పని చేయడం జరుగుతుందని కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ అన్నారు. ఆదివారం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని పీఎన్‌టీ కాలనీలో ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌తో కలిసి కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ మాట్లాడుతూ.. ముస్లిం సోదరులకు ఐదు ఎకరాలలో స్మశానవాటిక కేటాయించేందుకు హామీ ఇచ్చారని, ఈ మేరకు ముస్లిం సోదరులు గమనించాలన్నారు. కాలనీలో అభివృద్ధికి బీఆర్ఎస్ పార్టీ కట్టుబడి ఉందని వివరించారు. ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు.



కందుకూరు, మేజర్‌న్యూస్ (నవంబర్ 26): మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని బీజేపీ పార్టీ సీనియర్ నాయకుడు ఏకుల మహేందర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఆదివారం పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, మహేశ్వరంలో ప్రజలు భారతీయ జనతా పార్టీని గెలిపించడానికి సిద్దంగా ఉన్నారని అన్నారు. బీజేపీతో సుస్థిరమైన, సమగ్రమైన పరిపాలన అందుతుందని ప్రజలు ప్రగాఢ విశ్వాసంతో ఉన్నారన్నారు. తెలంగాణలో బీసీ ముఖ్యమంత్రి 67 సంవత్సరాల కల అని దానిని నెరవేర్చడానికి ప్రధానమంత్రి మోడి ప్రకటించడం సంతోషించ దగ్గ విషయమన్నారు. బీజేపీ తెలంగాణలో అన్ని వర్గాలకు ఎన్నికల మ్యానిపెస్టో తీసుకవచ్చారని పేర్కొన్నారు. బీజేపీ పార్టీకి అధికారం ఇస్తేనే నీతివంతమైన పాలన అందుతుందని మహేందర్ అన్నారు. మహేశ్వరంలో శ్రీరాములు యాదవ్‌ను గెలుపుకు ప్రతి బీజేపీ కార్యకర్త కంకణబద్ధులై ఉండాలన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండి తాండూరు ప్రాంతంను రక్షించుకుందాం

● తాండూరు ప్రాంతం అభివృద్ధికి అమడు దూరంలో ఉంది ● ఎమ్మెల్యే దోచుకొని, దాచుకోవడానికే సరిపోయాడు ● తాండూరు ప్రశాంతతను కాపాడుకుందాం
● కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మనోహర్ రెడ్డి పిలుపు

తాండూరు మేజర్ న్యూస్ (నవంబర్ 26)ః కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండి తాండూరు ప్రాంతంకు రక్షించుకుందాం అని బీఆర్ఎస్ పార్టీ వారు చెప్పే బూటకపు మోసం మాటలను నమ్మవద్దని,వారి మాటలు వింటే పరిస్థితి గోరంగా తయారవుతుంది,కాంగ్రెస్ పార్టీ తాండూరు అభ్యర్థి మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. తాండూరు పట్టణ సమీపంలోని ఎస్వీఆర్ గార్డెన్ లో ఆదివారం నాడు టీపీసీసీ ఉపాధ్యక్షుడు మల్లు రవి,రమేష్ మహారాజ్,ప్రధాన కార్యదర్శి ధారసింగ్, తదితరులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మనోహర్ రెడ్డి మాట్లాడుతూ తాండూరు ప్రాంతం అభివృద్ధికి ఆమడు దూరంలో ఉన్నదని,ఎమ్మెల్యే దోచుకొని దాచుకోవడానికే సరిపోయాడాని ఆయన అన్నాడు. కోట్లాది రూపాయలతో ఎన్నో అభివృద్ధి పనులు చేశానని గొప్పలు చెప్పుకుంటున్నాడని అభివృద్ధి ఎక్కడా జరగలేదని ఆయన అన్నారు. ఇసుక,డ్రగ్స్, భూ-కబ్జాలు ఈ ప్రాంతంలో కొనసాగుతున్నాయని,అలాంటి వారికి ఎమ్మెల్యే మద్దతు ఇస్తున్నాడని, ఎవరైనా నిలదీస్తే పోలీసుల చేత అక్రమ కేసులు పెట్టిస్తున్నారని మనోహర్ రెడ్డి ఆరోపించారు.తాండూరు ప్రాంతంలో చేసిన అభివృద్ధిని చెప్పుకోకుండా లోకల్,నాన్-లోకల్ అంటూ మోసపురితమైన మాటలు చెప్తున్నాడని ఆయన మండిపడ్డారు. ప్రజల ముందుకు వచ్చి చెప్పే ధైర్యం లేదని, ఎక్కడికైనా రావడానికి బహిరంగ చర్చ కు నేను సిద్ధమేనని మనోహర్ రెడ్డి సవాల్ విసిరారు.ప్రస్తుతం ఎన్నికల సమయం కావడంతో తాండూరులో రాయలసీమ, హైద్రాబాద్ ప్రాంతాలకు చెందిన వ్యక్తులు పెద్ద సంఖ్యలో చేరుకొని కుట్రలు పన్నుతున్నారని ఆయన అన్నారు.ఈ ప్రాంతంలోని ఉన్న నేతలు పనికిరారా అని ఆయన ప్రశ్నించారు.తాను ముప్పై సంవత్సరాల నుంచి తాండూరుతో సంబంధం ఉన్నదని,ఇక్కడ ఎన్నో వ్యాపారాలు చేసానని, సొంత ఇల్లు ఇక్కడ ఉన్నదని,తన పిల్లలు కూడా ఇక్కడే చదువుకున్నారని,తన ఫ్యాక్టరీ లలో రెండు వేల మంది ఉద్యోగాలు చేసి జీవన ఉపాధి పొందుతున్నారని ఆయన గుర్తుచేశారు. ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి వికృతమైన చేష్టలకు పాల్పడుతున్నదని, అలాంటి పద్ధతి మంచిది కాదని,తాండూరు ప్రాంతం ప్రజలు ఎంతో మంచివారని,త్వరలోనే తగిన గుణపాఠం చెప్తారని ఆయన అన్నారు.తాండూరు ప్రాంతం అభివృద్ధి చెంది,ఈ ప్రాంతం ప్రశాంతంగా ఉండాలంటే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి ఆదరించాలని


మీడియా సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నేతలు.

ఆయన కోరారు.ఈసారి తాండూరులో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజారిటీ తో గెలుపొందనున్నట్లు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లు రవి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుంది అని,దాదాపుగా 85-90 సీట్లు సాధిస్తుందని, బీఆర్ఎస్ మాత్రం కేవలం 15 సీట్లకే పరిమితం కానున్నట్లు చెప్పారు.తాండూరు ఎమ్మెల్యే వంద కోట్లకు అమ్ముడు పోవాలని చేశాడని,అది బెడిసి కొట్టిందని ఆయన పేర్కొన్నారు. తాండూరులో మనోహర్ రెడ్డి యబ్బై వేళా మెజారిటీ తో గెలుపొందనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఎక్కడ చూసినా కాంగ్రెస్ పార్టీకే మంచి ఆదరణ ఉన్నదని ఆయన గుర్తుచేశారు.కేసీఆర్ కుటుంబం ప్రధాన శాకలన్ని తమ దగ్గరనే పెట్టుకొని రాష్ట్రాన్ని దోచుకున్నారని ఆయన అన్నారు. రాష్ట్రంలో పోలీసుల రాజ్యం నడుస్తుందని,రాజకరుల పాలన గుర్తువస్తుందని, అణచివేత సాగుతుందని ఆయన పేర్కొన్నారు. పదేళ్ల కాలంలో సీఎం కేసీఆర్ ఒకసారి కూడా ప్రజలను కలవలేదని మల్లు రవి మండిపడ్డారు.దొరల పాలన సాగుతోందని,ఇందిరా పార్క్ దగ్గర ఉన్న ధర్నా చౌక్ ను ఎత్తివేసి ప్రజల గొంతును మూసారని ఆయన వెల్లడించారు. తాండూరులో ధర్మం-అధర్మం మధ్య పోటీ జరుగుతుందని,చివరకు ధర్మంగా ఉన్న మనోహర్ రెడ్డే గెలుస్తారని ఆయన అన్నారు.ఇక్కడ వార్ వన్ సైడ్ నడుస్తుందని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలను కచ్చితంగా అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు. కేసీఆర్ కు ఇప్పుడే భయం నెలకొన్నది ఆయన అన్నారు. తాండూరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మనోహర్ రెడ్డిని అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని మల్లు రవి కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు: రమేష్ మహరాజ్, ధారసింగ్, రఘువీరారెడ్డి, మురళీకృష్ణ గౌడ్, పరిగి రాములు, రాకేష్ మహరాజ్, ఉత్తమ్ చంద్, ఇందూరు నరేందర్, లొంక నర్సింహులు, హనుమంతు ,జనార్దన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిని చూసే బిఆర్ఎస్‌లోకి వలసలు

★ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, శాసనసభ్యులు పైలెట్ రోహిత్ రెడ్డి


బీఆర్ఎస్‌లో చేరుతున్న సంగంకలాన్ మాజీ సర్పంచ్ రత్నకర్.

తాండూర్ రూరల్, మేజర్‌న్యూస్(నవంబర్26) :రాష్ట్రంలో తమ ప్రభుత్వం అమలు చేస్తోన్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై. తాండూర్ నియోజక వర్గ అభివృద్ధిలో తనతో పాటు పాలు పంచుకోవాలని సదుద్దేశంతో చాలా మంది బీఆర్ఎస్‌లో చేరుతున్నారని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి,ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి తెలిపారు.ఆదివారం తాండూరు మండలం సంగం కలాన్ మాజీ సర్పంచ్ రత్నాకర్, కాంగ్రెస్ నాయకుడు సునీల్ కుమార్, కురువ రమేష్, రవి, చింతామణి పట్నం గ్రామానికి చెందిన తాండూరు యూత్ కాంగ్రెస్ ఇంచార్జ్ లక్ష్మీకాంత్ రెడ్డితో పాటు యువ నాయకులు శ్రీకాంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీని వీడి ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు.రోహిత్ రెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి మాట్లాడుతూ.. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుం టానని హామీ ఇచ్చారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రం రోల్డ్ మోడల్ గా నిలిచింద న్నారు. గత ప్రభుత్వాలు తెలంగాణను విస్మరించి అభివృద్ధిని అడ్డుకున్నాయని తెలిపారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన 9 సంవత్సరాలలోనే సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్ గా తీర్చిదిద్దారని తెలిపారు. కార్యకర్తల సహకారంతో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని అన్నారు.


బీఆర్ఎస్‌లో చేరుతున్న కాంగ్రెస్ యూత్ నాయకుడు లక్ష్మీకాంత్ రెడ్డి, చింతామణి పట్నం.

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం ప్రసాద్ కుమార్ గెలుపుకు

## ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

● కాంగ్రెస్ హయంలోనే తాండలు అభివృద్ధి చెందాయి
● వికారాబాద్ మున్సిపల్ 6వ వార్డు కౌన్సిలర్ ఆర్. చందర్ నాయక్


ప్రచారం నిర్వహిస్తున్న చందర్ నాయక్.

ధారూర్,మేజర్‌న్యూస్(నవంబర్21)ఃకాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం ప్రసాద్ కుమార్ గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వికారాబాద్ మున్సిపల్ 6వ వార్డు కౌన్సిలర్ ఆర్. చందర్ నాయక్ అన్నారు.ఆదివారం ఆయన ధారూర్ మండలం కుమ్మరిపల్లితాండ,మైలారం తాండ,పిసిఎం తాండ,గుడుదొల్లతాండల్లో పర్యటించారు.ఈ సందర్భంగా ఆయన తాండల్లోని ప్రతి ఇంటికి వె ళ్లి చేతి గుర్తుకు ఓటు వేసి ప్రసాద్ కుమార్‌ను గెలిపించాలని కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే తాండలు అభివృద్ధి చెందాయని తెలిపారు.బీఆర్ఎస్ హాయంలో తాండలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసి అధిక మొత్తంలో నిధులు కేటాయించకుండా అభివృద్ధిని అడ్డుకున్నారని ఆరోపించారు.ఈ ఎన్నికల్లో ప్రజలు మార్పు కోరుకుంటున్నారని అన్నారు. త్వరలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడుతుందని, వికారాబాద్ నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ గెలుపొంది మళ్లీ మంత్రి అవుతారన్నారు. గతంలో వికారాబాద్ ఏంఎల్ఏగా, మంత్రిగా పని చేసిన ప్రసాద్‌కుమార్ ఈ ప్రాంతాన్ని ఎంతో అభివృద్ధి చేశారన్నారు. ప్రజాదరణ ఉన్న ప్రసాద్ కుమార్ అత్యధిక మేజార్టీతో గెలుపించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో రాఘవన్ నాయక్, శంకర్ నాయక్,బాబు నాయక్,పాండు నాయక్,అనిల్ నాయక్,రాము నాయక్,రవి నాయక్,శంకర్ నాయక్,అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆనంద్ రాకతోనే వికారాబాద్ అభివృద్ధి బాట

● ఎమ్మెల్యే,బీఆర్ఎస్ అభ్యర్థి డా.మెతుకు ఆనంద్ సతీమణీ డా.సబితా ఆనంద్ ● మర్పల్లిలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న డా.సబితా ఆనంద్



మర్పల్లి,మేజర్ న్యూస్ (నవంబర్ 26)ః వికారాబాద్ ఎమ్మెల్యేగా డా.మెతుకు ఆనంద్ గెలుపొంది న తర్వాతనే వికారాబాద్ అభివృద్ధి బాటలో పయనిస్తుందని ఎమ్మెల్యే,బీఆర్ఎస్ అభ్యర్థి డా.మెతుకు ఆనంద్ సతీమణీ డా.సబితా ఆనంద్ తెలిపారు. ఆదివారం ఆమె ఎన్నికల ప్రచారంలో భాగంగా మర్పల్లి మండల కేంద్రంలో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె ప్రతి ఇంటికి వెళ్లి కారు గుర్తుకు ఓటు వేసి ఆనంద్‌ను మరోసారి గెలిపించాలని కోరారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... వికారాబాద్ నియోజకవర్గ సమస్యలకు పరిష్కారం చూపే దిశగా, మన బాధలు అసెంబ్లీలో ప్రస్తావిస్తున్న డాక్టర్ మెతుకు ఆనంద్ ను మరోసారి దీవించాలన్నారు.బీఆర్ఎస్ హాయంలో వికారాబాద్ నియోజకవర్గం అభివృద్ధి చెందిందని ఆమె తెలిపారు.కావున ప్రతి ఓటర్ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మెతుకు ఆనంద్ నాయకత్వాన్ని బలపరుస్తూ మొదటి క్రమసంఖ్యలో ఉన్న కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న పైలెట్

● వినూత్న రీతిలో ప్రచారం చేస్తున్న రోహిత్ రెడ్డి



పెద్దేముల్,మేజర్‌న్యూస్(నవంబర్26)ఃపెద్దేముల్ మండలం మన్సాన్ పల్లి, దుగ్గాపూర్, చైతన్య నగర్, జనగాం గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం తాండూరు ఎమ్మెల్యే,బీఆర్ఎస్ అభ్యర్థి పైలెట్ రోహిత్ రెడ్డి గ్రామస్తుల ఆత్మీయ పలకరింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామస్తులందరూ ఓటు వేసి గెలిపిస్తామని ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి కి హామీ ఇచ్చారు. గ్రామంలో ఇంకా కొన్ని నెలకొని ఉన్న సమస్యల గురించి తెలుపగా వాటిని త్వరలో పూర్తి చేసే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. యూత్ తమ గ్రామ అభివృద్ధి కోసం కోరిన డిమాండ్లకు పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. 30వ తేదీ రోజు కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీ అందించాలని ఈ సందర్భంగా గ్రామస్తులను కోరారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రెసిడెంట్ కోహీర్ శ్రీనివాస్, సీనియర్ నాయకులు రమేష్, సర్పంచ్‌లు బల్వంత్ రెడ్డి,జనగాం ముకుంధ్ రెడ్డి మాన్యా నాయక్, పాషా, లలిత, ఎంపీటీసీ రవీందర్, ఉపసర్పంచ్‌లు బాలప్ప, బోయిని శ్రీనివాస్, కృష్ణయ్య, ప్రజలు యువకులు మహిళలు పాల్గొన్నారు.



# నాడు శ్రీరామ కాలనీ ఎట్లుండే-నేడు ఎట్లుంది

**-కష్టాల్లో కనబడని నేతలు నేడు మీ ముందుకు వస్తున్నారు -రేపు ఎన్నికలు అయ్యాక వీళ్ళు కనిపిస్తారా -ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ యువ నాయకులు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి**



జల్ పల్లి, మేజర్ న్యూస్ (నవంబర్26):జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీలో గతంలో ఎలాంటి పరిస్థితి ఉండేనో నేడు మంత్రి సబితమ్మ ఆధ్వర్యంలో ఎలా అభివృద్ధి చెందిందో శ్రీరామ కాలనీ ప్రజలు గ్రహించాలని బీఆర్ఎస్ యువ నాయకులు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి అన్నారు. జల్ పల్లి మున్సిపాలిటీ పరిధిలోని సబిత ఇంద్రారెడ్డి కాలనీ, శ్రీరామ కాలనీ లో ఆదివారం ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్ లో సబితా ఇంద్రారెడ్డి కి మద్దతుగా ఎన్నికల ప్రచారంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువ నాయకులు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి. ఎన్నికల ప్రచారంలో భాగంగా రాష్ట్ర నాయకులు కార్తీక్ రెడ్డి కి మహిళలు మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. పెద్ద ఎత్తున తరలి వచ్చిన ప్రజలను ఉద్దేశించి కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ.జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీలో మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఎన్నో నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేసిందని అన్నారు.నాడు వర్షాలు వస్తే శ్రీరామ కాలనీ పరిస్థితి ఎలా ఉండెనో గ్రహించాలని అన్నారు. కరోనాకాలంలో కనిపించని నేతలు కష్టాల్లో కనపడని నేతలు నేడు మీ ముందుకు వస్తున్నారని పేర్కొన్నారు. అప్పుడు రాణి నేతలు ఇప్పుడు మనకెందుకని అన్నారు.కాలనీలా సంక్షేమానికి కృషి చేసిన సబితా ఇంద్రారెడ్డికే మీ అందరి ఆశీర్వాదాలు ఇవ్వాలని కోరారు. ముఖ్యమంత్రి కెసిఆర్ అధికారంలోకి వచ్చిన వెంటనే 400 కే గ్యాస్ సిలిండర్ అందిస్తారని అన్నారు.2వేలు ఉన్న ఆసరా పెన్షన్లు 5వేలు. 4వేలు ఉన్న వికలాంగుల పెన్షన్ 6వేల వరకు పెంచబోతున్నట్లు తెలిపారు. మహిళలకు సౌభాగ్య లక్ష్మి పథకం ద్వారా 3వేలు అందిస్తామని, రైతు బీమా లాగా 93 లక్షల తెల్ల రేషన్ కార్డులకు బీమా సౌకర్యం కల్పిస్తామని అన్నారు. కల్లబొల్లి మాటలు చెప్పే బిజెపి,కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మొద్దని ఆయన హితవు పలికారు.మహేశ్వరంలో రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని ఆయన ధీమా వ్యక్తం చేశారు.శ్రీరామ కాలనీ ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి మంత్రి సబితమ్మను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జల్ పల్లి మున్సిపల్ బిఆర్ఎస్ కో ఆప్షన్ సభ్యులు సూర్ రెడ్డి కృష్ణారెడ్డి, మున్సిపల్ వర్కింగ్ ప్రెసిడెంట్ యంజల్ జనార్ధన్, దూడల శ్రీనివాస్ గౌడ్, యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ యంజల అర్జున్, మున్సిపల్ బీసీ సెల్ అధ్యక్షులు ఉస్కేమూరి నిరంజన్ నేత, బాలకృష్ణ, నాగభూషణంకౌన్సిలర్లు కె లక్ష్మీనారాయణ, పల్లపు శంకర్, గుండు నర్సింగ్ చెన్నం రాజేష్, మహిళలు, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఏం చేశావని ఓటేయాలి - అమ్ముడుపోయే పార్టీలకు ఓటెయ్యొద్దు

**అవినీతి ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలిశీలం తిరుపతిరెడ్డి**



రాజేంద్రనగర్, మేజర్ న్యూస్ ( నవంబర్ 26):రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఏం అభివృద్ధి చేశావని నీకు ఓటేయాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను బీజేపీ సీనియర్ నాయకులు శీలం తిరుపతిరెడ్డి ప్రశ్నించారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం రాష్ట్ర బీజేపీ ఎస్సీ మోర్చ సీనియర్ నాయకులుజోగి రవి ఆధ్వర్యంలో గగన్ పహాడ్ పరిసర బస్తీలలో కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి వివరిస్తూ..బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి తోకల శ్రీనివాస్ రెడ్డిని గెలిపించాలని బిజెపి సీనియర్ నాయకులు శీలం తిరుపతిరెడ్డి స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు.ఈ సందర్భంగా శీలం తిరుపతిరెడ్డి మాట్లాడుతూ...పదేళ్ల కాలంలో ఎమ్మెల్యే ఏం చేశారని ఓటు వేయాలో చెప్పాలన్నారు.అమ్ముడుపోయే పార్టీలకు ప్రజలు ఓటు వేయవద్దని సూచించారు.రాష్ట్రంలో భారాస, కాంగ్రెస్ పార్టీలు ఒకటేనని, కాంగ్రెస్ అభ్యర్థి గెలిచినా మళ్లీ భారాసలో చేరుతారన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చలేని భారాస ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు.భాజపా అభ్యర్థి తోకల శ్రీనివాస్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు.ప్రజలు భాజపా వైపు చూస్తున్నారని వివరించారు.భాజపా ఏం చెబుతుందో అదే చేస్తుందని,బీజేపీని గెలిపిస్తే అవినీతి రహిత పాలన అందిస్తామన్నారు.మోదీ పాలనా దక్షతతో దేశం అభివృద్ధి చెందుతోందన్నారు.పదేళ్లపాటు అధికారంలో ఉన్న భారాస ప్రజల సొమ్మును లూటీ చేసిందని వచ్చే ఎన్నికల్లో భాజపాకు ఓటు వేసి అవినీతి ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలన్నారు.రాష్ట్రంలో ప్రజా ధనమంతా కొందరి వద్దకే చేరిందని,పేదలు మరింత పేదరికంలోకి వెళ్లారని విమర్శించారు.ఉద్యోగాలు భర్తీచేయకపోవడం, పేదలకు ఇళ్లు నిర్మించకుండా పదేళ్లు పాలించారని,యువత మేల్కోవాలని పిలుపునిచ్చారు.కేసీఆర్ పాలనతో వెనుకబడిన తెలంగాణ పుంజుకోవాలంటే భాజపా నుంచి ముఖ్యమంత్రి రావాలన్నారు.ఈసారి బిజెపి అభ్యర్థి తోకల శ్రీనివాస్ రెడ్డికి అవకాశం ఇస్తే కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాజేంద్రనగర్ ను అభివృద్ధి చేస్తామన్నారు.బడుగు, బలహీన వర్గాల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించి వారి జీవితాలను అంధకారంలోకి నెట్టారన్నారు.ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్ సూరెడ్డి వినయ్ రెడ్డి, తల్లూరుశ్రీనివాస్, తలారి చిన్న,నందు,నాగేష్,కృష్ణ,సూరెడ్డి సాయి కృష్ణారెడ్డి,రాఘవేందర్,చరణ్,వినయ్ రెడ్డి,వెంకట్ రెడ్డి, రాములు,నరేందర్,జె.వినయ్, కిరణ్, రాఘవేందర్, భరత్,ఆనంద్,గణేష్, నిఖిల్, చింటూ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి మైనార్టీల పూర్తి మద్దతు

**-కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీంభరత్ గెలుపుకు కృషి -విద్యవేత్త నవాబ్ మహబూబ్ ఆలంఖాన్,టీపీసీసీ కార్యదర్శి ఉస్మాన్ మహమ్మద్ ఖాన్**



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబరు 26) ః కాంగ్రెస్ పార్టీకి మైనార్టీల పూర్తి మద్దతు ఉందని విద్యవేత్త నవాబ్ మహబూబ్ ఆలంఖాన్,టీపీసీసీ కార్యదర్శి ఉస్మాన్ మహమ్మద్ ఖాన్ అన్నారు. చేవెళ్ల మండల కేంద్రంలోని ఎస్ఏ గార్డెన్‌లో మైనార్టీల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వారు మాట్లాడుతూ.... కాంగ్రెస్ హయంలో మైనార్టీలకు 4శాతం రిజర్వేషన్లు కల్పించిందని, విద్య, ఉపాధి రంగాల్లో మైనార్టీలు అభివృద్ధి చెందారని తెలిపారు. మైనార్టీలకు 12శాతం రిజర్వేషన్లు కల్పిస్తామన్న సీఎం కేసీఆర్ మైనార్టీలను మోసం చేశారని మండిపడ్డారు. ఈఎన్నికల్లో మైనార్టీలు బీఆర్ఎస్ పార్టీకి బుద్ధి చెప్పాలన్నారు. తెలంగాణలో మైనార్టీలు కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నారని చెప్పారు. చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పామెన భీం భరత్ గెలుపుకు కృషి చేస్తామని తెలిపారు. అనంతరం అభ్యర్థి మాట్లాడుతూ.... మైనార్టీలంతా ఐక్యమత్యంగా ఉండి కాంగ్రెస్ గెలుపుకు కృషి చేయాలని, కాంగ్రెస్ హయంలోనే మైనార్టీలకు న్యాయం జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మైనార్టీలకు ప్రకటించిన హామీలను నేరవేరుస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ సున్నపు వసంతం, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి, చేవెళ్ల, ముడిమ్యాల సహకార సంఘం చైర్మెన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి, డీసీసీ మాజీ అధ్యక్షులు వెంకటస్వామి, జిల్లా ఉపాధ్యక్షులు ఆగిరెడ్డి, సీనియర్ నాయకులు షాబాద్ దర్శన్, పాండుయాదవ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జూకన్నగారి శ్రీకాంత్‌రెడ్డి,మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఆశ్వక్ అలీ, డీసీసీ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు హనిప్, చేవెళ్ల నియోజకవర్గం మైనార్టీ అధ్యక్షులు సమియోద్దీన్, చేవెళ్ల నియోజకవర్గం మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మహ్మద్ చాన్‌పాషా, చేవెళ్ల మండల మైనార్టీ అధ్యక్షులు వాజిద్, మండల ఉపాధ్యక్షులు రఫీక్ తదితరులు ఉన్నారు.

## కసిరెడ్డి గెలుపే లక్ష్యంతో కాంగ్రెస్ శ్రేణులన్ని కృషి చేస్తున్నాయి

**- మాడ్గుల మండల కోఆప్షన్ సభ్యులు తుమ్మ జోజిరెడ్డి**



మాడ్గుల, మేజర్‌న్యూస్ (నవంబర్ 26): కల్వకుర్తిలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి గెలుపే లక్ష్యంగా నియోజకవర్గంలోని కాంగ్రెస్ శ్రేణులంతా ముమ్మరంగా కృషిచేస్తున్నట్లు మాడ్గుల మండల కోఆప్షన్ సభ్యులు తుమ్మ జోజిరెడ్డి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అమలుచేసే 6గ్యారెంటీలతో పాటు కాంగ్రెస్ ఎన్నికల మెనిఫెస్టోలో పొందుపర్చిన సంక్షేమ పథకాల గురించి ఇప్పటికే నియోజకవర్గంలోని గ్రామ గ్రామానా ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరించడం జరుగుతున్నదని, ఏ గ్రామానికి వెళ్ళినా ప్రజలంతా తెలంగాణలో మార్పు కోరుకుంటున్నట్లు జోజిరెడ్డి వివరించారు. ఈ మేరకు ఆదివారం మాడ్గుల మాజీ ఎంపిపి దుగ్గింపూడి జోజిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు కాసు ఆరోగ్యరెడ్డిలతో కలిసి మాడ్గుల మండలంలోని వివిధ గ్రామాలకు చెంది హైద్రాబాద్‌తో పాటు తుర్కయంజాల్ పరిసర ప్రాంతాల్లో నివాసాలుంటున్న ఉద్యోగులు, వ్యాపారస్తులు, యువకులను ఈ ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటువేసి కసిరెడ్డి నారాయణరెడ్డిని గెలిపించాలని కోరడం జరిగిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల నుండి లభిస్తున్న ఆధరాభిమానాలను చూస్తే కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి భారీ మెజార్టీతో ఘన విజయం సాధించడం ఖాయమని జోజిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల యువకులు, నాయకులు పాల్గొన్నట్లు మండల కోఆప్షన్ సభ్యులు తెలిపారు.

## తెలంగాణ ప్రజలంతా కుటుంబ పాలనకు చరమగీతం పాడాలి

**★తెలంగాణ ప్రజలకు మోసం చేసిన బిఆర్ఎస్ పార్టీ బుద్ధి చెప్పాలి**

**:బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి అందే బాబయ్య**



కొత్తూరు, మేజర్‌న్యూస్ (నవంబర్ 26): అమరుల త్యాగాలతో సిద్ధించిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని భ్రష్ట పట్టించిన బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించాలని షాద్‌నగర్ అసెంబ్లీ బిజెపి అభ్యర్థి అందే బాబయ్య అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం బిజెపి మున్సిపల్ అధ్యక్షుడు ఎర్రవెల్లి నాగరాజ్‌చారి ఆధ్వర్యంలో కొత్తూరు మండలంలో వివిధ గ్రామాలలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అందె బాబయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి తొమ్మిదిన్నరేండ్లు సంవత్సరాలు గడుస్తున్నా అభివృద్ధిలో మాత్రం తెలంగాణ శూన్యం అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబ మేలుకే ప్రాధాన్యతనిస్తూ ప్రజా సంక్షేమాన్ని పట్టించుకోవడం లేదని విమర్శించారు. ప్రజలకిచ్చిన హామీలను విస్మరించి నియంత పాలన సాగిస్తున్న బిఆర్ఎస్‌ను గద్దె దింపాల్సిన సమయం ఆసన్నమైందని బాబయ్య పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం అన్నివర్గాల అభ్యున్నతికి సంక్షేమ పథకాలు అమలుచేస్తూ కోట్ల రూపాయలనిధులు మంజూరు చేస్తూ అభివృద్ధిలో ప్రపంచ దేశాలలో భారతదేశం అగ్రగామిగా నిలిపిందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా బిజెపి ఒక్క అవకాశం ఇస్తే బంగారు తెలంగాణగా అభివృద్ధి చేసిచూపుతామని ఆయన భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు అమడాపురం నర్సింహ్మాగౌడ్, గణేష్, రణధీర్ గౌడ్, పి.శేఖర్‌గౌడ్, వేణుగోపాలచారి, పెంటనోళ్ల రవికుమార్, అరవింద్ మిర్జా, రామకృష్ణ, ఎలగ మోని రవి తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ నుండి బీజేపీలో చేరిక



కందుకూరు, మేజర్‌న్యూస్ (నవంబర్ 26): కందుకూరు మండలం నేదునూరు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు సాటు మైసయ్య యాదవ్, కార్యకర్తలు, నాయకులు బీజేపీలో చేరారు. ఆదివారం మహేశ్వరం నియోజకవర్గం నియోజకవర్గం అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ సమక్షంలో బీజేపీలో చేరారు. పార్టీలో చేరిన వారికి కాషాయ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్తలు మాల్దేవి సత్యనారాయణ, బిక్షపతి, నారమోని యాదయ్య, పుల్లయ్య,అంజయ్య, నంది స్వామిలు ఉన్నారు. కార్యక్రమంలో ఇంద్రకంటి రవిందర్ గౌడ్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ని జిమ్మిక్కులు చేసినా..కాంగ్రెస్ గెలుపును ఎవరూ ఆపలేరు

- కేసీఆర్‌ను ఎదుర్కొనే ధీటైన నాయకుడు రేవంత్‌రెడ్డి
- టీపీసీసీ ఉపాధ్యక్షుడు డాక్టర్ మల్లురవి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న టీపీసీసీ ఉపాధ్యక్షుడు డాక్టర్ మల్లురవి

కొడంగల్ రూరల్, మేజర్ న్యూస్ (నవంబరు 26): ఎన్ని జిమ్మిక్కులు చేసినా ఈ సారి ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ఓటమి ఖాయమని, వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వ మేనని కాంగ్రెస్ సీనియర్ నేత, టీపీసీసీ ఉపాధ్యక్షుడు డాక్టర్ మల్లురవి అన్నారు. ఆదివారం కొడంగల్‌లో టీపీసీసీ అధ్యక్షుడు, కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రేవంత్‌రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డారు. తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్‌ను ధీటుగా ఎదుర్కొనే నాయకుడు రేవంత్‌రెడ్డి అని భావించిన ఏఐసీసీ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ టీపీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించారని తెలిపారు. రాష్ట్రంలో పోలీసుల అండతోనే బీఆర్ఎస్ పాలన కొనసాగుతుందని, పోలీసులు లేనిది ఎమ్మెల్యేలు ఎక్కడికి వెళ్లలేని పరిస్థితి నెలకొందన్నారు. బీఆర్ఎస్ పార్టీ విధానాలు నచ్చకపోవడంతో నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్నారన్నారు. ఈ నెల 30న జరిగే పోలింగ్‌లో చేయి గుర్తుపై ఓటేసి కాంగ్రెస్‌ను భారీ మెజారిటితో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ప్రకటించిన 6 గ్యారంటి పథకాలపై మొదటి సంతకం చేయడం జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రేవంత్‌రెడ్డిని కొడంగల్, కామారెడ్డిలో భారీ మెజారిటితో గెలిపించే బాధ్యత పార్టీ కార్యకర్తలపై ఉందన్నారు. అదే విధంగా పార్టీ అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలోని వర్కింగ్ జర్నలిస్టులందరికి ఇళ్ల స్థలాలతో పాటు ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు అందిస్తామన్నారు. అనంతరం కొడంగల్ మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి మాట్లాడుతూ రాజకీయం అనే చదరంగంలో రేవంత్‌రెడ్డి గెలుపుకు కార్యకర్తలు కలిసికట్టుగా పని చేయాలని సూచించారు. నియోజకవర్గంలోని ఏ గ్రామానికి, తండాకు వెళ్లినా ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు. సోమవారం కోస్గిలో జరిగే కాంగ్రెస్ విజయభేరి బహిరంగ సభకు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ హాజరు కానున్నట్లు తెలిపారు. కొడంగల్ నియోజకవర్గంలోని కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు, రేవంత్‌రెడ్డి అభిమానులు, ప్రజలు అధిక సంఖ్యలో తరలి వచ్చి సభను జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో రేవంత్‌రెడ్డి సోదరుడు కృష్ణారెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్, పట్టణ అధ్యక్షుడు నయీం, కౌన్సిలర్ శంకర్‌నాయక్, బస్వరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనులమంతా ఏకమవుదాం బీఆర్ఎస్‌ను బలపరుద్దాం

- పైలట్ రోహిత్ రెడ్డిని గెలిపిద్దాం కారు గుర్తుకు ఓటు వేద్దాం
- ఇల్లు లేని పేదలకు ప్రభుత్వ ఆర్థిక సహాయం
- పైలెట్ రోహిత్ రెడ్డి తండ్రి విఠల్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ విఠల్ నాయక్



తాండూర్ రూరల్, మేజర్‌న్యూస్(నవంబర్26)ః గిరిజన తండాలను అభివృద్ధి చేసే దిశగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చర్యలు తీసుకోవడంతోనే గిరిజన తండాల ను ప్రత్యేక పంచాయతీలుగా మార్చారని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పైలెట్ రోహిత్ రెడ్డి తండ్రి విఠల్ రెడ్డి ,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విఠల్ నాయక్ తెలిపారు. తాండూరు మండలం ఓగిపూర్ గ్రామంలో ఎన్నికల ప్రచార కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... పరిహాక ప్రాంతా లలో జీవనోపాధి కొనసాగిస్తూ గత 30 ఏళ్లుగా జీవిస్తున్న వలస గిరిజనులకు తాండూర్ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి అండగా గిరిజనులకు హామీ ఇచ్చారు. గిరిజనులకు 6 శాతం ఉన్న రిజర్వేషన్లను 10 శాతం మేరకు పెంచేందుకు ఎమ్మె ల్యే రోహిత్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తారని తెలిపారు. మారుమూల గిరిజన తండాలను సైతం ప్రత్యేక గ్రామపంచాయతీలుగా మార్చేందుకు ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారన్నారు. ప్రతి గిరిజన తండాలలో సేవాలా ల్ మహరాజు విగ్రహాలను ఏర్పాటు చేసి గిరిజనుల ఆరాధ్య దైవమైన భవాని మాత మరియమ్మల దేవాలయాలు నిర్మించేందుకు కృషి చేస్తామన్నారు. గిరిజన తండా వాసులకు సొంత ఇల్లు నిర్మించుకునేందుకు ప్రభుత్వం ద్వారా స్థలాన్ని సైతం ఇప్పించడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి గెలుపొందిన మరో రెండు మాసాలాలో తాండూర్ నియోజకవర్గంలో గిరిజన భవనం ఏర్పాటు చేసేందుకు నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, హేమంత్ కుమార్, ఈశ్వర్, సురేష్, చంద్రకాంత్, ప్రేమ్ కుమార్, రమేష్ ,వినోద్ తదితరులు ఉన్నారు.

## భారీ మెజారిటీతో పైలట్‌ను గెలిపించుకుందాం

- కాంగ్రెసోళ్ల మాటలు నమ్మొద్దు
- బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాజు



ఒగ్లాపూర్ గ్రామంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించిన నాయకులు.

కోటపల్లి, మేజర్ న్యూస్ (నవంబర్ 26): పనిచేసే నాయకునికే పట్టం కట్టాలని ఒగ్లాపూర్ సీనియర్ నాయకులు రాజు, నరేందర్ రెడ్డి, రాములు లు అన్నారు. ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఓగులాపూర్ గ్రామంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించి బిఆర్ఎస్ పార్టీ అమలుపరిస్తున్న మేనిఫెస్టోను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో కొంటూ పట్టిన అభివృద్ధిని కొట్లాడి తెచ్చుకున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని 9 ఏళ్ల కాలంలో సంక్షేమం, అభివృద్ధిని చేసుకోవడం జరిగిందన్నారు. నేడు ఏ గ్రామానికి వెళ్లిన స్వచ్ఛత కనిపిస్తుందని అందుకు కేసిఆర్ సర్కారు పారిశుద్ధ్యం, ఇంటింటికి మంచినీరు, పండగలు వస్తే ప్రోత్సాహకాలు, రైతుల ను అభివృద్ధి పరిచేందుకు రైతుబంధు, రైతు బీమాతో పాటు పంటల్లో దిగుబడి సాధించేందుకు రైతు వేదికలు ఏర్పాటు చేసి రైతులకు సలహాలు సూచనలు ఇచ్చేందుకు ఓ అధికారిని నియమించడం జరిగిందన్నారు. ఇలాంటి అవకాశం రైతులకు గతంలో ఏ ప్రభుత్వం చేయలేదని కేవలం టిఆర్ఎస్ ప్రభుత్వమే చేసిందని గుర్తు చేశారు. సామాన్యులను మొదలుకొని రైతులను అభివృద్ధి చేసిన ఘనత కేసిఆర్ సర్కార్కే దక్కిందని అన్నారు. ఎన్నికల సమయంలో ఎవరు ఎన్ని అబద్ధాలు చెప్పినా నమ్మొద్దని అభివృద్ధిపరిచే టిఆర్ఎస్ పార్టీ నే గెలిపించుకునేందుకు కారు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రంను

# అప్పుల తెలంగాణ జేసిండు

★ మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్



రోడ్డు షోలో మాట్లాడుతున్న వజ్రేష్ యాదవ్

కీసర, మేజర్ న్యూస్ (నవంబర్ 26)ః

పోరాడి సాధించుకున్న తెలంగాణ ధనిక రాష్ట్రంగా ఉండే దానికాస్త అప్పుల రాష్ట్రంగా మార్చిన ఘనత బీఆర్ఎస్ కే దక్కుతుందని మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ ఆరోపించారు. ఆదివారం దమ్మాయిగూడ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అద్వర్యంలో రాష్ట్ర సీనియర్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్‌తో బండ్లగూడలో ఏర్పాటు చేసుకున్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యమం, ఆత్మబలిదానాలతో సాదిస్తున్న తెలంగాణ నేడు కుటుంబ పాలనతో నడుస్తుందన్నారు. మిగులు బడ్జెట్‌తో ఉన్న తెలంగాణ రాష్ట్రం నేడు కేసీఆర్ ప్రభుత్వం చేసిన వేల కోట్ల దోపిడీలకు అప్పుల ఊబిలో కూడుకుపోయిందన్నారు. ఎన్నో హమిలు ఇచ్చి ఒక్కటి కూడా నిలబెట్టుకోలేక పోయిందని విమర్శించారు.

మార్పు కోసం ప్రజలందరూ ఒక్క అవకాశం కాంగ్రెస్ పార్టీకి ఇచ్చేందుకు తనకు హస్తం గుర్తుకు ఓటు వేయాలని కోరారు.

# కాంగ్రెస్ పార్టీ గడ్డం ప్రసాద్‌కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

- కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలు అమలు
- అఖిల భారత గిరిజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాఘవన్ నాయక్



వికారాబాద్,మేజర్‌న్యూస్(నవంబర్26)ఃఅసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం ప్రసాద్ కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అఖిల భారత గిరిజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాఘవన్ నాయక్ తెలిపారు.ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ......బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో రాష్ట్రం గత 10 ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలను పక్కగా అమలు చేస్తుందన్నారు. అంతేకాకుండా తాండలను కూడా మరింత అభివృద్ధి చేస్తారని తెలిపారు. రైతులకు ఏకకాలంలో రుణామాఫీ చేస్తామని ఆయన అన్నారు.అదే విధంగా ప్రతి మహిళ ఆర్టీసీ బస్సులో ఉచితంగా ప్రయణించవచ్చునని తెలిపారు.మహిళలకు రూ.500లకే గ్యాస్ సిలిండర్ అందజేస్తామన్నారు.అదే విధంగా రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా రూ.10లక్షల వైద్యం అందించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. మహాలక్ష్మీ పథకం ద్వారా మహిళలకు ప్రతి నెల రూ.2500 అందజేయనున్నట్లు తెలిపారు.అదే విధంగా అర్హులందరికి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని ఆయన అన్నారు.వృద్దులకు రూ.వేల పించన్ అందజేయనున్నట్లు తెలిపారు. అంతేకాకుండా మరెన్నో సంక్షేమ పథకాల ద్వారా రాష్ట్ర ప్రజల అభ్యున్నతికి కృషి చేయనున్న ట్లు తెలిపారు.కావున ప్రతి ఒక్కరూ చేతి గుర్తుకు ఓటు వేసి వికారాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం ప్రసాద్ కుమార్ భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## కాంగ్రెస్ విజయభేరి సభను జయప్రదం చేయాలి

- నేడు కోస్గికి ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ రాక
- కాంగ్రెస్ పార్టీ కొడంగల్ నియోజకవర్గ ఇంచార్జి తిరుపతిరెడ్డి



కొడంగల్ రూరల్, మేజర్ న్యూస్, (నవంబరు 26): కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని కోస్గిలో సోమవారం మధ్యాహ్నం 2 గంటలకు జరిగే కాంగ్రెస్ విజయభేరి సభను జయప్రదం చేయాలని కాంగ్రెస్ కొడంగల్ నియోజకవర్గ ఇంచార్జి తిరుపతిరెడ్డి పిలుపుని చ్చారు. కోస్గిలో జరిగే బహిరంగ సభకు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంకగాంధీ తదితరులు హాజరు కానున్నట్లు తెలిపారు. టీపీసీసీ అధ్యక్షుడు, కాంగ్రెస్ కొడంగల్ ఎమ్మె ల్యే అభ్యర్థి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు కొడంగల్ నియోజకవర్గంలోని ప్రతీ పల్లె, పట్టణం, తండాల నుంచి పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజలు, ఇందిరమ్మ అభిమానులు అధిక సంఖ్యలో తరలి రావాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారంటిలతో కేసీఆర్‌కు ఓటమి భయం పట్టుకుందన్నారు. ప్రజల సంపద ప్రజలకు పంచాలన్నదే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని, అధికారంలోకి రాగానే 6 గ్యారంటిలను అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో ఏర్పాటు చేసిన పవర్ ప్లాంట్‌లతో ఉత్పత్తి అవుతున్న కరెంట్‌తో నేడు కొరత లేదన్నారు. కరెంట్ అనేది కాంగ్రెస్ పార్టీ పేటెంట్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ మోసపూరిత హామీలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని, వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, ఇందిరమ్మ రాజ్యంలో అన్నీ వర్గాలకు న్యాయం జరుగుతుందని తెలిపారు.

# ఎమ్మెల్యే ఆనంద్ 20 వేల మెజార్టీతో గెలవడం కాయం

★ మండల బి.ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అప్సర్ షరీఫ్



వికారాబాద్ రూరల్, మేజర్‌న్యూస్ (నవంబర్ 26)ః వికారాబాద్ నియోజక వర్గం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మెతుకు ఆనంద్ 20 వేల మెజార్టీ తో గెలవడం ఖాయమని మండల బి.ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అప్సర్ షరీఫ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన విలేకరుల తో మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం సంక్షేమ పథకాలు నచ్చి ప్రజలు బిఆర్ ఎస్ పార్టీ మళ్లీ మరోసారి సీఎం కేసీఆర్ కావడం ఖాయమన్నరు తెలంగాణ ప్రభుత్వంలో ఉన్న సంక్షేమ పథకాలు దేశం లో ఎక్కడా లేవన్నారు ఎక్కడ చూచిన ప్రజలు బి.ఆర్ ఎస్ పార్టీ వైపు బ్రహ్మరథం కడుతున్నారని అన్నరు. ఎన్ని ఏమైనా రాష్ట్రంలో సీఎం కేసీఆర్ వికారాబాద్ నియో జకవర్గంలో ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ గెలవడం ఖాయం అన్నారు.

# సీఎం కేసీఆర్ రెండు సార్లు ప్రజలను మోసం చేశాడు

- కేసీఆర్‌కు బుద్ధిచెప్పే సమయం ఆసన్నమైంది
- బీఆర్ఎస్ నాయకుల మాయ మాటలు విని మోసపోకండి
- మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి ప్రసాద్‌కుమార్

వికారాబాద్ రూరల్,మేజర్‌న్యూస్ (నవంబర్ 26)ః కెసిఆర్ తెలంగాణ అభివృద్ధి చేస్తాడని రెండుసార్లు అవకాశం ఇస్తే మన చెవులలో పూలు పెట్టి అందరినీ మోసం చేశాడని మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. ఆదివారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని మద్గులచిట్టెంపల్లి, శివారెడ్డి పెట్, ఎన్నెపల్లి లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ ప్రజల 60 ఏళ్ల కల సహకారమైన తర్వాత తెలంగాణ ప్రజలు కెసిఆర్‌కు తెలంగాణ అభివృద్ధి చేస్తాడని అవకాశం ఇస్తే అందరి చెవులలో పూలు పెట్టి మోసం చేశాడన్నారు. కెసిఆర్ వికారాబాద్‌కు



సమావేశంలో పాల్గొన్న ప్రజలు

ఇప్పటివరకు మూడుసార్లు వచ్చాడని, వచ్చిన ప్రతిసారి చెప్పిన అబద్ధాలే మళ్లీ చెప్పి ప్రజలను మోసం చేస్తున్నాడని అన్నారు. ఉచిత కరెంటు ఇచ్చింది కరెంటు బిల్లులు మాఫీ చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమే అని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మూడు గంటల కరెంటు మాత్రమే ఇస్తుందని అబద్ధాలు చెబుతున్న కెసిఆర్‌ది నోరా మోరా అని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పవనాలు వీస్తున్నాయని, ప్రజలు రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రిగా కోరుకుంటున్నారని ఇక బి ఆర్ ఎస్ ఖతం అని అన్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన వెంటనే 6 గ్యారెంటీ పథకాలపై తొలి సంతకం చేస్తాడని అన్నారు. మోసపూరితమైన మాటలు చెప్తూ పేదల జీవితాలను చీకట్లోకి నెట్టిన కెసిఆర్ ను గద్దె దించి పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపే కాంగ్రెస్ పార్టీ చెయ్యి గుర్తుకి ఓటు వేసి అధిక మెజారిటీతో తనను గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ మంజుల, పట్టణ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, చిట్టంపల్లి కాంగ్రెస్ నాయకులు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## కన్హాశాంతి వనాన్ని సందర్శించిన ప్రధాని

### శాంతివనం నిర్వాహణలో దాజీ కృషిని అభినందించిన ప్రధాని



నందిగామ, మేజర్‌న్యూస్ (నవంబర్ 26): నందిగామ మండల పరిధిలోని కన్హాశాంతివనాన్ని ఆదివారం భారత ప్రధాని నరేంద్రమోది సందర్శించారు. ఈ సందర్భంగా ధ్యానకేంద్రానికి దేశంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చే అభ్యాసకులు, శాంతివనం నిర్వాహణ తీరు గురించి ప్రధాని అడిగి తెలుసుకొని నిర్వాహకులు దాజీని ప్రధాని అభినందించారు. అనంతరం ప్రధాని నరేంద్రమోది మాట్లాడుతూ రామచంద్రమిషన్ ద్వారా శాంతివనాన్ని ఏర్పాటుచేసి ధ్యానం, ఆధ్యాత్మికత పెంపుకు కృషిచేస్తున్న దాజీ అభినంధనీయులన్నారు. అనంతరం దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన 40వేల మందికి పైగా అభ్యాసకులు, శాంతివనం ఉద్యోగులతో కలిసి ఆయన కొద్దిసేపు ధ్యానం చేశారు. ఈ కార్యక్రమంలో కన్హాశాంతి వనం ఉద్యోగులు, సిబ్బందితో పాటు దేశంలోని వివిధ ప్రాంతాల అభ్యాసకులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ 6 గ్యారంటీలపై మైనారిటీ నాయకుల ప్రచారం



కొడంగల్ రూరల్, మేజర్ న్యూస్, (నవంబరు 26): కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారంటి పథకాలపై పార్టీ మైనారిటీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆదివారం కొడంగల్ పట్టణంలోని పలు వార్డుల్లో ఇంటింటి ప్రచారంతో 6 గ్యారంటి పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 30న జరిగే పోలింగ్‌లో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రేవంత్ రెడ్డిని భారీ మెజారిటితో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్‌తోనే అన్నీ వర్గాల ప్రజల కు న్యాయం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆసిఫ్ ఖాన్, ఎస్ఎం.గౌసన్, అబ్దుల్లా, సలీం, వాహేద్, రహీం తదితరులు పాల్గొన్నారు.

## నేడు చేవెళ్లకు సీఎం కేసీఆర్ రాక

### -ప్రజాఆశీర్వాధ సభను విజయవంతం చేయాలి....
### -ఎమ్మెల్యే కాలె యాదయ్య....



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 26) ఃనేడు చేవెళ్లలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజా ఆశీర్వాధ సభను విజయవంతం చేయాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య తెలిపారు. చేవెళ్ల పట్టణకేంద్రం లోని ఫరా ఇంజనీరింగ్ కళాశాలలో ఆదివారం ప్రజాఆశీర్వాద సభ ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. గత ఎన్నికల్లో చేవెళ్ల ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చిన ముఖ్యమంత్రి కేసీఆర్ మరోసారి చేవెళ్ల ప్రజలకు వరాలు ప్రకటించేందుకు నేడు చేవెళ్లకు వస్తున్నారని, 111జీవో ఎత్తివేస్తామని గత ఎన్నికల్లో ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారని, మరోసారి ప్రజలు ఆయనను ఆశీర్వాదించి 3వ సారి ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. సీఎం కేసీఆర్ మధ్యాహ్నం 2గంటలకు సభ ప్రాంగణానికి చేరుకుంటారని, నియోజకవర్గంలోని అన్ని మండలాల బీఆర్ఎస్‌నాయకులు, యువకులు, కార్యకర్తలు, అభిమానులు, సర్పంచులు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు పెద్ద ఎత్తున్న పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## వజ్రేష్‌యాదవ్‌ను గెలిపించాలని కోరుతూ

### మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వినోద్‌కుమార్ విస్తృత ప్రచారం



చౌదరిగూడలో కరపత్రాలను పంపిణీ చేస్తూ ఓటును అభ్యర్థిస్తున్న మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కేశపావుల వినోద్‌కుమార్

ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(నవంబర్, 26): మేడ్చల్ కాంగ్రెస్ అభ్యర్థి తోటకూర వజ్రేష్‌యాదవ్‌ను గెలిపించాలని కోరుతూ చౌదరిగూడలో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కేశపావుల వినోద్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ఆదివారం విస్తృత ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే చేపట్టబోయే సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరించారు. ఈ సందర్భంగా వినోద్ మాట్లాడుతూ రెండు పర్యాయాలు అనేక హామీలు ఇచ్చి మరిచిన బీఆర్ఎస్ మూడోసారి అబద్ధపు హామీలతో ప్రజలను మభ్యపెడుతున్నారని, రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని, అభివృద్ధి, సంక్షేమానికి పాటుపడే కాంగ్రెస్‌ను ఆదరించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వంశీ, కార్తీక్, తరుణ్, సతీష్, అరవింద్, ఎం.సాయి. కార్తీక్, పవన్, రోహిత్, సాయి, మనోజ్ ఉన్నారు.

## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

- అంబేద్కర్ కృషి ఫలితమే రాజ్యాంగ ఆవిర్భావం
- ఏసిఎఫ్ ఫౌండర్ తుప్పలి అశోక్ కుమార్



కుల్కచర్లలో అంబేద్కర్ విగ్రహనికి నివాళులర్పిస్తున్న నాయకులు.

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (నవంబర్ 26)ఃభారత రాజ్యాంగాన్ని రూపొందించడంలో అంబేద్కర్ పాత్ర కీలకమని అంబేద్కర్ సంఘాల రాష్ట్ర నాయకులు అంబేద్కర్ చేయూత ఫౌండేషన్ వ్యవస్థాపకులు తుప్పలి అశోక్ కుమార్ అన్నారు. భారత రాజ్యాంగం దినోత్సవం సందర్భంగా ఆదివారం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అశోక్ కుమార్ మాట్లాడుతూ.. ప్రతి పౌరునికి స్వతంత్ర భారత దేశంలో జీవించడానికి సమాన హక్కులు రాజ్యాంగం ద్వారా కల్పించింది అంబేద్కర్ అని అన్నారు. యువత రాజ్యాంగంపై అవగాహన పెంపొందించుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం మండల అధ్యక్షులు కృష్ణయ్య గౌడ్, చాపల గూడెం సర్పంచ్ లక్ష్మణ్, మైనార్టీ నాయకుడు రుక్మదిన్, కాంగారి బాలు గౌడ్, అంజీలయ్య, నారాయణ, దళిత సంఘాల నాయకులు చుక్కయ్య, వెంకట్ రాములు, పి గోపాల్, నర్సింలు, బాబు, బిచ్చయ్య, దండు వెంకట్, బి సత్తయ్య, బైండ్ల ఎల్లయ్య, మహేష్, జానీ, శ్రీకాంత్, చందు, రవి, బాలకృష్ణ, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల విధులు నిర్వహించే ప్రభుత్వ ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకోవాలి

### ★ జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (నవం బర్26)ః ఎన్నికల విధినిర్వహణలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులు అందరూ పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకో వాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.సాధారణ శాసనసభ ఎన్నికలలో భాగంగా వికారాబాద్ జిల్లాలో పిఓ లు, ఏపీఓలు, ఓపిఓల రెండవ ర్యాండమైజేషన్‌లో ఎన్నికల విధులకు కేటాయించబడిన ఉద్యోగులు అందరూ పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు సంబంధిత రిటర్నింగ్ అధికారులను సంప్రదించి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఇట్టి అవకాశాన్ని ఈనెల 29 వరకు వినియోగించుకోవాలని సూచించారు.

## యువకుల ప్రచారంతో కారు జోరు

### శ్రీరామ కాలనీలో సబితమ్మకు మద్దతుగా ఇంటింటి ప్రచారం



జల్ పల్లి,మేజర్ న్యూస్ (నవంబర్26):యువకుల ప్రచారంతో కారు జోరు ఊపందుకున్నది. ఆదివారం నాడు ఎన్నికల ప్రచారంలో భాగంగా గుండు నర్సింగ్ ఆధ్వర్యంలో మంత్రి సబితా ఇంద్రారెడ్డికి మద్దతుగా యువకులు పెద్ద ఎత్తున ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ. మహేశ్వరం నియోజకవర్గంలో మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఎన్నో అభివృద్ధి పనులు చేశారని అన్నారు. శ్రీరామ కాలనీ యువకులు మంత్రి సబితమ్మకి తమ మద్దతు తెలుపుతామని అన్నారు. బిజెపి కాంగ్రెస్ నాయకుల ప్రలోభాలకు లొంగబోమని మంత్రి సబితమ్మ వెంటే ఉంటామని,ప్రతి యువకుడు బిఆర్ఎస్‌కు ఓటు వేసి సబితమ్మను భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో సాయి వర్ధన్, సచిన్, శేషు, హనుమంతు, పవన్, వెంకట్ రాములు, సిద్దు, ఉదయ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కోసం కాంగ్రెస్‌ను ఆదరించండి

- బుయ్యని మనోహర్ రెడ్డి గెలిపించండి
- చేతి గుర్తుకు ఓటు వేద్దాం.... కాంగ్రెస్‌ను గెలిపిద్దాం
- అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీ పథకాలు అందిస్తాం
- తాండూరు మండల పార్టీ అధ్యక్షులు జెనే నాగప్ప





తాండూర్ రూరల్, మేజర్ న్యూస్ (నవంబర్26): తాండూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకోవాలంటే కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని తాండూరు మండల పార్టీ అధ్యక్షులు జెన్నే నాగప్ప తెలిపారు. ఆదివారం తాండూరు మండల పరిధిలోని గౌతపూర్ గ్రామంలో ఆయన పార్టీ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామని ఓటర్లకు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... ప్రాజెక్టుల పేరుతో, రోడ్ల విస్తరణ పేరుతో, ఇసుక దందా, మట్టి మాఫియా, కమిషన్ల దందాలతో వేల కోట్లకు బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు అక్రమ సంపాదనకు పాల్పడ్డారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను అమలుచేసి చూపి స్తానని భరోసా ఇచ్చారు. అనంతరం వృద్ధులకు, మహిళలకు, యువతీ, యువకులకు ఆరు గ్యారెంటీ పథకాల కార్డులను అందజేసి, చేతి గుర్తుకు ఓటేయాలని బుయ్యని మనోహర్ రెడ్డి ని గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ మళ్లీ మోసపు వాగ్దానాలతో అధికారంలోకి రావాలని రక రకాలుగా కుట్రలు పన్నుతున్నారని తెలిపారు. అమలు కానీ వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కేసీఆర్ ప్రభుత్వం పథకాలను అమలుచేయలేదన్నారు. వేల కోట్ల విలువైన ప్రభుత్వ భూములను అమ్ముకొన్న కేసీఆర్ మళ్లీ అధికారం లోకి వస్తే ఇప్పుడిచ్చిన వాగ్దానాలు దళితబంధు, డబుల్ బెడ్ రూములు, బిసి బందు, గృహాలక్ష్మి, రుణ మాఫీ, దళితుడు సీఎం మాదిరి గానే అవుతుందని తెలిపారు. బీఆర్ఎస్ పథకాలన్నీ వారి నా యకులకే అమలు జరిగాయని, అర్హులైన నిరుపేదలకు ఏ ఒ క్కటి కూడా వర్తించలేదని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రాన్ని సోనియాగాంధీ ఇచ్చిందని, కాంగ్రెస్‌తోనే తెలంగాణలో సుభి క్షంగా ఉంటుందని, అక్రమ సంపాదనలేని పాలన అందించేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బు య్యని అవినాష్ రెడ్డి, పటేల్ రామచంద్రారెడ్డి, రాస్నం మల్ రెడ్డి, వెంకటేష్, ప్రసాద్, కొంపల్లి శ్రీనివాస్, మల్లేశం, రాస్నం వెంకటరెడ్డి, జన్నే రాములు, శ్రీనివాస్, బి.శ్రీనివాస్, పాల్గొన్నారు.

# కారుకు ఓటేద్దాం.. ఆనంద్‌ను గెలిపిద్దాం...

★ వికారాబాద్ మున్సిపల్ పరిధిలో

ఎమ్మెల్యే ఆనంద్ ఎన్నికల ప్రచారం







వికారాబాద్ రూరల్,మేజర్ న్యూస్ (నవంబర్ 26): కారుకు ఓటు వేసి గెలిపిస్తే పేద కుటుంబాల మహిళలకు జీవనభృతిగా నెల నెల రూ. 3000 తీసుకుందామని వికారాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి డా. మెతుకు ఆనంద్ అన్నారు. ఆదివారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని దన్నారం, వెంకటపూర్ తాండా, రాజీవ్‌నగర్, ఆలంపల్లి, శివరాంనగర్, న్యూగంజ్ వార్డులలో ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మహిళల కన్నీరు చూసి మిషన్ భగీరథ త్రాగు నీరు ఇచ్చిన కెసిఆర్ ప్రభుత్వానికి సపోర్ట్ గా నిలిచి కారు గుర్తుకు ఓటెయ్యాలన్నారు. మరోసారి దీవించండి కెసిఆర్ హయాంలో ప్రతి దళిత కుటుంబానికి దళిత బంధు అమలు చేసుకుందామన్నారు. తండాల యొక్క తంటాలు తీర్చిన కారు గుర్తుకు ఓటు వేయాలన్నారు. గిరిజన బిడ్డలకు రిజర్వేషన్ లు పెంచిన కెసిఆర్ పాలనలోనే పైలంగా ఉంటామన్నారు. దున్నేటప్పుడు దూళ్ళల్లా...మేసేటప్పుడు ఎడ్లల్లా అన్నట్టూ.... వాళ్లు గెలిచినప్పుడు అందుబాటులో ఉండకుండా అభివృద్ధి చేయకుండా.... కష్టాల్లో వికారాబాద్‌లో లేని మాజీ మంత్రి ఎలక్షన్ రాగానే అవాస్తవాలు చెప్తూ... నాటకాలు చేసే చేతకాని మాజీని వికారాబాద్ ప్రజలు ఈసారి కూడా నమ్మాల్సిన అవసరం లేదన్నారు. పారదర్శకంగా ఇంటింటికీ వచ్చి సంక్షేమ పథకాలు అందించిన, మరోసారి పరిపాలించే అవకాశం కల్పించాలన్నారు. మొదటి క్రమ సంఖ్యలో ఉన్న కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థి రేవంత్‌రెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం





కొడంగల్ రూరల్, మేజర్ న్యూస్, (నవంబరు 26): టీపీసీసీ అధ్యక్షుడు, కాంగ్రెస్ కొడంగల్ అభ్యర్థి రేవంత్‌రెడ్డికి మద్దతుగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రచారం నిర్వహించారు. ఆదివారం బొంరాస్‌పేట్ మండల పరిధిలోని కొత్తూర్, లింగంపల్లి, బొంరాస్‌పేట్ గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు ఇంటింటి ప్రచారంతో పార్టీ ప్రకటించిన 6 గ్యారంటి పథకాలను ప్రజలకు వివరించారు. బొంరాస్‌పేట్ మండల కేంద్రంలో రేవంత్‌రెడ్డి అభిమాని యాదన్న ఇంటింటి ప్రచారంతో రేవంత్ రెడ్డిని గెలిపించాలని కోరాడు. ఈ నెల 30న జరిగే పోలింగ్ లో చేయి గుర్తుకు ఓటేసి రేవంత్‌రెడ్డిని భారీ మెజారిటితో గెలిపించాలని ఓటర్లతో అభ్యర్థించారు. కార్యక్రమంలో సర్పంచ్ కాశప్ప, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీతోనే గిరిజనుల అభివృద్ధి

★ జడ్పిటిసి కోస్నం సుజాత వేణుగోపాల్ రెడ్డి



ప్రచారం నిర్వహిస్తున్న జడ్పీటీసీ సుజాత.

ధారూర్,మేజర్ న్యూస్ (నవంబర్ 26):బీఆర్ఎస్ పార్టీతోనే గిరిజనుల అభివృద్ధి చెందారని జడ్పిటిసి కోస్నం సుజాత వేణుగోపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల పరిధిలోని పిసిఎం తండా,శేరి గడ్డ తండా,జిడి గడ్డ తండా లలో జెడ్పీటీసీ సుజాత వేణుగోపాల్ రెడ్డి,మాజీ ఎంపీపీ ఉమాపార్వతి, సర్పంచ్ సునీత శంకర్ నాయక్‌తో కలిసి ఆదివారం ఇంటిటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గతంలో పాలించిన కాంగ్రెస్ అభివృద్ధి చేసిందేమీ లేదని,బీఆర్ఎస్ పాలనతోనే రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతున్నారు. ఎన్నికలు వచ్చినప్పుడే కాంగ్రెస్,బీజేపీ నాయకులకు ప్రజలు గుర్తుకువస్తారన్నారు. బీఆర్ఎస్ పాలనలోనే గిరిజనులు అభివృద్ధి చెందారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బాలు నాయక్,శంకర్ నాయక్, వెంకటేష్ నాయక్,బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు గిరిజన మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ తాటకు చప్పట్లకు బయపడేది లేదు

- కాంగ్రెస్‌వి కుట్రరాజకీయాలు
- కాంగ్రెస్ కుట్రలకు అదిరేది లేదు.... బేదిరేది లేదు
- దిగజారుడు రాజకీయాలు మానుకోవాలి
- ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి



మీడియా సమావేశం మాట్లాడుతున్న ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి

వికారాబాద్ రూరల్, మేజర్‌న్యూస్ (నవంబర్ 26): కాంగ్రెస్ తాటకు చప్పట్లకు బయపడేది లేద ని ఎమ్మెల్యే పైలెట్‌రోహిత్ రెడ్డి అన్నారు. ఆదివారం తాండూరు పట్టణంలోని తన నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ తాటకు చప్పట్లకు బయపడేది లేదన్నారు. ఎన్ని కుట్రలు పన్ని నప్పటికిని ప్రజల మద్దతు ఉందన్నారు. రాజకీయ కుట్రతో పాటు నాపై కూడా కుట్రలు చేస్తున్నారని అన్నారు. ఎన్నికుట్రలు చెసినా అదిరేది లేదు బేజిరేదిలేదన్నారు. పట్టణం తో పాటు గ్రామాల్లో బిఆర్ఎస్‌కు విశేష ఆదరణ ఉందన్నారు. కాంగ్రెస్ నేతలు ప్రజలను మభ్యపెట్టి మాయమాటలు చేప్పి మోసం చేస్తూన్నారు. దొంగలు దొంగలు ఒక్కటై లేని పోని కుట్రలు చేస్తున్నారు. ఎన్నికల్లో తాండూరు నియోజకవ ర్గంలో బిఆర్ఎస్ పార్టీ ఘనవిజయం ఖాయమని అన్నారు. జతకట్టి జయకేతనం ఎగురవేద్దామన్నారు. గ్రామాల్లో కాంగ్రెస్ నేతలు ప్రజలను బయభ్రాతులకు గురిచేస్తూన్నారని తెలిపారు. లేనిపోనిఆరోపనలు చేస్తే సహించబోమన్నారు. అన్ని సంఘాల ప్రజలతో కలిసి వేలుతున్నామనిప్రతి ఒక్కరి ఆవకాశం తనవైపే ఉందన్నారు. బిఆర్ఎస్ ప్రావేశ పెట్టిన సంక్షేమ పథకాలనుప్రజలలోకి తీసుకేల్లాలని కోరారు. దిగజారుడు రాజకీయాలు మానుకోవాలన్నారు. ఈ సమావేశంలో బి అర్ ఎస్ పార్టీ సీనియర్ నేతలు పురుషోత్తం రావు, శ్రీనివాస్ యాదవ్, శిద్రల శ్రీనివాస్, నర్సింహులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు ఓటేస్తే రైతుల బతుకులు అంధకారం

-కేసీఆర్ చేసిన అభివృద్ధిని చూసి ఓటేయండి -3గంటల కరెంట్ కాంగ్రెస్ నినాదం -24గంటల కరెంట్ బీఆర్ఎస్ ప్రభుత్వ నినాదం -కాంగ్రెస్, బీజేపీలను నమ్మి మోసపోవద్దు

-నా జీవితం ప్రజాసేవకే అంకితం -ఎమ్మెల్యే కాలె యాదయ్య -తంగడిపల్లి, దుద్దాగు గ్రామాల్లో కాలె యాదయ్యకు ఘనస్వాగతం







చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 26) ః కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే రైతుల బతుకులు అంధకారంగా మారుతాయని బీఆర్ఎస్ పార్టీ చేవెళ్ల ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్య అన్నారు. ప్రజా ఆశీర్వాద ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం చేవెళ్ల మండల పరిధిలోని తంగడపల్లి, మడికట్టు, దుద్దాగు గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించి కారు గుర్తుకు ఓటేయాలని ఓటర్లను అభ్యర్థించారు. తంగడపల్లి, తల్లారం గ్రామాల్లో సర్పంచ్‌లు అనూషసత్తయ్య, గూడెం సురేందర్ ఆధ్వర్యంలో మహిళలు, గ్రామస్థులు ఘనస్వాగతం పలికారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... 24గంటలు ఉన్న కరెంట్ కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే 3గంటలే వస్తుందని,రైతుల బతుకులు అంధకారంగా మారుతాయని తెలిపారు. రైతుల సంక్షేమానికి పాటుపడుతున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌కు అండగా ఉండాలని సూచించారు. కాంగ్రెస్‌ను నమ్మి ఓటేస్తే రైతులు గోసపడాల్సి వస్తుందన్నారు. కాంగ్రెస్ నాయకులు పదేళ్ల ఆకలితో ఉన్నారని, కాంగ్రెస్ అధికారంలోకి వస్తే దోచుకునుడే తప్పా అభివృద్ధి ఉండదన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణను కాంగ్రెస్ చేతుల్లో పేడితే ఏడాదికో ముఖ్యమంత్రి మారి తెలంగాణ సంపదను దోచుకుంటారని మండిపడ్డారు. పదేళ్లలో ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధిని చూసి ఓటేయాలని కోరారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటిలా హామీలు కాంగ్రెస్ నాయకులకే గ్యారంటి లేదని, ఇకా ప్రజలకు గ్యారంటి ఏం ఉంటుందని, ఆరు గ్యారంటిల పేరుతో దొంగ మాటలు చెప్పుతు ప్రజలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ చెప్పే అబద్దాపు మాటలు వీని మోసపోయి గోసపడద్దోని చెప్పారు. నా జీవితం ప్రజాసేవకే అంకితం....నా జీవితం ప్రజాసేవకే అంకితమని, మీ మధ్యనే మీ సేవకుడిగా పనిచేస్తానని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. నన్ను ఆశీర్వాదించి మరోసారి గెలిపిస్తే ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటానని, ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తానని చెప్పారు. కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులను నమ్మి ఓటేస్తే ఆగమైపోతారు.... అరిగోసపడుతారని తెలిపారు. ఐదేళ్లు పనిచేసే నాయకుని కోసం ఆలోచించి ఓటు వేయాలని సూచించారు. 3వ సారి ముఖ్యమంత్రిగా కేసీఆరేనని, చేవెళ్ల ఎమ్మెల్యేగా నేనే గెలుస్తానని, బీఆర్ఎస్‌ను ఏ శక్తి అడ్డుకోలేదని తెలిపారు. కాంగ్రెస్, బీజేపీలను నమ్మి మోసపోవద్దుకాంగ్రెస్, బీజేపీలను నమ్మి ప్రజలు మోసపోవద్దని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు ఓట్లేసి కష్టాలు తెచ్చుకోవద్దని సూచించారు. తెలంగాణ వ్యతిరేక పార్టీలకు గుణపాఠం చెప్పాలని, కాంగ్రెస్, బీజేపీలు మోసపూరిత హామీలతో ప్రజలను నమ్మిస్తున్నారని, వారి మాటలు నమ్మితే నట్టేటా ముంచుతారని సూచించారు. కర్నాటక రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ప్రజలు, రైతులు కరెంట్ కష్టాలు పడుతున్నారన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి పామెన భీంభరత్ నేర చరిత్ర కలిగిన వ్యక్తి అని, అతనికి ఓటేస్తే నియోజకవర్గంలో భూదందాలు, రౌడీయిజం, హత్య రాజకీయాలకు తెరలేపుతారని తెలిపారు. బీజేపీ అభ్యర్థి కె.ఎస్ రత్నంకు ప్రజలకన్న పదవులే ముఖ్యమని, పూటకో పార్టీ, గడికో మాటలు చెప్పి ప్రజలను మరోసారి మోసం చేయాలని చూస్తున్నారని మండిపడ్డారు. బీజేపీ అభ్యర్థిగా వస్తున్న రత్నంను ప్రజలు నమ్మే స్థితిలో లేరని తెలిపారు. ఆలోచించి మంచి వ్యక్తులను గెలిపించుకుంటే నియోజకవర్గం అభివృద్ది చెందుతుందని చెప్పారు. మళ్లీ తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే ఎన్నో సంక్షేమాభివృద్ధి పథకాలు అందుతాయని, రూ.400లకే గ్యాస్ సిలిండర్, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, గృహాలక్ష్మి వంటి పథకాలు మహిళలకు ఎంతో మేలు చేస్తాయన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ విజయలక్ష్మిరమణారెడ్డి, జడ్పీటీసీ మాలతీకృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్ మాజీ ఎంపీపీ మంగలి బాల్‌రాజ్, మండల పార్టీ అధ్యక్ష,కార్యదర్శి ప్రభాకర్, నరేందర్‌గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మెన్, వైస్‌చైర్మెన్ మిట్ట రంగారెడ్డి, బ్యాగరి నర్సింలు, సర్పంచులు వెంకటేషంగుప్తా, విజయలక్ష్మినర్సింలు, జహంగీర్, నరహారిరెడ్డి, భీమయ్య, లావణ్యశంకర్, నియోజకవర్గం మాజీ యూత్ అధ్యక్షులు వనం లక్ష్మికాంత్‌రెడ్డి, మాజీ సర్పంచ్ రాములు, మాజీ ఎంపీటీసీ శేరి పెంటారెడ్డి, డైరెక్టర్లు వెంకటేష్‌ముదిరాజ్, పయాజ్, మహేష్, కృష్ణ, నాయకులు మర్పల్లి కృష్ణారెడ్డి, కుంచం కుమార్, మాసన్నగారి మాణిక్యరెడ్డి, మంగలి యాదగిరి, నాగార్జున్‌రెడ్డి, మద్దెల జంగయ్య, రాఘవేందర్‌రెడ్డి, మద్దెల చింటూ, అబ్దుల్ ఘని, గుడుపల్లి చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ 6 గ్యారెంటీలకు అన్నివర్గాల ప్రజల నుండి అపూర్వ స్పందన

★కల్వకుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా అన్నివర్గాల ప్రజలంతా కసిరెడ్డికి మద్ధతిస్తున్నారు ★కసిరెడ్డి నారాయణరెడ్డి గెలుపుతో కల్వకుర్తి కాంగ్రెస్‌కు కంచుకోటగా మరోమారు నిరూపిస్తాం ★నేడు మండలంలోని వివిధ గ్రామాలు, తాండాల్లో కసిరెడ్డిచే ఎన్నికల ప్రచార సభలు ★వివరాలు వెల్లడించిన మాడ్గుల జడ్‌పిటిసి గౌరవరం ప్రభాకర్‌రెడ్డి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (నవంబర్ 26): ఏకపక్ష విధానాలతో అన్నివర్గాలను ఆందోళనకు గురిచేస్తున్న నియంత పాలకులకు ఈ ఎన్నికల్లో ప్రజలంతా తమ ఓటుద్వారా తగిన గుణపాఠం చెప్పి కాంగ్రెస్‌కు పట్టం గట్టనున్నట్లు రంగారెడ్డి జిల్లాపరిషత్ వ్యవసాయశాఖ స్టాండింగ్ కమిటి సభ్యులు , మాడ్గుల జడ్‌పిటిసి గౌరవరం ప్రభాకర్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ విజయభేరీ సభ వేదికగా జాతీయ కాంగ్రెస్ నాయకురాలు సోనియాగాంధీ ప్రకటించిన 6 గ్యారెంటీలతో పాటు కాంగ్రెస్ ఎన్నికల మెనిఫెస్టోలో పొందుపర్చిన సంక్షేమ పథకాలన్నింటికి నిరుద్యోగులు, విద్యార్థులు , మహిళలు, రైతులతో పాటు ప్రజలంతా హర్షం వ్యక్తం చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. మాడ్గుల మండలం అప్పారెడ్డిపల్లి గ్రామంలో సింగిల్‌విండో మాజీ చైర్మన్ బొజ్జ మోహన్‌రెడ్డి, అప్పారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ పల్లేటి జంగమ్మయాదయ్య, గ్రామ కోఆప్షన్ సభ్యులు కాస సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులతో కలిసి జడ్‌పిటిసి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ కల్వకుర్తి నియోజకవర్గంలోని అన్ని మండలాల ప్రజలంతా కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డికి మద్ధతిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే మండలంలోని వివిధ గ్రామాలలో కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డిచే ప్రచార సభలు నిర్వహించగా సోమవారం మాడ్గుల మండలంలోని నల్లవారిపల్లి, అవురుపల్లి, అప్పారెడ్డిపల్లి, పకీరతాండ, జయరాంతాండ గ్రామపంచాయతిలతో పాటు మాడ్గుల మండల కేంద్రం, ఇర్విన్, గిరికొత్తపల్లి, రాందుగ్యాల గ్రామాలలో ఎన్నికల ప్రచార సభలు నిర్వహించనున్నట్లు ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. కల్వకుర్తి నియోజకవర్గంలోని ఏ గ్రామానికి వెళ్ళినా ప్రజలంతా కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డికి అపూర్వ స్వాగతం పలికి ఆధరిస్తున్నారని, ఈ ఎన్నికల్లో ప్రజల ఆధరాభిమానాలతో భారీ మెజార్టీని కైవసం చేసుకొని కసిరెడ్డి నారాయణరెడ్డి గెలుపుతో కల్వకుర్తి కాంగ్రెస్‌కు కంచుకోట అని మరోమారు నిరూపిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## ప్రజలు బీఆర్ఎస్ పార్టీని స్వచ్ఛందంగా కోరుకుంటున్నారు

– బీఆర్ఎస్ నాయకులు విష్ణు



గండిపేట్, మేజర్‌న్యూస్ (నవంబర్ 26) : ప్రజలు బీఆర్ఎస్ పార్టీని స్వచ్ఛందంగా కోరుకుంటున్నారని వట్టినాగులపల్లి బీఆర్ఎస్ పార్టీ నాయకులు బ్యాగరి విష్ణు, బక్కని సాయి, దార వెంకటేష్‌లు అన్నారు. ఆదివారం వట్టినాగులపల్లిలో ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌కు ఓటు వేసి గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజలు బీఆర్ఎస్ పార్టీకే ఓటు వేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## బీజేపీతోనే అభివృద్ధి : బీజేపీ నాయకులు



గండిపేట్, మేజర్‌న్యూస్ (నవంబర్ 26) : ప్రజలు భారతీయ జనతా పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాలని బీజేపీ నాయకులు హైదర్‌షాకోట్ లికిత ఎన్‌క్లేవ్ అసోసియేషన్ సభ్యులు ప్రవీణ్, రిషి, రంజిత్, సోమశేఖర్, కృష్ణంరాజులు అన్నారు. ఆదివారం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్‌లో ప్రచారం నిర్వహించారు. అందులో భాగంగా లిఖిత్ అపార్టుమెంట్‌వాసులు తమ గేట్లకు బీజేపీకి మద్దతు వాల్‌పోస్టర్లను అంటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజలు స్వచ్ఛందంగా బీజేపీ పార్టీని కోరుకుంటున్నారన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి బీఆర్ఎస్ చేసిందేమీ లేదని, ఈ ఎన్నికల్లో తోకల శ్రీనివాస్‌రెడ్డిని ఓటు వేసి గెలిపించాలని కోరారు. అంతేకాకుండా స్థానికంగా ఉన్న గేట్లపై ఫ్లెక్స్ ఏర్పాటు చేయడంతో కార్పోరేషన్‌లో చర్చనీయాంశంగా మారింది. సమయం సమీపిస్తుండటంతో రాజేంద్రనగర్ నియోజకవర్గంలో బీజేపీకి విశేషంగా స్పందన లభిస్తుందన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తాము ప్రధాని మోడీకి మద్దతు తెలుపుతున్నామని, తమ గేట్లకు, ఫ్లెక్సీలను ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీజేపీకి మద్దతుగా ప్రచారం చేసిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు



గండిపేట్, మేజర్‌న్యూస్ (నవంబర్ 26) : రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ప్రజలు బీజేపీకి స్వచ్ఛందంగా మద్దతు తెలుపుతున్నారని బీజేపీ నాయకులు తెలుపుతున్నారు. నియోజకవర్గంలో పరిధిలోని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో విఘ్నేశ్వర కాలనీలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు ఇంటింటికి తిరిగి బీజేపీ అభ్యర్థి తోకల శ్రీనివాస్‌రెడ్డిని గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చదువుకున్న అభ్యర్థి తోకల శ్రీనివాస్‌రెడ్డి నియోజకవర్గం ఎమ్మెల్యే అయితే నియోజకవర్గం ఎంతగానో అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానికులు పాల్గొన్నారు.

# విలేఖరులంటే అంత నిర్లక్ష్యమా...?

● దాడులు జరుగుతున్నా పట్టించుకోరా...?
● అదనపు కలెక్టర్‌తో సమస్యలు విన్నవించుకున్న విలేఖరులు ● రిపోర్ట్ ఇవ్వాలని మేడ్చల్ ఆర్.వో కు ఆదేశాలివ్వాలని నోడల్ ఆఫీసర్ కు ఆదేశం





మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 26)ః శాసన సభ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా జిల్లాలోని ప్రతి ఒక్కరూ సహకరించాలని, ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లు చేశామని చెప్పుకుంటున్న జిల్లా ఎన్నికల అధికారులు, రాజకీయ నాయకుల ప్రలోభాలను బయట పెడుతున్న విలేకరుల పై దాడులు జరుగుతున్నా పట్టించుకోక పోవవటం పట్ల విలేకరులు తీవ్ర అసంతృప్తి, ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి ని కలిసిన విలేఖరులు:**

విలేఖరులు జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి ని కలువటం జరిగింది.ఆయన స్పందించి, రిటర్నింగ్ అధికారిని రిపోర్ట్ కోరుతూ ఆదేశాలు ఇవ్వటం పట్ల విలేకరులు సంతోషం వ్యక్తం చేశారు.

**అసలు విషయం :** గత శనివారం జిల్లాలోని శామీర్ పేట్‌లోని సెలబ్రిటీ క్లబ్ లో అధికార పార్టీకి సంభందించిన ఓ నాయకురాలి ఆధ్వర్యంలో జిల్లా కుర్మ సంఘం వారు వందల మందితో సమావేశం అయ్యారు. ఇది తెలిసిన స్థానిక విలేకరులు కొంత మంది దీని కవరేజీ కోసం హాజరయ్యారు. ఇందులో మన కుర్మ సంఘం వారంతా అధికార పార్టీకే ఓట్లు వేయాలని ఆదేశాలు జారీ చేయటం, దానిని కొంత మంది వ్యతిరేకించటం, ఈ తరుణంలో లో ఇరువర్గాల మధ్య మాటా మాటా పెరిగి, తోపులాటలు చోటు చేసుకోవటం జరిగింది. దీనిని సమావేశం లో ఉన్న కొంత మంది విలేఖరులు కవరేజీ చేస్తున్న నేపథ్యంలో అధికార పార్టీకి చెందిన నాయకులు అడ్డుకోవడమే కాకుండా దాడికి పూనుకోవడం జరిగింది. దీనిని సదరు విలేఖరులు ఎన్నికల ఫ్లైయింగ్ స్క్వాడ్ దృష్టికి, అలాగే పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు కూడా చేశారు. అనంతరం తర్వాతి రోజు అనగా ఆదివారం శామీర్ పేట్ మండల కార్యాలయం వద్ద, అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా కూడా నిర్వహించారు. అనంతరం కలెక్టర్ ను కలిసి వినతి పత్రం ఇవ్వటానికి ప్రయత్నం చేశారు. ఆయన నిరాకరించారు.దీనితో అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డిని కలిసి వినతి పత్రం సమర్పించారు. అయితే, ఇక్కడ రెండు విషయాలు స్పష్టం కావాల్సి ఉంది. అందులో ఒకటి సెలబ్రిటీ క్లబ్ లో సమావేశానికి అనుమతులు ఉన్నాయా..? విలేఖరులు పోలీస్ స్టేషన్ లో చేసుకున్న ఫిర్యాదుపై పోలీసులు చర్యలు తీసుకున్నారా..? ఎన్నికల ఫ్లైయింగ్ స్క్వాడ్ ఏమీ చేసిందన్న విషయాలు స్పష్టం కావాల్సి ఉంది. కాగా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి ని కలిసిన వారిలో టి.యు.డ.బ్ల్యూజే మేడ్చల్ జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాల రాజు, జిల్లా మఫ్సిల్ కమిటి కన్వీనర్ దేశం కృష్ణ గౌడ్, యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు రామ కృష్ణ, జిల్లా ప్రెస్ క్లబ్ ట్రెసరర్ పన్నాల బాల్ రెడ్డి, యూనియెన్ సీనియర్ నాయకులు పాక రవీందర్, శామీర్ పేట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు భూపాల్,రమేష్ నాయకులు రమేష్, శేశారెడ్డి, బాధిత విలేకరులు రవిందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నేడే కార్తీక పౌర్ణమి - దీపం పెట్టడమే ముఖ్యం



మేడ్చల్, మేజర్ న్యూస్ (నవంబర్ 26) :ఈ ఏడాది అధిక మాసం కారణంగా.. పండగ తిథులన్నీ.రెండు రోజూల్లో విస్తరించి ఉంటున్నాయి. ఇదే విధంగా కార్తిక పౌర్ణమి కూడా రెండు రోజుల్లో వచ్చింది. నవంబర్ 26, 27 తేదీల్లో ఈ పౌర్ణమి ఘడియలు ఉన్నాయి. దీంతో.. అత్యంత పవిత్రమైన కార్తిక పౌర్ణమి పండుగను ఏ రోజున నిర్వహించుకోవాలా..? అని భక్తులు సందిగ్ధంలో పడిపోయారు. దృక్ పంచాంగం ప్రకారం పౌర్ణమి తిథి నవంబర్ 26వ తేదీ మధ్యాహ్నాం 3 గంటల 53 నిమిషాలకు ప్రారంభమై మరుసటి రోజు అంటే.. నవంబర్ 27న మధ్యాహ్నాం 02:45 గంటలకు ముగుస్తుందని పలువురు పండితులు తెలుపుతున్నారు. ఇదిలా ఉంటే సోమవారం ఉదయం ఉదయించే సూర్యుడిని బట్టే కార్తీక పౌర్ణమి లెక్కలోకి వస్తుందని పలువురు పండితులు సూచిస్తున్నారు. కార్తిక పౌర్ణమి రోజున చేయాల్సిన అతిముఖ్యమైన పని దీపం వెలిగించడం. దీపం వెలిగించడం ద్వారా... జీవితంలోకి కొత్త కాంతిని ఆహ్వానిస్తారు. ఈ పని రాత్రివేళ మాత్రమే చేస్తారు. దీపం వెలిగిస్తున్నప్పుడు పౌర్ణమి ఘడియలతోపాటు కృత్తిక నక్షత్రం ఉండాలి. ఇలా చూసుకున్నప్పుడు 26వ తేదీన మాత్రమే ఈ ఘడియలున్నాయి. అందువల్ల ఆ రోజునే (ఆదివారం) జరుపుకోవాలని పండితులు సూచించగా మరికొంత మంది పండితులు సోమవారం ఉదయం ఉదయించే సూర్యుడుతో కార్తీక పౌర్ణమి లెక్కలోకి వస్తుందని పేర్కొన్నారు.

**కార్తీక పౌర్ణమి ప్రాముఖ్యత :**

అత్యంత పవిత్రమైన కార్తీక పౌర్ణమి రోజున భక్తులు శ్రీమహావిష్ణువును పూజిస్తారు. ఆయన అనుగ్రహం కోసం దేవాలయాలను సందర్శించి, దీపాలు వెలిగిస్తారు. ఇలా కార్తిక దీపాలను వెలిగించి పూజ చేయడం వల్ల వెయ్యి యుగాలలో చేసిన పాపాలన్నీ తొలగిపోతాయని భక్తులు నమ్ముతారు. ఇదే సమయంలో అభిషేక ప్రియుడైన శివునికి పాలు, తేనెతో అభిషేకం చేస్తారు. దీనినే 'రుద్రాభిషేకం' అంటారు. పూర్వం వేదాలను అపహరించి సముద్రంలో దాక్కున్న సోమకుడనే రాక్షసుడిని సంహరించేందుకు శ్రీహరి మత్స్యావతారం ధరించినది ఈ పౌర్ణమినాడే. అంతేకాదు పరమశివుడికి ఎంతో ప్రీతికరమైనరోజు కార్తీకపౌర్ణమి. శివుడు త్రిపురాసురులను సంహరించింది కూడా ఈ పౌర్ణమిరోజునే కావడంతో ప్రజలంతా పండుగ చేసుకున్నారు. అందుకే దీనికి త్రిపుర పౌర్ణమి అని పేరు. అవేకాకుండా దేవదీపావళి అని, కైశిక పౌర్ణమి అని, తెలంగాణ పరిభాషలో జీటికంటి పున్నమి అని కుమార దర్శనమనే పేర్లతో కూడా పిలుస్తారు. ఈ పౌర్ణమినాడు కొన్నిచోట్ల వృషోత్సర్జనం అనే ఉత్సవం జరుపుకుంటారు. ఒక కోడెదూడను ఆబోతుగా స్వేచ్ఛగా కీర్తిశేషులైన పిత దేవతల ప్రీత్యర్థం వదులుతారు. ఇలా చేయడంవల్ల గయలోవారి ఆత్మశాంతి కోసం కోటిసార్లు శ్రాద్ధకర్మలు జరిపిన పుణ్యఫలం లభిస్తుంది. తమిళనాడు తిరువణ్ణామలైలో జ్యోతిస్వరూపుడై వెలిసిన శివుడి అగ్నిలింగాన్ని దర్శించుకోవడానికి వేలాదిమంది అక్కడికి తరలివెళ్తారు. కార్తీక పౌర్ణమిరోజు రాత్రి పండు వెన్నెల ఉంటుంది. ఈ వెన్నెలలో పాలు కాస్తే ఆ పాలు అమృతతుల్యం అవుతాయని ఒక నమ్మకం. ఆ పాలు తాగితే ఆరోగ్యంగా ఉంటారట. అందుకని పూర్వకాలంలో కార్తీకపౌర్ణిమ వెలుగులో పొయ్యి వెలిగించి పాలను మిరియాలతో పాటు కాచి తాగేవారు. కార్తీక పౌర్ణమిరోజు ఆకాశంలో చంద్రుడి నిండైన రూపంతోపాటు దానికి అతిచేరువలోనే దేవతల గురువైన బృహస్పతి (గురుగ్రహం) కూడా ఈ రోజున సాక్షాత్కరిస్తుందట. ఆ గురుశిష్యులకి భక్తితో నమస్కరిస్తే సకల శుభాలు కలుగుతాయని పురాణాలు చెబుతున్నాయి. తులా సంక్రమణం జరుగుతున్న ఈకార్తీకమాస సమయంలో శ్రీహరి ప్రతి నీటిబొట్టులో వ్యాప్తిచెంది ఉంటాడట. గోవుపాదం అంతటిజలంలో కూడా శ్రీహరి కొలువై ఉంటాడట. కాబట్టి కార్తీకమాసంలో నెలలో ఒకసారైనా నదీ స్నానం చేస్తే విశేష పుణ్యఫలం దక్కుతుంది. ప్రత్యేకించి పౌర్ణమిరోజు ప్రాతః కాలంలో దంపతులు సరిగంగ స్నానాలు చేయడం విష్ణువుకెంతో ప్రీతికారకం. దానివల్ల శివ, కేశవులు ఇద్దరి అనుగ్రహానికి పాత్రులువుతారు.

## అవినీతి ప్రభుత్వాన్ని అంతం చేయాలి

కూకట్ పల్లి మేజర్ న్యూస్ :కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే బిఆర్ఎస్ కు ఓటు వేసినట్టేనని శేరిలింగంపల్లి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు బిక్షపతి యాదవ్ పేర్కొన్నారు. ఆదివారం నియోజకవర్గ పరిధిలోని ఆల్విన్ కాలనీ ఫేస్ వన్ లో బిజెపి సీనియర్ నాయకులు వెంకటస్వామి రెడ్డి, యాదవ రెడ్డిల ఆధ్వర్యంలో బిజెపి పార్టీ కార్యకర్తల ఆత్మీయ కలయిక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పేదలకు అందుతున్నాయన్నారు. రాష్టంలో అవినీతి తారా స్థాయికి చేరిందన్నారు. కుటుంబ పాలన పోవాలంటే.. బీజేపీకి మద్దతు ఇచ్చి భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. 2014 లో డబుల్ బెడ్రూమ్ లు అందజేస్తామని చెప్పి ఒక్కటి కూడా ఇవ్వలేదన్నారు. పేదవారి సమస్యలను ఇక్కడి బీఆర్ఎస్ అభ్యర్థి ఏనాడూ పట్టించుకోలేదన్నారు. బీజేపీ మేనిఫెస్టో వచ్చాక ఈ సారి బీజేపీ అభ్యర్థులని గెలిపిస్తామనే నమ్మకం ప్రజల్లో కల్గిందన్నారు. 10ఏళ్ల పాలనలో నిరుద్యోగ సమస్యలు పట్టించుకోలేదన్నారు. బీజేపీ ప్రభుత్వం గల్లీ నుంచి ఢిల్లీ వరకు జెండా ఎగరేస్తుందన్నారు.

# రాష్ట్రంలో మళ్లీ బిఆర్ఎస్ దే అధికారం

**-మరోసారి ఆశీర్వదించండి -ఎమ్మెల్యే మాధవరం**

**కృష్ణారావుకు మద్దతు తెలిపిన వైఎస్ఆర్ అభిమాన సంఘం**

కూకట్ పల్లి మేజర్ న్యూస్ :తెలంగాణ రాష్ట్రంలో మళ్లీ టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని కూకట్ పల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృాఎష్ణారావు అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గంలోని వైయస్సార్ అభిమాన సంఘంవారు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాధవరం కృాఎష్ణారావుకు మద్దతు తెలుపారు.కూకట్ పల్లి నియోజకవర్గంలోని వైయస్సార్ అభిమాన సంఘానికి చెందిన నాయకులుఆత్మీయ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంనికి ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాధవరం కృాఎష్ణారావుని ఆహ్వానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన పది సంవత్సరాలలో ప్రాంతాలకు అతీతంగా కులాలకు అతీతంగా అందరిని సమానంగా చూసి తెలంగాణ రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ అభివృాఎధి చేశారని అన్నారు. అన్ని వర్గాల వారిని తమ ప్రాంతం వారిగా గౌరవించారని వారు అన్నారు. అదేవిధంగా కూకట్ పల్లి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాధవరం కృాఎష్ణారావు నియోజకవర్గంలోని అన్ని ప్రాంతంలలో ఎవరికి ఎలాంటి కష్టం వచ్చినా అండదండగా ఉండే నాయకుడు అని తెలిపారు. అభివృాఎద్ధి లక్ష్యంగా పనిచేసిన మాధవరం కృాఎష్ణారావు స్థానికంగా ఉండి అందరికీ అందుబాటులో ఉండే బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థికి మాధవరం కృాఎష్ణారావుకి సంపూర్ణ మద్దతు తెలువుతు తెలువుతూ ఏకగ్రీవంగా తీర్మానం చేశారు.ఈ కార్యక్రమంలో కటిక శ్రీనివాస్ రెడ్డి, ఇ.వి జగదీశ్వర్, బాబు రెడ్డి, ఆర్.కే , కరుణాకర్ రెడ్డి, బీరం జై చంద్రారెడ్డి, కరుణ, కంభం భాస్కర్ రెడ్డి, ముద్దునూరి నాగరాజు, హాస్టల్స్ శ్రీనివాస్ రెడ్డి, మణిపాల్ రెడ్డి, మనోహర్ రెడ్డి, లోమడ రమేష్ రెడ్డి, విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్‌తోనే తెలంగాణ సుభిక్షం

**మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు**

కూకట్ పల్లి మేజర్ న్యూస్ :సీఎం కేసీఆర్ తోనే తెలంగాణ సుభిక్షంగా ఉంటుంద ని మాజీ కార్పొరేటర్ మాధవరావు రంగారావు అన్నారు.శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని రామకృాఎష్ణ వీధిలో మాజీ కార్పొరేటర్ రంగారావు పాల్గొని కాలనీ అధ్యక్షులు జనంపల్లి వురేందర్ రెడ్డి తో కలిసి ఇంటింటికి ఓట్లు గురించి ప్రతి ఓటరును కలిసి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అరికెపూడి గాంధీకి ఎన్నికల ప్రచారం చేశారు. ఈ నెల 30వ తారీకు కారు గుర్తుకు ఓటు వేసి గాంధీని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు కార్తీక్ రావు, కమిటీ సభ్యులు లక్ష్మీనారాయణ, శ్రీనివాస్ రెడ్డి, సూర్యనారాయణ, శ్రీనివాసరావు, నరసింహారావు ,రిత్విక్ రెడ్డి , నందు తదితరులు

# చంపాపేట్ డివిజన్లో కాంగ్రెస్ పార్టీ వినూత్న ప్రచారం

కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్: ఎల్బీనగర్ నియోజ కవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మధు యాష్ కి గౌడ్ ను గెలి పించా లని ఆ పార్టీ సీనియర్ నాయ కులు గోపాల్ ముదిరాజ్ ఆధ్వర్యంలో డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీపాల్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి లతో కలసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. డివిజన్ పరిధిలోని డిఫెన్స్ కాలనీ,మాధవనగర్ కాలనీ,దుర్గానగర్ కాలనీ,శ్రీనిధి కాలనీ,హనుమాన్ నగర్ కాలనీలలో ఇంటింటికి ప్రచారం చేస్తూ కాంగ్రెస్ పార్టీ అధికారులకు వచ్చిన వెంటనే పేదల సంక్షేపానికి అందించే పథకాల గురించి చెబుతూ ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో బద్రీనాథ్ గుప్తా ,చీర ప్రదీప్ ,గోపి ,శ్రీకాంత్ గౌడ్ ,లక్ష్మణ్ యాదవ్ ,హనుమంతరెడ్డి ,జంగయ్య గౌడ్ ,జిట్టా సురేందర్ రెడ్డి ,తౌకటి కిరణ్ ,కారకొండ శివ ,నారాయణ ,నవీన్ రాజ్ ,రాము యాదవ్ మహిళా అధ్యక్షురాలు సుజాత ,సరిత,భాగ్యలక్ష్మి, అలివేలు, అనిత,బేబీ,మొదలగువారు పాల్గోనారు.

# బిఆర్ఎస్ గెలుపు కోసం సైనికుల్లా పనిచేయాలి

కూకట్ పల్లి మేజర్ న్యూస్,

బిఆర్ఎస్ పార్టీ గెలుపుకు సైనికుల పనిచేయాలని మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు అన్నారు. వివేకానంద నగర్ డివిజన్ బీజేవైఎం కోశాధికారి మధు సుధన్ గౌడ్ ఆర్.ఎస్.ఎస్ నాయకులు క బీఆర్ఎస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షులు సంజీవ రెడ్డి , గొట్టిముక్కుల పెద్ద భాస్కరరావు, నాయి నేని చంద్రకాంత్ రావుతో కలిసి రంగారావు వారికి బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారిలో సూరజ్ , పర్ణిత్ రెడ్డి, కృాఎష్ణ రెడ్డి , నాని ప్రసాద్, హర్షిత్ , నితీస్, శివ, సాయి, వెంకటేష్,లోకేష్, సాయి కిరణ్, శశంక, సంజయ్, అప్ప రావు, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు శంకర్ రావు,అరుణ్ గౌడ్ రంజిత్, కిరణ్ గౌడ్,కిరణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ గద్దెదిగే రోజు దగ్గరపడింది

★ బీఆర్ఎస్,బీజేపీ పార్టీలకు నూకలు చెల్లాయి ★బీఆర్ఎస్‌ని తరిమికొట్టడం ఖాయం ★కాంగ్రెస్ పార్టీతోనే పేదల అభివృద్ధి...జిల్లా కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ కోరని బాల్ రాజ్



రాజేంద్రనగర్, మేజర్ న్యూస్ ( నవంబర్ 26):అవినీతి బీఆర్ఎస్ ప్రభుత్వానికి సమాధి కట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని జిల్లా కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ కోరని బాల్ రాజ్ అన్నారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం రాజేంద్రనగర్ డివిజన్ బుద్వేల్,బన్సీలాల్ నగర్, ఎం.ఎం.పి.పి.ఐ కాలనీ,ఇందిర నగర్, కోట గోడ బస్తీ,దోబీ ఘాట్ బస్తీ, సాయి కృష్ణ కాలనీ, బొడ్రాయి కాలనీ,న్యూ గ్రీన్ సిటీ, శ్రీ కృష్ణ కాలనీ,తదితర బస్తీలలో ఇల్లిల్లు తిరుగుతూ ఓటర్లను పలుకరించారు.కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాల గురించి వివరిస్తూ...హస్తం గుర్తుకు ఓటేసి కస్తూరి నరేందర్ ముదిరాజును గెలిపించాలని కోరారు.ఈ సందర్భంగా కోరని బాల్ రాజ్ మాట్లాడుతూ...రాష్ట్రంలో దోపిడీ రాజ్యం సాగుతుందని విమర్శించారు.అవినీతి అక్రమాలకు కేరాఫ్‌గా మారిన రాజేంద్రనగర్ నియోజకవర్గం అని ఆయన ఆరోపించారు.రాష్ట్రంలో టీఆర్ఎస్,బీజేపీ పార్టీలకు నూకలు చెల్లాయని అన్నారు.దుర్మార్గపు బీఆర్ఎస్ పాలనను అంతముదించేందుకు గ్రామ గ్రామానికి వెళ్లి ప్రజా వ్యతిరేక విధానాన్ని వివరించి ప్రజాక్షేత్రంలో తేల్చుకుంటామని కోరని బాల్ రాజ్ హెచ్చరించారు.ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పదేళ్లలో రాజేంద్రనగర్ నియోజకవర్గంలో అనేక అవినీతి కార్యక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీతోనే పేదలు అభివృద్ధి చెందారని తెలిపారు.టీఆర్ఎస్,బీజేపీలు రెండు పార్టీలు ఒక్కటే అని,బీజేపీకి ఓటు వేసిన టీఆర్ఎస్‌కు వెళ్తుందన్నారు.2023లో తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.ఇందుకోసం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త తమ శక్తి వంచన లేకుండా పని చేయాలన్నారు.ప్రజల ఆకాంక్షలకు విరుద్ధంగా పాలన సాగించిన కేసీఆర్ సర్కార్ పై ప్రజల విశ్వాసం సన్నగిల్లిందని ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు తగిన గుణపాఠం తప్పదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ జైత్రయాత్ర మొదలైందని,కాంగ్రెస్ నాయకులు ఎక్కడికి వెళ్లినా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు.బీఆర్ఎస్, బీజేపీ లోపాయికారి ఒప్పందంతో ప్రజలను మోసం చేస్తున్నాయని ఆరోపించారు. నీళ్లు, నిధులు, నియామకాలంటూ అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ సర్కారు వాటిని పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. ఆ పార్టీ నాయకుల మోసపూరిత మాటలు నమ్మవద్దని, అధికారం కోసం ఎంతకైనా తెగిస్తారని,ఎన్నికల్లో వారికి తగిన బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు. కేసీఆర్ మాయమాటలకు మోసపోవద్దని, భవిష్యత్ తరాలకు ఉపయోగపడే నాయకుడిని ఎన్నుకోవాలని ఓటర్లను కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ప్రతినెలా రూ. 2500/- ఆర్థిక సహాయం అందిస్తుంది అని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించి నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడాలని కోరారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పేదలకు సంక్షేమ పథకాల అమలు చేయడంలో విఫలమయ్యారని విమర్శించారు.తెలంగాణ రాష్ట్రం అప్పుల ఊబిలోకి కూరుకుపోయిందని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కోరని దయానంద్ ( డేవిడ్ )పార్టీ నాయకులు కోరని శ్యామ్,కోరని శ్యామ్,కిరణ్ యాదవ్,పెండ్యాల శ్రీధర్, జి.సి.ప్రకాష్,కోరని కుమార్ నరేందర్,ఈగ రమేష్ ముదిరాజ్, జగ్గు గౌడ్, అమర్నాథ్ గౌడ్,కోరని సదనందం, కోరని అంశామ్మ,గుంటి ఝాన్సీ.టి. అనంత,చారి,ధనరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి ఎమ్మెల్యేను ఓడిస్తాం రాష్ట్రంలో అరాచక పాలన

★ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కల్లబొల్లి మాటలు నమ్మే పరిస్థితిలో లేరు.. ★అవినీతిపై ప్రజల్లో విసుగుటిపిసిసి మాజీ కార్యదర్శి సానం శ్రీనివాస్ గౌడ్





రాజేంద్రనగర్, మేజర్ న్యూస్ ( నవంబర్ 26):బిఆర్ఎస్ పాలన,అవినీతితో ప్రజలు విసుగెత్తి పోయారని టిపిసిసి మాజీ కార్యదర్శి సానం శ్రీనివాస్ గౌడ్ అన్నారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా కస్తూరి నరేందర్ ముదిరాజ్ మద్దతుగా ఆదివారం మైలార్ దేవులపల్లి డివిజన్ కాటేదాన్ పరిశ్రామిక వాడ,గణేష్ నగర్,శాంతినగర్,ఆప్కో కాలనీ,టిఎన్జీవోస్ కాలనీ తదితర బస్తీలలో సానం శ్రీనివాస్ గౌడ్ ఇల్లిల్లు తిరుగుతూ ఓటర్లను పలుకరించారు.కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాల గురించి వివరిస్తూ...హస్తం గుర్తుకు ఓటేసి కస్తూరి నరేందర్ ముదిరాజును గెలిపించాలని కోరారు.ఈ సందర్భంగా సానం శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ...భారాస ప్రభుత్వం హామీలను విస్మరించిందని విమర్శించారు. రెండు పడకల గదుల ఇళ్లు, దళితబంధు అర్హులకు అందలేదన్నారు.స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రజా సమస్యలను పక్కనపెట్టి కేవలం తన అభివృద్ధిపై మాత్రమే దృష్టి సారించారని విమర్శించారు. ప్రభుత్వ పథకాలను తన కార్యకర్తలకు మాత్రమే ఇచ్చారని పేద ప్రజలను మోసం చేశారని పేర్కొన్నారు.రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని విలువైన ప్రభుత్వ భూములను భారాస సర్కారు అమ్ముకుందని ఆరోపించారు.తెలంగాణ దొరల పాలైందని,తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత కేసీఆర్ కుటుంబానికే న్యాయం జరిగిందన్నారు.రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ప్రజాప్రతినిధుల అరాచకాలతో ప్రజలు విసుగు చెందారని అన్నారు.అరాచకాలకు అడ్డుకట్ట వేసి, మీకు అండగా నిలవాలనే ఉద్దేశంతో ఎన్నికల బరిలో కాంగ్రెస్ పార్టీ నిలవడం జరిగిందన్నారు.భూకబ్జాలు,బెదిరింపులకు,మోసాలు చేస్తున్న నాయకులకు తగిన బుద్ధి చెప్పే సమయం వచ్చిందని, వారికి ఓటు ద్వారా గుణపాఠం చెప్పాలన్నారు.కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న 6 గ్యారంటీ కార్డుల ద్వారా ప్రతి ఒక్కరి జీవితంలో వెలుగులు నిండుతాయని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే రూ. 500 కే గ్యాస్ సిలిండర్,అర్హులైన వారికి 250 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తామని తెలిపారు.సోనియాగాంధీ ఇచ్చిన తెలంగాణలో ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో ఉండాలంటే కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని అన్నారు. నంబర్ 30 వ తేదీన జరిగే ఎన్నికల్లో బ్యాలెట్నంబర్ రెండో నెంబర్ బటన్ నొక్కి కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపాలని కోరారు.భారాస ప్రభుత్వం అవినీతిలో మునిగిపోయిందని ఆరోపించారు.భారాస అనేక సార్లు ప్రశ్న పత్రాల లీకేజీలకు పాల్పడిన అవినీతి ప్రభుత్వమని మండిపడ్డారు.ప్రస్తుతం జరిగే ఎన్నికలు భవిష్యత్‌ను నిర్ణయించేవని..అందరూ ఆలోచించి సరైన నిర్ణయం తీసుకుంటే రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందని తెలిపారు.భారాస పాలనలో ఏ రంగం అభివృద్ధి చెందలేదని,యువతకు ఉద్యోగాలు, ఉపాధి కల్పించలేదన్నారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకుడు మహమ్మద్ ఖాదర్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మహేష్ గౌడ్, కరుణాకర్,నిహాల్,ఓం ప్రకాష్,మామిడి శెట్టి శ్రీనివాస్, ప్రభాకర్ రెడ్డి ప్రవీణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరిన వార్డుసభ్యులు, నాయకులు



నందిగామ, మేజర్‌న్యూస్ (నవంబర్ 26): నందిగామ మండల కేంద్రంలో ఆదివారం మండల కాంగ్రెస్ ఎన్నికల ఇంచార్జ్ జిల్లెల బాల్‌రెడ్డి, మాజీ ఎంపిపి శివశంకర్‌గౌడ్, ఎంపిటిసిలు కొమ్ము కృష్ణ, చంద్రపాల్‌రెడ్డి, దేపల్లే కుమార్‌గౌడ్‌ల ఆధ్వర్యంలో షాద్‌నగర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వీర్లపల్లి శంకర్‌కు మద్ధతుగా ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి, మాజీ జడ్‌పిటిసి మామిడి శ్యాంసుందర్‌రెడ్డిలు హాజరై పార్టీ శ్రేణులతో కలిసి గడప గడపకు కాంగ్రెస్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నందిగామ 1వ వార్డుసభ్యులు జిల్లెల నవీన్‌రెడ్డితో పాటు పలువురు బిఆర్ఎస్ నాయకులు బిఆర్ఎస్ పార్టీని వీడి మాజీ ఎమ్మెల్యే, మాజీ జడ్‌పిటిసిల సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరినవారిలో వార్డు సభ్యులు నవీన్‌రెడ్డితో పాటు ఎర్ర వెంకటేష్, అగ్గి శ్రీశైలం, బాలకృష్ణ, శివగల్ల సురేష్, బుర్రి ప్రభాకర్‌రెడ్డి, రాయప్పగారి శ్యామ్‌లకు మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి ,మాజీ జడ్‌పిటిసి శ్యాంసుందర్‌రెడ్డిలు కాంగ్రెస్ కాండువాలు కప్పి సాధరంగా పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో పార్టీలో వివిధ కార్యకర్తలు చేరిక



కందుకూరు, మేజర్‌న్యూస్ ( నవంబర్ 26): కందుకూరు మండలం జైత్వారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్, బీజేపీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆదివారం కేఎల్ఆర్ కుమారుడు అభిషేక్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు వెంకటేష్, సిద్దేశ్వర్ గౌడ్, చల్లా జైపాల్‌రెడ్డిల ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారిలో బోజిరెడ్డి, అశోక్‌రెడ్డి, సామల శ్రీనివాస్‌రెడ్డి, బైరు జన్నారెడ్డి, పొన్నారెడ్డి, ఎం.రంగారెడ్డి, ఎరబైరు కృష్ణారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, టి.గోపాల్‌రెడ్డి, కృష్ణారెడ్డి, ఇటిక్యాల ముత్యంరెడ్డి, మాధవరెడ్డి, అనంత్ రెడ్డి, సాయిరెడ్డిలు చేరారు.

## దుబ్బతాండ యువత ఆచారి సమక్షంలో బిజెపిలో చేరిక



మాడ్గుల, మేజర్‌న్యూస్ (నవంబర్ 26):మాడ్గుల మండలం జయరాంతాండ గ్రామపంచాయతి పరిధిలోని దుబ్బతాండ వివిధ పార్టీలకు చెందిన 10 మంది యువకులు ఆదివారం కల్వకుర్తి బిజెపి అభ్యర్థి, జాతీయ బీసి కమీషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి సమక్షంలో భారతీయ జనతాపార్టీలో చేరినట్లు దొడ్లపహాడ్ సర్పంచ్ గజ్జె విజయనిరంజన్‌గౌడ్ తెలిపారు. ఈ మేరకు ఆమనగల్లు మండల కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో ఆదివారం దుబ్బతాండకు చెందిన రామావత్ నర్సింహ్మానాయక్, రామావత్ రమేష్‌నాయక్, రవీందర్‌నాయక్ , దేవేందర్‌నాయక్, చందునాయక్, హన్మంత్‌నాయక్, హీరాసింగ్‌నాయక్, అఖిల్‌నాయక్, రాజ్‌కుమార్ నాయక్, యశ్వంత్, అరవింద్, నగేష్, సంతోష్ నాయక్‌లు ఆచారి సమక్షంలో బిజెపిలో చేరగా వారికి ఆయన కాండువాలు కప్పి సాధరంగా బిజెపిలోకి ఆహ్వానించినట్లు సర్పంచ్ విజయ నిరంజన్‌గౌడ వివరించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల బిజెపి, బిజెపి మోర్చాల నాయకులు పాల్గొన్నారని సర్పంచ్ తెలిపారు.

## కాంగ్రెస్ 6 గ్యారెంటీ పథకాలే వీర్లపల్లి గెలుపుకు సోపానాలు

– మక్తగూడ మాజీ ఉపసర్పంచ్ దయాల మల్లేష్



కొత్తూరు, మేజర్‌న్యూస్ (నవంబర్ 26): కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అమలుచేసే 6 గ్యారెంటీ పథకాలతో పాటు ఎన్నికల మెనిఫెస్టోలో పొందుపర్చిన సంక్షేమ పథకాలతో పేదల జీవితాల్లో వెలుగులు నిండడం ఖాయమని కొత్తూర్ మండలం మక్తగూడ మాజీ ఉపసర్పంచ్ దయాల మల్లేష్ అన్నారు. కాంగ్రెస్ 6 గ్యారెంటీ పథకాలే షాద్‌నగర్‌లో వీర్లపల్లి శంకర్ గెలుపుకు సోపానాలని ఆయన పేర్కొన్నారు. షాద్‌నగర్ కాంగ్రెస్ అభ్యర్థి వీర్లపల్లి శంకర్‌కు మద్ధతుగా కొత్తూర్ మండలం మక్తగూడ గ్రామంలో మాజీ ఉపసర్పంచ్ దయాల మల్లేష్ ఆధ్వర్యంలో ఆదివారం గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఇంటింటికి తిరిగి చేతిగుర్తుకు ఓటువేసి వీర్లపల్లిని భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్ధించారు. అనంతరం మాజీ ఉపసర్పంచ్ మల్లేష్ మాట్లాడుతూ ఈనెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌లో ప్రజలందరి ఆధరాభిమానాలతో కాంగ్రెస్ అ భ్యర్థి వీర్లపల్లి శంకర్ 15వేల ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాందాస్ నాయక్, ఉప సర్పంచ్ వడ్డె శేఖర్, వార్డు సభ్యుడు లక్షమయ్య, నాయకులు సూర్యానాయక్, శంకర్‌నాయక్, డి.నర్సింహ, పి.వెంకటేష్, ఎ.శ్రీను, బి.రాజు, డి.శ్రీను, ఎస్.డి.అమీర్, చందర్, దశరథ్, దర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## లిక్కర్ స్కాంలో కవితకు జైలు ఖాయం - పేదలను దోచుకుంటున్న కేసీఆర్ కొండా విశ్వేశ్వర్ రెడ్డి ,తోకల శ్రీనివాస్ రెడ్డి



రాజేంద్రనగర్, మేజర్ న్యూస్ ( నవంబర్ 26):ఢిల్లీ లిక్కర్ స్కాంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జైలుకు వెళ్లడం ఖాయమని కొండా విశ్వే శ్వర్ రెడ్డి తేల్చి చెప్పారు.ఈ కేసులో ఆమె జైలుకు వెళ్లకుండా ఎవరూ కాపాడలేరని స్పష్టం చేశారు.అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని నార్సింగి,గండిపేట,కోకాపేట తదిత ప్రాంతాలలో తోకల శ్రీనివాస్ రెడ్డి విస్తృతంగా పర్యటిస్తూ నేరుగా ఓటర్లను కలిసి టిఆర్ఎస్ ప్రభుత్వ అవినీతి అక్రమాలను ఎండగడుతూ ప్రజలను చైతన్యవంతం చేశారు.అంతకుముందు మైహోమ్ అవతార్ లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనానికి మాజీ చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డితో కలసి తోకల శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా కొండా విశ్వే శ్వర్ రెడ్డి మాట్లాడుతూ...బీఆర్ఎస్ ప్రభుత్వం మద్యం, అవినీతి కుంభకోణాల్లో మునిగిపోయిందని ఆరోపించారు.కవిత చేస్తున్న మద్యం వ్యాపారం మొత్తం ప్రపంచానికి తెలుసు..కేసీఆర్ కూతురు కవిత లిక్కర్ స్కాంలో ఉన్నరు.. ఆమె జైలుకు వెళ్లడం ఖాయం.. అవినీతిపరులకు శిక్ష పడాల్సిందేనని స్పష్టం చేశారు.కేసీఆర్ సర్కార్ ఆప్ ప్రభుత్వంతో కలిసి లిక్కర్ స్కామ్ కు పాల్పడిందని, ఢిల్లీలో కేజ్రీవాల్, తెలంగాణలో కేసీఆర్ ఇద్దరూ ప్రజలను దోచుకుంటున్నారని ఆయన ఫైర్ అయ్యారు. రాష్ట్రంలో చీకటి రోజులు పోయే రోజులు దగ్గరపడ్డాయని, తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావటం ఖాయమన్నారు.కేసీఆర్ తెలంగాణను నరకప్రాయం చేశారు..ధరణి పోర్టల్ కాదు.. అది దోచుకునే పోర్టల్.. అని కొండా విశ్వే శ్వర్ రెడ్డి ఆరోపించారు. సుప్రీంకోర్టులో కవితకు అనుకూలంగా స్టే ఉన్నందున ఈడీ విచారణ పెండింగ్ లో పడిందన్నారు.న్యాయపరమైన ప్రక్రియ పూర్తైన వెంటనే విచారణ సంస్థలు చర్యలు తీసుకోవడం ఖాయమన్నారు.ప్రాంతీయ పార్టీలతో సుపరిపాలన–సమగ్ర అభివృద్ధి కాదన్నారు.ఉచితాల పేరుతో టాక్స్ పేయర్ల సొమ్మును ఇష్టారాజ్యంగా ఖర్చు చేస్తున్నారు. కులాలు, వర్గాల వారీగా సమాజాన్ని చీలుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.విద్య, వైద్య రంగాల్లో సమూల మార్పుల దిశగా మోదీ సర్కారు చర్యలు తీసుకుంటుందని తెలిపారు.కమ్యూనిటీ స్కూళ్ల ఏర్పాటుతో తల్లిదండ్రులపై భారం తగ్గు తుందన్నారు.యువతరానికి బీజేపీలో పెద్ద పీట వేస్తున్నామని తెలిపారు.యువకుడు, విద్యావంతుడు తోకల శ్రీనివాస్ రెడ్డికి అండగా నిలిచి అసెంబ్లీకి పంపించాలని కోరారు.నియోజకవర్గ అభివృద్ధిపై లక్ష్యం ఉన్న తోకల శ్రీనివాస్ రెడ్డిని గెలిపిస్తే సమస్యలు త్వరగా పరిష్కారమవుతాయన్నారు.అనంతరం మాట్లాడిన తోకల శ్రీనివాస్ రెడ్డి సొమ్మొకొకకరిది–సోకొకకరిది అన్నట్లుగా కేసీఆర్ సర్కారు వ్యవహరిస్తోందని దుయ్యబట్టారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చేతగాని తనం వల్లే రాజేంద్రనగర్ నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చెందలేకపోయిందన్నారు. ఈ సందర్భంగా అపార్టమెంట్ వాసులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు.స్థానికులు తమ సమస్యలను నూకల శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.

## బీఆర్ఎస్‌ను ఓడిస్తేనే ప్రజలకు మేలు

– మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి – షాద్‌నగర్‌లో ఇంటింటి ప్రచారం



షాద్‌నగర్, మేజర్ న్యూస్ (నవంబర్ 26) : బీఆర్ఎస్‌ను ఓడిస్తేనే ప్రజలకు మేలు జరుగుతుందని షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలోని 19, 20వ వార్డుల్లో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కొంకళ్ల చెన్నయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రచారంలో గడపగడపకు వెళ్లి చేతి గుర్తుకు ఓటు వేసి వీర్లపల్లి శంకర్‌ను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ హయాంలో 70ఏళ్ల క్రితం ప్రాజెక్టులు నిర్మిస్తే నేటి వరకు చెక్కు చెదర కుండా ఉన్నాయని, నాలుగేళ్ల క్రితం కేసీఆర్ పాలనలో కాళేశ్వరం నిర్మిస్తే పిల్లర్లు కుంగిపోతున్నాయన్నారు. నల్లధనాన్ని వెనక్కి తీసుకొచ్చి ప్రతి సామాన్యుడి ఖాతాలో రూ.15లక్షలు వేస్తానన్న మోడీ ఒక్క పైసా వేయలేదని, ఇక రాష్ట్రంలో సాగుతున్న కేసీఆర్ పాలనలవల్ల ఆర్థిక వ్యవస్థ పూర్తిగా భ్రష్టుపట్టిందన్నారు. దేశంలో, రాష్ట్రంలో సాగుతున్న అరాచకపాలనను అంతం చేయాల్సిన బాధ్యత ఓటరుపైనే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఖాదర్ గోరి, మన్నె రవి, టైలర్ రమేష్, నందు, నీరటి వాసు, భాతరమ్మ, రాజమోని రాజు, అజ్జు, షర్ఫుద్దిన్, ప్రదీప్, లడ్డు, మహేష్, విజయ్, శ్రీశైలం, నాగరాజు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల సందర్భంగా మంగళపల్లి లో పోలీసుల కవాతు



ఆమనగల్లు, మేజర్ న్యూస్ నవంబర్ 26 : ఎన్నికల కోడ్ అమలులో భాగంగా ఆదివారం ఆమనగల్లు పోలీస్ స్టేషన్ పరిధిలోనీ మంగళపల్లి గ్రామంలో పోలింగ్ లోకేషన్ సమీపంలో సైబరాబాద్ క్రైమ్ అడిషనల్ డీసీపీ జి. నరసింహారెడ్డి ఆధ్వర్యంలో సీఐ వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, శివప్రసాద్, పోలీస్, సెంట్రల్ పోలీస్ ఫోర్స్ సిబ్బంది తో ఫుట్ పెట్రోలింగ్ /కవాతు ను గ్రామంలో నిర్వహించారు. ఎన్నికల కోడ్ అమల్లో భాగంగా ప్రజలు పోలీస్ వారికి సహకరించి ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు తోడ్పాటునందివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై బలరాం, ఏ ఎస్సై బాల్ రెడ్డి, యాదయ్యలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కమలదళం కావాతుతో దద్దరిల్లిన ఇంజాపూర్

★– భావోద్వేగంతో కన్నీళ్లు పెట్టుకున్న దయానంద్ గౌడ్

★– దయన్నను గెలిపించుకుంటామని ఇంజాపూర్ ప్రజల ప్రతిజ్ఞ





అబ్దుల్లాపూర్మెట్ మేజర్ న్యూస్ ( నవంబర్ 26):ఇబ్రహీంపట్నం నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి నోముల దయానంద్ గౌడ్ తన స్వగ్రామమైన ఇంజాపూర్ లో శనివారం సాయంత్రం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజలు తమ బిడ్డను గుండెకు హత్తుకున్నారు. పెద్ద ఎత్తున తరలి వచ్చిన జనావళి ని చూసి భావోద్వేగంతో కన్నీళ్లపర్యంతమయ్యారు. మీ అభిమానమే నాకు శ్రీరామ రక్ష అని పేరుపేరునా పలకరిస్తూ యాత్ర ఆధ్యంతం కొనసాగారు.తాను సర్పంచ్ గా ఉన్నప్పుడు చేసిన అభివృాఎద్ధి పనులు, ప్రతి ఒక్కరికి ఏ విధంగా తాను పనిచేసాడో గుర్తు చేశారు. ఇప్పుడు మనం రాష్ట్రంలో బీజేపీని గెలిపించుకోవాల్సిన సమయం వచ్చేసిందని అన్నారు. కాంగ్రెస్ కి ఓటువేస్తే పెనం మీది నిండి పోయిలో పడ్డట్టేనని, మన జీవితాలు అంధకారంలో మునిగిపోతాయని అన్నారు. ఈసారి ప్రజలు బీఆరెస్ పార్టీ ని మంచిరెడ్డి ని ఇబ్రహీంపట్నం చెరువులో ముంచేస్తారని, ఆయన చేసిన దారుణాలే ఆయనను నట్టేట ముంచుతాయన్నారు. ప్రధాని నరేంద్రమోడీ పర్యటనతో బిజెపి గ్రాఫ్ గణనీయంగా పెరిగిందని, సైలెంట్ ఓటు బ్యాంకు గేమ్ చెంజర్ గా మారుతుందని, ఈసారి బిజెపి జెండా ఇబ్రహీంపట్నం గడ్డ మీద ఎగురేవేస్తామని అన్నారు. 30 తారీకున జరిగే ఎన్నికల్లో బీజేపీ కమలం పువ్వు గుర్తుకు ఓటువేసి తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బోసుపల్లి ప్రతాప్, శ్రీనివాస్ నాయక్, పురుషోత్తం, యువమోర్చా నాయకులు ప్రేమ్ సాయి, దేవేందర్, శివ, అరవింద్ రెడ్డి, వంశీ, మోహన్, నిఖిల్, నవీన్, సురేష్, సిద్దు తదితరులు పాల్గొన్నారు.

### ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యేగా గాంధీ ని అఖండ మెజారిటీతో గెలిపించుకుంటాం.. కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ శేరిలింగంపల్లి నియోజ కవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఆరేకపూడి గాంధీని వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అన్నారు. డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ కాలనీలో బీఆర్ఎస్ పార్టీ నాయలులు కాలనీ వాసులతో కలిసి పాదయాత్ర చేస్తూ ఇంటింటికి వెళ్లి కాలనీ వాసులను ఆప్యాయంగా పలకరిస్తూ కారు గుర్తుకే ఓటు వేయాలని ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, మల్లేష్, ఫారూఖ్, నాగరాజు, ఖలీమ్, సాయి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధికి దేశానికే ఆదర్శం..

-ఎమ్మెల్యేగా మాధవరం కృాఎష్ణారావు హ్యాట్రిక్ విజయం పక్కా

-బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు కొండ సాయి కిరణ్ గౌడ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్, తెలంగాణ రాష్ట్రం అభివృాఎద్ధి దేశంలోనే ఆదర్శంగా నిలిచిందని కూకట్ పల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు కొండ సాయి కిరణ్ గౌడ్ అన్నారు. ఆదివారం ఓ సమావేశంలో సాయి గౌడ్ మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేయడంతో పాటు రాష్ట్ర అభివృాఎద్ధికి నిరంతరం కృాఎషి చేస్తున్నట్లు తెలిపారు. మూడు గంటల కరెంటు చాలంటున్న కాంగ్రెస్ కావాలా 24 గంటల కరెంటిస్తున్న బీఆర్ఎస్ కావాలో ప్రజలు నిర్ణయించుకోవాలి అని అన్నారు. ఎరువుల ధరలు, మోటర్లకు మీటర్లు పెట్టి మోసం చేస్తున్న బీజేపీకి ఓటు వేయొద్దన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే కష్టాలు తప్పవన్నారు.ఎన్నికల సమయంలో ప్రతిపక్ష నాయకులు మాయమాటలు చెప్పి ఓట్లు దండుకోవడానికి వస్తున్నారని, అలాంటి వారి పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో కూకట్ పల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృాఎష్ణారావును అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## నా జన్మ ధన్యమైంది: రేవెళ్లి రాజు

### ప్రధాని మోదీతో కరచాలనం చేసే అవకాశం వస్తుందని కలలో కూడా అనుకోలేదు



ఉప్పల్ మేజర్ న్యూస్ : జీవితంలో కొన్ని అనుకోని సందర్భాలు ఎదురౌతుంటాయి. అవి ఎనలేని సంతోషాన్ని, ఆనందాన్ని నింపుతుంటాయి. జీవితాంతం ఒక తియ్యని జ్ఞాపకంగా మిగిలిపోతుంటాయి. అలాంటి సంఘటనే ఒకటి ఆదివారం జరిగింది. సహజంగా ఏ వ్యక్తికైనా దేశంలో అత్యున్నతమైన పదవులలో వున్న వారిని దగ్గరగా చూడాలని వుంటుంది. వారితో కుదిరితే మాట్లాడాలని వుంటుంది. ఒక పోటో తీసుకోవాలని వుంటుంది. అలాంటి వ్యక్తితో కరచాలనం చేసే అవకాశం వస్తే ఆ ఆనందానికి అవదులుండవు. అలాంటిదే రేవెళ్లి రాజు విషయంలో నిజమైంది. దేశ ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణ లో ఎన్నికల ప్రచారానికి హైదరాబాదు వచ్చారు. ఆయనకు స్వాగతం పలికే అవకాశం రేవెళ్లి రాజు కు కూడా వచ్చింది. అయినా ఒక సందేహం... ప్రధాని నా వైపు చూస్తాడా...అనుకున్నాడు. కానీ ఏకంగా ప్రధాని మోడీ చిరునవ్వుతో రేవెళ్లి రాజు స్వాగతం అందుకున్నారు. రేవెళ్లి కి కరచాలనం ఇచ్చారు. దాంతో రేవెళ్లి రాజు ఆనందానికి అవధులు లేకుండా పోయాయి.

## కళ్ళను కట్టి పడేసిన హిమాలయ చెరువులు



వెంకటగిరి రాజా సత్యప్రసాద్ యాచేంద్ర తీసిన నదులు, చెరువులు ఛాయా చిత్రాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా హిమాలయ పర్వతాలు ల్యాండ్ స్కేప్ చిత్రాలు చూపరుల కళ్ళను కట్టి పడేసాయి! బంజారాహిల్స్ ఐకాన్ ఆర్ట్ గ్యాలరీ లో వారం రోజులు పాటు వాక్ ఆఫ్ వాటర్ పేరిట ఈ ఫోటో ప్రదర్శన ఏర్పాటు చేశారు. భారతదేశం లో హిమాలయ ప్రాంతాల్లో అందమైన చెరువులు, నది ప్రవాహాలను ఆయన కెమెరా తో పట్టుకున్న తీరు అద్భుతంగా ఉంది. ఇవి కేవలం ప్రవహించే నీరు కాదని దేశ ప్రజలకు వెలుగు, శాంతి కి నిర్వచనంగా సత్య ప్రసాద్ అభివర్ణించారు. ఫోటోగ్రఫీ తన కళాభిరుచి అని, ఇప్పటికీ 30 సార్లకు పైగా హిమాలయాలను సందర్శించి ఫోటోలను తీసినట్లు సత్యప్రసాద్ యాచేంద్ర తెలిపారు. దేశ వ్యాప్తంగా అనేక ఫోటో ప్రదర్శనలు ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. తనకు హిమాలయ ఫోటోగ్రఫీ ఎంతో సంతృాఎప్తి ని ఇచ్చిందని చెప్పారు. జంట నగరాల్లోని పలువురు ప్రకృాఎతి ప్రేమికులు, ఫోటో ప్రియులు ఈ ప్రదర్శన ను సందర్శించి సత్యప్రసాద్ యాచేంద్ర ను అభినందించారు...ముషీరాబాద్ మేజర్ న్యూస్



చర్లపల్లి కి చెందిన బొడిగే రాజు,రవి ఆధ్వర్యంలో జరిగిన అయ్యప్ప స్వామి పూజలో, హరి నాయి గారి కూతురు నూతన వస్త్రాలంకరణ మరియు చిలకా నగర్ కి చెందిన ప్రసాద్ గారి నూతన గృాఎహ ప్రవేశానికి హాజరై శుభాకాంక్షలు తెలియజేసిన చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి బొంతు శ్రీదేవి యాదవ్ .

# భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిది –ఏర్పుల మల్లేష్, బ్యాగరి ప్రభాకర్





చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబరు 26) ఃభారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని సమత సైనిక్‌దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏర్పుల మల్లేష్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ రాంచెందర్, ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు బ్యాగరి ప్రభాకర్ అన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం చేవెళ్ల మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... మన స్వతంత్ర భారతదేశంలో అన్ని వర్గాలు స్వేచ్ఛాయుతంగా జీవిస్తున్నారంటే అందుకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగమే కారణమన్నారు. పేద ప్రజల హక్కులను పరిరక్షించడంలో రాజ్యాంగం ముఖ్యపాత్ర పోషిస్తుందన్నారు. భారతరాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ 2సంవత్సరాల 11నెలల 18రోజులు ఎంతో కష్టపడి రాజ్యాంగాన్ని రచించాడని, తన ఆరోగ్యాన్ని లెక్కచేయకుండా ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగాన్ని భారత ప్రజలకు అందించారని తెలిపారు. భారత రాజ్యాంగ రచనలో అంబేద్కర్ కృషి, మేధస్సు మరువలేనిదన్నారు. భారతరాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈకార్యక్రమంలో ఆలిండియా అంబేద్కర్ యువజన రాష్ట్ర కార్యదర్శి మహేష్, జిల్లా ఉపాధ్యక్షులు తేరుపల్లి ప్రవీణ్, జిల్లా కోశాధికారి వినోద్, చేవెళ్ల మండల అధ్యక్షులు మలేపల్లి శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు కావలి గణేష్, సమత సైనిక్‌దళ్ సభ్యులు శ్రీనివాస్, ఆంజనేయులు, రాంచెందర్, యాదగిరి, నరేందర్, నవీన్, తలారి శ్రీనివాస్, టిల్లు తదితరులు ఉన్నారు.

# పదేళ్లలో రాజేంద్రనగర్ రూపురేఖలు మార్చాం

**బీఆర్ఎస్‌కే మరోసారి అవకాశం ఇవ్వండి : బీఆర్ఎస్ అధ్యక్షుడు టి.ప్రేమ్ గౌడ్**

రాజేంద్రనగర్, మేజర్ న్యూస్ ( నవంబర్ 26):రాజేంద్రనగర్ నియోజకవర్గంలో లక్ష ఓట్ల మెజారిటీతో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ విజయం ఖాయమని మైలార్ దేవులపల్లి డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు టి.ప్రేమ్ గౌడ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం డివిజన్ పరిధిలోని మైలార్ దేవులపల్లి, వినాయక్ నగర్,ఎన్టీఆర్ నగర్ తదితర బస్తీలలో విస్తృతంగా పర్యటిస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ ఓట్ల అభ్యర్థించారు. కారు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా టి.ప్రేమ్ గౌడ్ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ...అభివృద్ధి కాంక్షించే బీఆర్ఎస్‌కే మరోసారి అవకాశం ఇవ్వాలని కోరారు. తెలంగాణ కోసం కొట్లాడిన వాళ్లాం బంగారు తెలంగాణకు బాటలు వేసిన వాళ్ళాం అభివృద్ధి అడుగులో ప్రతి ఒక్కరూ సహకరించి కారు గుర్తుకే ఓటు వేయాలని అన్నారు. కాంగ్రెస్ హయంలో నీళ్లు లేవు, కరెంటు లేదు, కష్టాలలో రైతులు ఉంటే 11 సార్లు గెలిచిన కాంగ్రెస్ పార్టీ ఎన్నడూ రైతులను పలకరించలేదని సీఎం కేసీఆర్ 10 సంవత్సరాల్లో సంక్షేమ పథకాలను పేదల ముంగిట్లో ఉంచారని గుర్తు చేశారు.మరింత అభివృద్ధి కోసం కారు గుర్తుకు ఓటేయాలని పిలుపునిచ్చారు. బస్తీలలో మిగిలిన పెండింగ్ పనులు ఎన్నికలు అయిన తర్వాత పూర్తి చేస్తామని మాట ఇచ్చారు. ప్రతి ప్రాంతంలో అర్హులైన పెన్షనర్లకు పెన్షన్లు ఇస్తుందని తెలిపారు.కరెంటు కష్టాలలో తెలంగాణను గట్టు ఎక్కించామని ఈసారి అవకాశం కల్పిస్తే నాణ్యమైన ఉచిత కరెంట్ పాత పద్ధతి గానే సరఫరా చేయడం జరుగుతుందని వివరించారు. సీఎం కేసీఆర్ పెట్టిన సంక్షేమ పథకాలను చూసి కాంగ్రెస్ ఓర్వలేకే బీఆర్ఎస్ పార్టీ పై అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు.భాజపా,కాంగ్రెస్ నేతల మాటలు నమ్మి ఆగం కావొద్దని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ మేనిఫెస్టో మొత్తం భారాస మేనిఫెస్టో నకలులాగే ఉందని ఎద్దేవా చేశారు.ఎన్నికల ప్రచారంలోనూ ఆ పార్టీ భారాస ప్రచార గీతాన్ని కాపీ చేసిందని విమర్శించారు.ప్రజలు ఆలోచించి కారు గుర్తుకు ఓటేసి అధిక మెజార్టీతో మీ ప్రకాష్ గౌడ్ ను గెలిపించాలని కోరారు..నియోజకవర్గ ప్రజలు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను మరోసారి ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తారని చెప్పారు.ప్రత్యేక తెలంగాణ ఏర్పాటుకు కేసీఆర్ ఎంతగా కష్టపడ్డారో..అంతకు రెట్టింపుగా అభివృద్ధి చేయడానికి కృషి చేశామన్నారు.అవినీతి, అక్రమాల పార్టీల చేతుల్లోకి వెళ్లకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపైనే ఉందన్నారు.పదేళ్ల భారాస పాలనలో రాజేంద్రనగర్ రూపురేఖలు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మార్చారని అన్నారు.అభివృద్ధి, సంక్షేమంపై పూర్తి అవగాహన కలిగి ఉన్నారన్నారు. రైతుబంధు, రైతుబీమా, కల్యాణలక్ష్మి, ఆసరా పింఛన్లు, కేసీఆర్ కిట్లు.. ఇలా అన్నివర్గాల సంక్షేమానికి భారాస ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. మళ్లీ అధికారంలోకి వచ్చాక వివిధ పథకాల్లో ఆ మొత్తాలను పెంచడంతోపాటు రేషన్‌కార్డులపై సన్నబియ్యం పంపిణీ చేస్తామన్నారు.కాంగ్రెస్ పాలనలో అవినీతి తప్ప అభివృద్ధి లేదన్నారు.పింఛన్ డబ్బులు వృద్ధులకు ఆసరాగా ఉంటున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రాము గౌడ్,మైలార్ దేవులపల్లి డివిజన్ బీఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షుడు రఘు యాదవ్, తోకల సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రాచారంలో హోరెత్తిన జనం గెలుపు మనదె అంటున్న కస్తూరి నరేందర్







మణికొండ, మేజర్ న్యూస్ (నవంబర్ 26)ః తెలంగాణ ఎన్నికల ప్రచారంలో భాగంగా రాజేంద్రనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కస్తూరి నరెందర్ మణికొండ మున్సిపల్‌లోని పుప్పాలగూడా సర్కిల్, బిఆర్‌సి అపార్ట్‌మెంట్, కులి కుతుబ్ షా కాలనీ, నెక్నాంపూర్, వైఎస్ ఆర్ కాలనీ, ఖిజ్రానగర్, అల్కాపూర్ మెయిన్‌రోడ్, తిరుమల హిల్స్, సెక్రటేరియట్ పలు కాలనీలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనా నీరాజనాలు చూస్తుంటే చాలా ఆనందంగా ఉందని, ప్రతి ఒక్కరి రుణం తీర్చుకునే సమయం వచ్చింది అన్నారు. ఈ జనాలను చూస్తుంటే కెసిఆర్ మీద ప్రజలు ఎంత కోపంగా ఉన్నారో అర్థం అవుతుందని అన్నారు. తప్పకుండా ఈ ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ జెండా పాతబోతుందని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రాజేంద్ర నగర్‌ని ఆదర్శవంత నియోజకవర్గంగా మారుస్తామని అన్నారు. ప్రతి ఒక్కరు అత్యధిక మోజార్టితో గెలిపించాలని, ఆరు గ్యారెంటీలతో తెలంగాణలో పేదరికం పోతుందని అన్నారు. అడుగు అడుగునా స్వాగతం పలుకుతున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం కాలనీలలోని పలువురు శాలువాతో, గజమాలలతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు జితెందర్‌తో పాటు నాయకులు, కార్యకర్తలు, స్థాణికులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి చేశాం...అండగా ఉండండి

**కాంగ్రెస్ గెలిస్తే కరెంటు కష్టాలుఎమ్మెల్సీ నాగేందర్ గౌడ్ , టి.ప్రేమ్ దాస్ గౌడ్**

రాజేంద్రనగర్, మేజర్ న్యూస్ ( నవంబర్ 26):రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపిన ఎమ్మెల్యేప్రకాష్ గౌడ్ ను మరోసారి ఆశీర్వదించి గెలిపించండి అని ఎమ్మెల్సీ నాగేందర్ గౌడ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం మాజీ కార్పొరేటర్ టి.ప్రేమ్ దాస్ గౌడ్ ఆధ్వర్యంలో మైలార్ దేవులపల్లి డివిజన్ పరిధిలోని బాబుల్ రెడ్డి నగర్, మార్కండేయ నగర్ తదితర బస్తీలలో విస్తృతంగా పర్యటిస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ ఓట్ల అభ్యర్థించారు.కారు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ...ఎన్నికలు వస్తుంటాయి పోతుంటాయని మంచి నాయకులు మాత్రం మీ గుండెల్లో ఎప్పుడు చిరస్థాయిగా ఉంటారన్నారు. అలాంటి నాయకులను మరచిపోవద్దు అన్నారు. కాంగ్రెస్ నాయకుల మాటలను నమ్మేపరిస్థితిలో ప్రజలు లేరని వారి పాలనకు మన పాలనకు ఎంత తేడా ఉందో ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. మీ అమూల్యమైన ఓటును ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు.సీఎం కేసీఆర్ ఉమ్మడి రాష్ట్రంలో వెనుకబాటుకు గురైన తెలంగాణను నేడు అన్ని రంగాల్లో నెంబర్‌వన్ స్థానంలో నిలిపారని తెలిపారు.సీఎంకు ప్రజలంతా మద్దతుగా ఉండాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులతో రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి మొదటి స్థానంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నిలిపినట్టు పేర్కొన్నారు.రాష్ట్రంలో రైతుబంధు, రైతుబీమా, కల్యాణలక్ష్మి, ఆసరా పింఛన్లు, కేసీఆర్ కిట్లు..ఇలా అన్నివర్గాల సంక్షేమానికి భారాస ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. మళ్లీ అధికారంలోకి వచ్చాక వివిధ పథకాల్లో ఆ మొత్తాలను పెంచడంతోపాటు రేషన్‌కార్డులపై సన్నబియ్యం పంపిణీ చేస్తామన్నారు.ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో రాష్ట్రంలోని పేదబడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం వారి అభివృద్ధి కోసం ఎన్నోసంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని ఆ ఫలాలు ప్రజలందరికీ అంది సుఖసంతోషాలతో ఉన్నారన్నారు.కాంగ్రెస్‌పార్టీని నమ్ముకుంటే కష్టాలు తప్పా ఒరిగేదేమీ లేదన్నారు.తెలంగాణ రాకముందు, స్వరాష్ట్రంలో రాజేంద్రనగర్ లో ఉన్న పరిస్థితులు,అభివృద్ధి, బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు.రోడ్లు,డ్రైనేజీలు,మంచినీటి వసతి, వీధి దీపాలతోపాటు ప్రజారోగ్యానికి ప్రాధాన్యమిస్తూ పార్కులు, ఓపెన్ జిమ్‌లు, వాకింగ్ ట్రాక్‌లను ఏర్పాటు చేశామని చెప్పారు. మరోసారి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఎస్. వెంకటేష్ కురుమ, మాజీ అధ్యక్షుడు సరికొండ వెంకటేష్, సోమ శ్రీనివాస్ గుప్తా, హనుమంత్,కృష్ణ,బాలకృష్ణ , శ్రీను అప్ప,రవి ముదిరాజ్, ఎస్.అశోక్, సోమ సందీప్, జగదీష్ అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ అభ్యర్థి తోకల శ్రీనివాస్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి : సామాజిక కార్యకర్త దాన్ గట్ల అరుణ్‌కుమార్



గండిపేట్, మేజర్‌న్యూస్ (నవంబర్ 26) : రాజేంద్రనగర్ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి తోకల శ్రీనివాస్‌రెడ్డి భారీ మెజారిటీతో గెలుపొందడం ఖాయమని సామాజిక కార్యకర్త దాన్ గట్ల అరుణ్‌కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత 15 సంవత్సరాల నుంచి రాజేంద్రనగర్ నియోజకవర్గంలో అభివృద్ధి కుంటుపడిందని అన్నారు. ఈ సారి తోకల శ్రీనివాస్‌రెడ్డి గెలుపుతో రాజేంద్రనగర్ నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని అన్నారు. మొదటి సారిగా చదువుకున్న అభ్యర్థి బీజేపీ తరపున రాజేంద్రనగర్ నియోజకవర్గంలో పోటీ చేస్తున్నారని వెల్లడించారు. ప్రజలు ఓ సారి విద్యావంతుడైన తోకల శ్రీనివాస్‌రెడ్డికి అవకాశం ఇచ్చి మన భవిష్యత్తును మార్చుకొని అవకాశం కల్పించాలని వివరించారు. ఈ నెల 30 వ తేదీన జరగబోయే ఎన్నికల్లో ప్రతి వ్యక్తి బీజేపీకి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.



గండిపేట్, మేజర్‌న్యూస్ (నవంబర్ 26) : ప్రజలు కాంగ్రెస్ పార్టీని విశేషంగా ఆదరిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు మల్లారెడ్డి అన్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్‌పై ప్రధాని మోడీ ఒక్క కే సు పెట్టలేదన్నారు. వారిద్దరు కలిసి పని చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. సీఎం కేసీఆర్, ప్రధాని మోడీలు ఇద్దరు ఒక్కటేనని వివరించారు. రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ గాలికి వదిలేశారన్నారు. దీంతో నియోజకవర్గంలో అభివృద్ధి కుంటుపడిందని వ్యాఖ్యానించారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.

# తెలంగాణలో బిజెపి రాజ్యం వస్తే అన్ని వర్గాల అభివృద్ధి

-కల్వకుర్తి లో ఆచారిని గెలిపిస్తే అయోధ్య రామున్ని దర్శనం చేయిస్తా -నయా భారత్ నిర్మాణం మోదీ కే సాధ్యం

-ఆమనగల్లు ప్రజా దీవెన సభలో ఉత్తర్రపదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్





ఆమనగల్లు, మేజర్ న్యూస్ నవంబర్ 26 : నయాభారత్ నిర్మాణం మోడీ ప్రభుత్వానికి సాధ్యమైందని తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృ్ఎద్ధి చెందాలంటే డబల్ ఇంజన్ సర్కార్ రావాలని డబల్ ఇంజన్ సర్కార్ వస్తేనే అన్ని వర్గాలు అభివృ్ఎద్ధి చెందుతాయని ఉత్తర్రపదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ అన్నారు. ఆదివారం ఆమనగల్లు అయ్యప్ప కొండ సమీపంలో కల్వకుర్తి బిజెపి అభ్యర్థి తల్లోజు ఆచారి కి మద్దతుగా ప్రజా దీవెన బహిరంగ సభ ఏర్పాటు చేశారు. ఈ బహిరంగ సభకు ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ యూపీలో 2017 కు ముందు మైనింగ్, పశు, క్రైమ్ మాఫియా రాజ్యమేలిందన్నారు. తదనంతరం యోగి నేతృ్ఎత్వంలోని బిజెపి సర్కార్ అధికారంలోకి వచ్చిన వెంటనే మాఫియా రాజ్యాన్ని భూస్థాపితం చేశామన్నారు. ఆచారిని గెలిపిస్తే అయోధ్య రామున్ని ఉచితంగా దర్శనం చేయిస్తానని ఇందు కోసం రైళ్లను బుక్ చేస్తామన్నారు. యూపీలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరున్నర సంవత్సరాలలో 6. లక్షల మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందన్నారు. అదేవిధంగా 1, కోటి 61 లక్ష మంది నిరుపేదలకు ఉపాధి కల్పించడం జరిగిందన్నారు. 55 లక్షల పేదలవారికి ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద లబ్ధి చేకూర్చామన్నారు. 1 కోటి 75 లక్షల మందికి ఉజ్వల యోజన కింద ఉచితంగా గ్యాస్ కలెక్షన్లు అందజేశామన్నారు. 3 కోట్ల మందికి మరుగుదొడ్లు కట్టించిన ఘనత తమదే నన్నారు. కులమతాలకతీతంగా అన్ని వర్గాలను కలుపుకుంటూ సుపరిపాలన అందిస్తున్నామన్నారు. తెలంగాణలో కూడా బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఇలానే అభివృ్ఎద్ధి చేస్తామని చెప్పుకొచ్చారు. దేశంలో వివిధ రాష్ట్రాల్లో ఉన్న బిజెపి ప్రభుత్వాలలో ప్రజలు సుఖ సంతోషాలతో ఎంతో అభివృ్ఎద్ధి చెందారన్నారు. కేంద్ర నిధులను తెలంగాణ రాష్ట్రానికి పంపిస్తే ముఖ్యమంత్రి కేసీఆర్ ఆయన కుటుంబ సభ్యులు ప్రజలకు తెలపడం లేదన్నారు. ప్రజలకు పన్నుల పేరిట తీవ్ర ఇబ్బందులకు కురిచేస్తున్నారన్నారు. కల్వకుర్తిలో ఆచారిని గెలిపిస్తే కుల మతాలకు అతీతంగా అభివృ్ఎద్ధి పథకాలు అందిస్తామన్నారు. నవంబర్ 26న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని మొదలుపెట్టిన దినమన్నారు. ఆయనకు శ్రద్ధాంజలి ఘటిస్తున్నానన్నారు. ఇదే రోజు తీవ్రవాదులు దాడులు చేసిన రోజని గుర్తు చేశారు. ఆ దాడుల్లో ఎంతోమంది అమాయకులు చనిపోయారు. వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని దేవుని ప్రార్థిస్తున్నాను అన్నారు. ప్రస్తుతం ఉత్తర్రపదేశ్ రాష్ట్రంలో మత ఘర్షణలకు తావు లేదని అలాంటి వారిని బుల్డోజర్ తో అనిచివేస్తామన్నారు. నయా భారత్ నిర్మాణం దేశ ప్రధాని మోదీ కే సాధ్యమైందనీ అన్నారు. నయాభారత్ లో ఎవరైనా ఇబ్బందులకు గురి చేస్తే వారిని విడిచిపెట్టబోమని ఆయన తెలిపారు. ప్రధానమంత్రి మోది దేశంలోని అన్ని రాష్ట్రాలలో జాతీయ రహదారులు ఐఐటి, మెడికల్ కాలేజీ ల నిర్మాణాలకు నిధులు మంజూరు చేశారన్నారు, అందులో భాగంగా కల్వకుర్తి నియోజకవర్గానికి జాతీయ రహదారుల నిర్మాణానికి అధిక నిధులు మంజూరు చేశామన్నారు. కల్వకుర్తిలో కొత్తగా రైల్వే లైన్ సర్వే కొరకు నిధులు మంజూరు చేసిన మోదీ ప్రభుత్వానికి ఆయన కృ్ఎతజ్ఞతలు తెలిపారు. అవినీతి కుటుంబ పాలనతో కెసిఆర్ బిజీగా ఉన్నారని ఆయనకు ఇంటికి సాగనంపాలన్నారు. ఈ సమావేశంలో జాతీయ ఓబీసీ మోర్చా అధ్యక్షుడు రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్, రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కండె హరిప్రసాద్, బిజెపి రాష్ట్ర జిల్లా తాలూకా నాయకులు శేఖర్ రెడ్డి, బండెల రామచందర్రెడ్డి, చిందం కృ్ఎష్ణయ్య, రహమతుల్లా, రాంపాల్ నాయక్, గోరేటి నరసింహ, దుర్గాప్రసాద్, దుర్గయ్య, జానయ్య, కండేసాయి, కాసుల వెంకటేష్, దండు శ్రీను, రేడ్యా నాయక్, శ్రీకాంత్ సింగ్, సభావట్ రాందాస్ నాయక్, మట్ట వెంకటేష్ గౌడ్, చెక్కల లక్ష్మణ్, మేడిశెట్టి శ్రీధర్, శ్రీశైలం యాదవ్, విక్రమ్ రెడ్డి, కృ్ఎష్ణ యాదవ్, విజయ్ కృ్ఎష్ణ, కమ్మరి వెంకటయ్య తదితరు పాల్గొన్నారు.

# స్నేహితుడి కుటుంబానికి చేయూత



మంచాల మేజర్ న్యూస్ ( నవంబర్ 26) ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన పల్లాటి ప్రశాంత్ సాగర్ కుటుంబానికి తనతో పాటు నోముల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో 7వ తరగతి వరకు చదుకున్న తన స్నేహితులు ఆదివారం ప్రశాంత్ సాగర్ కుటుంబాన్ని పరామర్శించి, రూ 32 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా తన స్నేహితులు మాట్లాడుతూ చిన్న వయసు లో మిత్రుడిని కోల్పోవడం చాలా బాధాకరమన్నారు. తన కుటుంబానికి ఎల్లవేళల అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చింతకింది శంకర్, ఐ శ్రీకాంత్(సుల్తాన్) మంగళవారం నాగరాజు, మరియాల బాలకృ్ఎష్ణ, నల్ల మహేష్, గంట శివ ప్రసాద్, నల్ల రంజిత్ కుమార్, ఎండి ఫాయాజ్, దండు ప్రవీణ్, ఐతరాజు భాను, నల్ల శివకుమార్, సిహెచ్ అంజనేయులు, పుట్ట శంకర్, కృ్ఎష్ణ, పల్లాటి మధు, పల్లాటి ప్రశాంత్, చిమనమోని శ్రీకాంత్, ఐతరాజు శివ, అక్షయ్, కంబాలపల్లి పుష్ప తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే ఇబ్రహింపట్నం అభివృద్ధి



యాచారం మేజర్ న్యూస్(నవంబర్ 26):కాంగ్రెస్ తో నే ఇబ్రహింపట్నం అభివృ్ఎద్ధి సాధ్యమవుతుందని కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఈ. సి శేఖర్ మామ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదిభట్ల లో శేఖర్ మామ తన కార్యకర్తలతో కలసి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూకాంగ్రెస్ పార్టీ అధికారంలో వేస్తే ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ వస్తే పేద బడుగు, బలహీన వర్గాల అభివృ్ఎద్ధి జరుగుతుందన్నారు. ఆరు గ్యారంటీ స్కీంలు పక్కగా అమలవుతాయని తెలిపారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రూ.500లకే గ్యాస్ సిలిండర్, రైతులకు ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ చేయడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ లభిస్తున్న ఆదరణ చూసి వివిధ పార్టీలోంచి నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ లో చేరడం అభినందించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నల్లవోలు లావణ్య పాండురంగారెడ్డి. పల్లె రజినీకాంత్. జమ్మ రాజు. శ్రీకాంత్. పల్లె బాబు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ విజయమే లక్ష్యంగా యువజన కాంగ్రెస్ పని చేయాలి





ఆమనగల్లు మేజర్ న్యూస్ నవంబర్ 26 కల్వకుర్తి నియోజకవర్గం లో కాంగ్రెస్ విజయమే లక్ష్యంగా యువజన కాంగ్రెస్ కార్యకర్తలు పని చేయాలని యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు పీవీ శ్రీనివాస్ కోరారు. ఆదివారం ఆమనగల్లు మండలం రామ్ నుంతల డిఎంకె ఫంక్షన్ హాల్ లో కల్వకుర్తి నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ సమ్మేళనం నిర్వహించారు. సమ్మేళనంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు మార్పు కోరుకుంటున్నారని రాష్ట్ర అభివృ్ఎద్ధి కాంగ్రెస్తోనే సాధ్యమని ఆయన పేర్కొన్నారు. అన్ని వర్గాలకు సంక్షేమాన్ని అందించే కాంగ్రెస్ 6 గ్యారంటీలకు ప్రజల్లో విస్తృ్ఎత ప్రచారం నిర్వహించడంలో యువజన కాంగ్రెస్ కీలక పాత్ర పోషించి ముందుండాలని సూచించారు. కల్వకుర్తి నియోజకవర్గం లో కాంగ్రెస్ విజయం ఖాయమని విజయంలో యువజన కాంగ్రెస్ చురుకైన పాత్ర పోషించాలని ఆయన కోరారు. సమ్మేళనంలో కర్ణాటక ఎమ్మెల్యే గరప,కల్వకుర్తి కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి టిపిసిసి అధికార ప్రతినిధి నాగర్ కర్నూల్ జడ్పీ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్, టిపిసిసి సభ్యులు శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనారెడ్డి, ఉపాధ్యక్షులు వర్రపసాద్ రెడ్డి,రాష్ట్ర ఇంచార్జ ఖలీల్, జిల్లా అధ్యక్షులు రవికాంత్ గౌడ్ కల్వకుర్తి నియోజకవర్గం అధ్యక్షుడు అనిల్ గౌడ్ ఆమనగల్లు మాడుగుల కడ్తాల్ మండలాల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాజశేఖర్ దళపతి జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జ నవీన్ నాయక్ నాయకులు అభినవ్ ఇమ్రాన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### మొండి గౌరెల్లిలో జోరుగా కొనసాగుతున్న చేయి గుర్తు ప్రచారం

### కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు బడే కుమార్



యాచారం మేజర్ న్యూస్ (నవంబర్ 26): మండల పరిధిలో మొండి గౌరెల్లి గ్రామంలో ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్రెడ్డి రంగారెడ్డి గెలువు కోసం గ్రామ పార్టీ అధ్యక్షుడు బడే కుమార్ ఆధ్వర్యంలో జోరుగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఆదివారం అనంతరం ఆయన మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం పేద ప్రజలకు కల్లబొల్లి మాటలు చెప్పి తొమ్మిది పర్యాయాలు మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం హయాంలో పేద ప్రజలకు న్యాయం జరిగిందన్నారు. మల్ రెడ్డి రంగారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటికి ప్రచార కార్యక్రమాన్ని చేపట్టారు. హస్తం గుర్తుకు ఓటు వేసి అభ్యర్థిని గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎడెల్లి యాదయ్య. అశోక్ రెడ్డి. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదుల సంక్షేమానికి కేసీఆర్ ప్రభుత్వం పెద్దపీట



షాద్‌నగర్, మేజర్ న్యూస్ (నవంబర్ 26) : న్యాయవాదుల సంక్షేమానికి కేసీఆర్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని బార్ అసోసియేషన్ వేణుగోపాలరావు అన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అంజయ్యయాదవ్‌ను బార్ అసోసియేషన్‌కు చెందిన కొందరు న్యాయవాదులు మర్యాద పూర్వకంగా కలిసి తమ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మాట్లాడుతూ.. న్యాయవాదుల సంక్షేమానికి రూ.100కోట్లను కేటాయించిన ఘనత కేసీఆర్ ప్రభుత్వ సొంతమన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో న్యాయవాదుల పోరాటం మరువలేనిదని, న్యాయవాదులకు భవిష్యత్తులో మరింత అండగా నివాలని ఆకాంక్షించారు. ఈ విషయమై స్పందించిన అంజయ్యయాదవ్ న్యాయవాదులు ఎల్లప్పుడు న్యాయమార్గాన్ని ఎంచుకుంటారన్నారు. కేసీఆర్ ప్రభుత్వం చేస్తున్న పనులను మేధావులు కొనియాడుతున్నారని, ఇందులో భాగంగానే తమ మద్దతు తెలిపారన్నారు. న్యాయవాదులు జగన్‌మోహన్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, నాయకులు వంకాయల నారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.